RNI TELTEL/2024/89620

నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 05, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, సోమవారం - 06 - ఏప్రిల్ - 2026 , వెల రూ.5/-

## పిక్చర్ అభీ బాకీ హై..

### సొంత పార్టీ నేతలకు రాఘవ్ చద్దా స్ట్రాంగ్ కౌంటర్



- తనపై సొంత పార్టీ నేతలు చేస్తున్న విమర్శలపై రాజ్యసభ ఎంపీ రాఘవ్ చద్దా తీవ్రంగా స్పందించారు
- తాను రాష్ట్రం కోసం పనిచేస్తున్నానని స్పష్టం చేశారు

## విజయ్ కొత్త అఫిడవిట్.. వెలుగులోకి రెండు కేసులు



చెన్నై: తమిళనాడు అసెంబ్లీకి ఏప్రిల్ 23న ఎన్నికల సమరం జరగనుంది. అయితే ఇంతలో టీవీకే అధినేత విజయ్ సవరించిన అఫిడవిట్ సమర్పించడం రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. తొలిసారి దాఖలు చేసిన అఫిడవిట్‌లో ప్రస్తావించని రెండు కేసుల వివరాలను తాజాగా ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించిన కొత్త అఫిడవిట్‌లో ఆయన వెల్లడించారు. మార్చి 30న తొలి నామినేషన్ వేసిన విజయ్.. ఏప్రిల్ 3న నోటరీ చేయించి, ఏప్రిల్ 4న తన ప్రతినిధి ద్వారా సవరించిన అఫిడవిట్‌ను దాఖలు చేశారు. ఇందులో చెన్నై,

## మళ్లీ కృత్రిమ వర్షం.. సక్సెస్ అయ్యేనా?



ఢిల్లీలో మరోసారి కృత్రిమ వర్షం కురిపించేందుకు రంగం సిద్ధం

'క్లౌడ్ సీడింగ్' ప్రయోగాలను నిర్వహించేందుకు ఐఐటీ కాన్పూర్ సన్నాహాలు చేస్తోంది

## లచ్చమ్మ కుంట చెరువు.. హైడ్రాకు హరీష్ సవాల్

- భూముల విషయంలో పెద్దలే గద్దలుగా మారితే ఎలా
- హైదరాబాద్ నడిబొడ్డున 7000 కోట్ల భూ కుంభకోణం జరుగుతోంది
- ఈ భూములపై హైడ్రా ఎందుకు యాక్షన్ తీసుకోవడం లేదు
- ఈ నెల 7న ఈ భూములపై సుప్రీంకోర్టులో విచారణ



హైదరాబాద్: భూముల విషయంలో పెద్దలే గద్దలుగా మారితే ఎలా అని ప్రశ్నించారు మాజీ మంత్రి హరీష్ రావు. నాదర్‌గూల్ భూముల ఆక్రమణ వెనుక మంత్రి పొంగులేటి సభ్యులే ఉన్నారని ఆరోపించారు. హైదరాబాద్ నడిబొడ్డున 7000 కోట్ల భూ కుంభకోణం జరుగుతోందని ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి హరీష్ రావు తాజాగా మీడియాతో

## డిసెంబర్ 2027 నాటికి పూర్తి చేయడమే మా ప్రభుత్వం లక్ష్యం

### రాజేంద్రనగర్‌లో తెలంగాణ కొత్త హైకోర్టు... శంకుస్థాపన చేసిన సీజేఐ

- జోన్-2లో నివాస భవనాలకు శంకుస్థాపన
- "కొత్తగా నిర్మించే హైకోర్టు సమాజానికి, ప్రజాస్వామ్యానికి ఒక ప్రతీకగా నిలుస్తుంది
- ఇది మా ప్రభుత్వ ప్రజాస్వామ్య విలువలకు ప్రతిబింబం
- "న్యాయవ్యవస్థకు అత్యుత్తమ సౌకర్యాలు అందించడం కార్యనిర్వాహక విభాగం బాధ్యతగా భావిస్తున్నాం




హైదరాబాద్: 2027 డిసెంబర్ నాటికి తెలంగాణ హైకోర్టు నూతన భవన సముదాయాల నిర్మాణాలను పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు ప్రకటించారు. హైకోర్టు కొత్త భవన సముదాయ నిర్మాణంతో పాటు రాష్ట్రంలోని వివిధ నగరాలు, పట్టణాల్లో 49 కోర్టులు, నివాస భవనాల నిర్మాణ ప్రాజెక్టులను కూడా చేపడుతున్నట్టు చెప్పారు. రంగారెడ్డి జిల్లా



రాజేంద్రనగర్‌లో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జోన్-II నూతన భవన నిర్మాణ పనులకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ గారు శంకుస్థాపన చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి గారితో పాటు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పి ఎస్ నరసింహ గారు, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ గారు,


## మహిళలకు భద్రత కేవలం పథకం కాదు.. ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత : రాహుల్ గాంధీ

మహిళా సమస్యలను ప్రధాని మోడీ పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం

దేశవ్యాప్తంగా వస్తున్న ఫిర్యాదులను ఎందుకు పట్టించుకోవడం లేదు"



## తెలంగాణ అభివృద్ధి గాథను గ్లోబల్ వేదికపై పంచుకున్న కేటీఆర్



## కవిత కొత్త పార్టీకి 'టీఆర్ఎస్' పేరు?.. తెలంగాణ రాజకీయాల్లో పెను ప్రకంపనలు!



హైదరాబాద్: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన కొత్త పార్టీ ఏర్పాటు ప్రయత్నాల్లో వేగం పెంచారు. ఈ నెల 25వ తేదీన పార్టీని ప్రారంభించనున్నట్లు ఇప్పటికే ప్రకటించిన ఆమె, దానికి 'తెలంగాణ రాష్ట్ర సమితి' (టీఆర్ఎస్) పేరును పరిశీలిస్తున్నట్లు చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. "పాత పేరు, కొత్త జెండా, కొత్త అజెండాతో ప్రజల ముందుకు వస్తాను" అని ఆమె చెప్పడం ఈ చర్చకు మరింత బలాన్నిచ్చింది. దీంతో తెలంగాణ ఉద్యమంతో ముడిపడిన పేరును కవిత సొంతం చేసుకోబోతున్నారా? అనే ఉత్కంఠ నెలకొంది.

## తిరుమల కొండపై భక్తుల రద్దీ...

అమరావతి: తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. వారాంతం కావడంతో కొండపై భక్తుల రద్దీ పెరిగింది. ఆదివారం నాడు వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోయి, క్యూలైన్లు శిలాతోరణం వరకు బారులు తీరాయి. సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులకు శ్రీవారిని దర్శించుకోవడానికి సుమారు 18 గంటల సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు తెలిపారు. టీటీడీ విడుదల చేసిన వివరాల ప్రకారం, నిన్న శనివారం (ఏప్రిల్ 4) ఒక్కరోజే 80,841 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వీరిలో 33,559 మంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు భక్తిశ్రద్ధలతో సమర్పించిన కానుకల ద్వారా శ్రీవారి హుండీ ఆదాయం రూ. 3.45 కోట్లుగా నమోదైందని టీటీడీ వెల్లడించింది. భక్తుల రద్దీ నేపథ్యంలో అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తూ, క్యూలైన్లలోని వారికి తాగునీరు, అల్పాహారం వంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని భక్తులు తమ ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# చొరబాటుదారులకు మమతా బెనర్జీ మద్దతు


## - ప్రధాని మోదీ ధ్వజం

- రాబోయే ఎన్నికల్లో బెంగాల్‌లో కాషాయ జెండా ఎగరడం ఖాయం
- అధికార పార్టీ దురాగతాలకు ప్రజలు తమ ఓటు ద్వారా తగిన బుద్ధి చెబుతారని ప్రధాని మోడీ ధీమా వ్యక్తం
- కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాష్ట్ర భద్రతను పణంగా పెడుతున్నారు
- రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్నవారికే రక్షణ లేనప్పుడు సామాన్యులకు ఎలా భద్రత ఉంటుంది
- 2026 పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం



ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో చొరబాటుదారులకు అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ బహిరంగంగా మద్దతు తెలుపుతోందని ప్రధాని నరేంద్ర మోడీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాష్ట్ర భద్రతను పణంగా పెడుతున్నారని ఆయన ఆరోపించారు. రాబోయే 2026 పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత కూచ్ బిహార్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన తొలి భారీ బహిరంగ సభలో ప్రధాని మోడీ ప్రసంగించారు. పోలింగ్ రోజున ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, టీఎంసీ నాయకులు బెదిరింపులకు పాల్పడినా ఏమాత్రం

## జగన్ పేరు కూడా అలాంటిదే - మంత్రి కొలుసు పార్థసారథి



- "ఏ నాయకుడూ చేయలేని సాహసాన్ని చంద్రబాబు చేశారు
- జగన్ 'కంటిలో నలుసులా', 'రాష్ట్రానికి పట్టిన చీడపీడలా' తయారయ్యాడు
- 2019-24 మధ్య జగన్ చెప్పిన 'అభివృద్ధి వికేంద్రీకరణ' నినాదం శుద్ధ అబద్ధమని పార్థసారథి స్పష్టం

అమరావతి: "గ్రామాల్లో శుభకార్యాల సమయంలో అమంగళకరమైన పేర్లు పలకకూడదని ఒక సంప్రదాయం ఉంటుంది. నేడు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు 'జగన్' అనే పేరు కూడా అలాంటిదే" అంటూ రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర విమర్శలు చేశారు. రాజధాని అమరావతి విషయంలో జగన్ అనుసరించిన వైఖరి రాష్ట్రానికి తీరని నష్టం చేసిందని, ఆయనొక అభివృద్ధి నిరోధక శక్తి అని ధ్వజమెత్తారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ తన కొత్త రాజధాని ప్రతిపాదనతో రాష్ట్ర ప్రజల ముందు నవ్వులపాలయ్యారని, సొంత పార్టీ శ్రేణులే ఆయన నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాయని అన్నారు.

జగన్... రాష్ట్రానికి పట్టిన చీడ

రాష్ట్రానికి రాజధాని నిర్మాణం ఒక గొప్ప సంబరం లాంటిదని, అలాంటి సమయంలో జగన్ 'కంటిలో నలుసులా', 'రాష్ట్రానికి పట్టిన చీడపీడలా' తయారయ్యారని

## ఇది జగన్ కొత్త ఆలోచన కాదు.. 11 ఏళ్ల క్రితమే చంద్రబాబు చెప్పారు: పట్టాభి



- సీఆర్డీఏను రద్దు చేయాలని చూసింది మీరు కాదా?
- పార్లమెంటు చట్టాన్ని రాష్ట్రం మార్చలేదు
- అన్ని ప్రాంతాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
- 'మావిగన్' పేరిట గ్రోత్ కారిడార్‌ను అభివృద్ధి చేయాలన్న మాజీ ముఖ్యమంత్రి జగన్ వ్యాఖ్యలపై పట్టాభిరామ్ తీవ్రంగా స్పందించారు

# పిక్చర్ అభీ బాకీ హై..

## సొంత పార్టీ నేతలకు రాఘవ్ చద్దా స్ట్రాంగ్ కౌంటర్

ఢిల్లీ: ఆమ్ ఆద్మీ పార్టీలో (ఆప్) అంతర్గత విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి. తనపై సొంత పార్టీ నేతలు చేస్తున్న విమర్శలపై రాజ్యసభ ఎంపీ రాఘవ్ చద్దా తీవ్రంగా స్పందించారు. పంజాబ్ సమస్యలను పార్లమెంటులో ప్రస్తావించడం లేదన్న ఆరోపణలను తిప్పికొడుతూ, తాను రాష్ట్రం కోసం పనిచేస్తున్నానని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఓ వీడియో క్లిప్‌ను పంచుకున్నారు. రాజ్యసభలో తాను పంజాబ్ సమస్యలపై మాట్లాడుతున్న దృశ్యాలు ఆ వీడియోలో ఉన్నాయి. "రాఘవ్ చద్దా పంజాబ్ సమస్యలను పార్లమెంటులో ప్రస్తావించడంలో విఫలమయ్యారని వీడియోలు విడుదల చేయమని ఒత్తిడికి గురైన నా సహచరులకు ఇది ఒక చిన్న ట్రైలర్ మాత్రమే... పిక్చర్ అభీ బాకీ హై" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. పంజాబ్ తనకు కేవలం చర్చనీయాంశం కాదని, అది తన ఇల్లు, విధి, మట్టి, ఆత్మ అని ఆయన ఉద్ఘాటించారు. ఇటీవల రాజ్యసభలో ఆప్ ఉప నేత పదవి నుంచి రాఘవ్ చద్దాను తొలగించిన తర్వాత ఈ వివాదం మొదలైంది. పార్టీలో కొందరు నేతలు ఆయనపై బహిరంగంగానే విమర్శలు గుప్పించారు. దీనిపై చద్దా శనివారం స్పందిస్తూ, "నాపై మూడు ఆరోపణలు చేశారు. అందులో సున్నా శాతం నిజం ఉంది. నేను మౌనంగా ఉంటే, పదేపదే చెప్పే అబద్ధం కూడా నిజంలా అనిపిస్తుంది" అని పేర్కొన్నారు. తనపై ఒక పక్కా ప్రణాళిక ప్రకారం, పథకం ప్రకారం ప్రచారం జరుగుతోందని చద్దా ఆరోపించారు. "నాపై ఒకే రకమైన ప్రశ్నలు, ఒకే రకమైన ఆరోపణలు వస్తున్నాయి. ఇది యాదృచ్ఛికం కాదు, సమన్వయంతో చేస్తున్న దాడి" అని ఆయన ఒక వీడియో సందేశంలో తెలిపారు. ప్రతిపక్షాలు వాకౌట్ చేసినప్పుడు తాను మద్దతు ఇవ్వలేదన్న వాదనను కూడా ఆయన తీవ్రంగా ఖండించారు. "ఇది పూర్తిగా పచ్చి అబద్ధం. పార్లమెంటు చుట్టూ సీసీటీవీ కెమెరాలు ఉన్నాయి. ఎవరైనా వాటిని తనిఖీ చేసి సమాధానం తెలుసుకోవచ్చు" అని ఆయన సవాల్ విసిరారు. తన పార్లమెంటరీ బాధ్యతలను విస్మరించారని పార్టీలోని ఒక వర్గం ఆరోపిస్తుండగా, తన దృష్టి మొత్తం పంజాబ్, దాని ప్రజల పైనే ఉందని, వారి సమస్యలను రాజ్యసభలో నిరంతరం ప్రస్తావిస్తూనే ఉంటానని చద్దా పునరుద్ఘాటించారు.

## విజయ్ కొత్త అఫిడవిట్.. వెలుగులోకి రెండు కేసులు

మొదటి పేజి తరువాయి

ఏప్రిల్ 4న తన ప్రతినిధి ద్వారా సవరించిన అఫిడవిట్‌ను దాఖలు చేశారు. ఇందులో చెన్నై, మదురైలకు చెందిన రెండు క్రిమినల్ కేసుల వివరాలను కొత్తగా చేర్చారు.

ఆ రెండు కేసులు ఇవే..

మొదటి ఎఫ్ఐఆర్ (74/2026) చెన్నైలోని పెరవళ్లూరు పోలీస్ స్టేషన్‌లో నమోదైంది. మార్చి 30న ఎన్నికల ప్రచారంలో ప్రజాశాంతికి భంగం కలిగించారనేది ఆరోపణ. అయితే ఏప్రిల్ 2న సోషల్ మీడియా ద్వారానే ఈ కేసు గురించి తనకు తెలిసిందని విజయ్ అఫిడవిట్‌లో పేర్కొన్నారు. రెండో ఎఫ్ఐఆర్ (108/2025) మదురై జిల్లా కూడకోవిల్ పోలీస్ స్టేషన్‌లో నమోదైంది. 2025 ఆగస్టు 21న జరిగిన పార్టీ సదస్సులో విజయ్ ర్యాంప్ వాక్ చేస్తుండగా, బౌన్సర్లు నెట్టివేయడంతో ఓ వ్యక్తికి గాయాలయ్యాయనేది దీని సారాంశం. ఈ ఫిర్యాదుపై తనకు ఇంకా ఎలాంటి అధికారిక సమన్లు అందలేదని విజయ్ స్పష్టం చేశారు.

కోట్లలో ఆస్తులు.. పన్ను బకాయిలు..

క్రిమినల్ కేసుల జాబితా మారినా ఆస్తుల వివరాలు దాదాపు పాత అఫిడవిట్ మాదిరిగానే ఉన్నాయి. ఆయన చరాస్తుల విలువ గతంలో రూ.404.58 కోట్లు ఉండగా, అది కాస్తా రూ. 410.59 కోట్లకు పెరిగింది. ఇందులో రూ. 15 లక్షల విలువైన వెండి, రూ. 1.20 కోట్లకు పైగా విలువైన 883 గ్రాముల బంగారం ఉన్నాయి. నీలాంకరై, సాలిగ్రామంలోని వాణిజ్య, నివాస భవనాలతో కలుపుకుని ఆయన స్థిరాస్తుల విలువ రూ. 220.15 కోట్లు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి తన ఆదాయం రూ. 184.53 కోట్లుగా చూపించిన ఆయన.. సుమారు రూ. 3.44 కోట్ల ఆదాయపు పన్ను బకాయిల వివాదం అప్పీలు దశలో ఉన్నట్లు వెల్లడించారు. రాబోయే ఎన్నికల్లో విజయ్.. పెరంబూర్, తిరుచిరాపల్లి ఈస్ట్ స్థానాల నుంచి పోటీ చేస్తున్నారు. తిరుచిరాపల్లి ఈస్ట్ స్థానానికి (ఏప్రిల్ 2న దాఖలు) ఇచ్చిన వివరాలకు, తొలిసారి పెరంబూర్ స్థానానికి ఇచ్చిన వివరాలకు మధ్య ఉన్న వ్యత్యాసాలను సరిచేస్తూ, పెండింగ్ క్రిమినల్ కేసులన్నింటినీ బహిర్గతం చేయాలనే ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు విజయ్ ఈ కొత్త అఫిడవిట్‌ను దాఖలు చేసినట్లు సమాచారం.

## మళ్లీ కృత్రిమ వర్షం.. సక్సెస్ అయ్యేనా?

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో మరోసారి కృత్రిమ వర్షం కురిపించేందుకు రంగం సిద్ధమవుతోంది. వాయు కాలుష్యాన్ని కట్టడి చేసే అత్యవసర చర్యల్లో భాగంగా, ఈ వేసవిలో (ఏప్రిల్ - జూన్ 2026 మధ్య) 'క్లౌడ్ సీడింగ్' ప్రయోగాలను నిర్వహించేందుకు ఐఐటీ కాన్పూర్ సన్నాహాలు చేస్తోంది. ఈ ప్రయోగాల కోసం ఐఐటీ కాన్పూర్ ఇప్పటికే డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) అనుమతి కోరింది. అధికారిక ఆమోదం లభించిన వెంటనే ట్రయల్స్ ప్రారంభం కానున్నాయి. వాస్తవానికి ఢిల్లీ పర్యావరణ శాఖ, ఐఐటీ కాన్పూర్ మధ్య 2025 సెప్టెంబర్ 25న ఒక కీలక ఒప్పందం కుదిరింది. అందులో భాగంగానే గత ఏడాది అక్టోబర్‌లో రెండుసార్లు ప్రయోగాలు నిర్వహించినప్పటికీ నగరంలో వర్షం కురవలేదు. మేఘాల్లో తేమ శాతం తక్కువగా (కేవలం 15 నుంచి 20 శాతమే) ఉండటం కారణంగానే నాటి ప్రయోగాలు ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదని ఐఐటీ కాన్పూర్ వెల్లడించింది. అయితే ఆ వైఫల్యం ద్వారా భవిష్యత్తు ప్రయోగాలకు పనికొచ్చే కీలక వాతావరణ పరిస్థితుల గురించి నేర్చుకున్నామని తెలిపింది.

క్లౌడ్ సీడింగ్ అంటే ఏంటి?


మేఘాల నుంచి వర్షం పడే అవకాశాలను కృత్రిమంగా పెంచే ప్రక్రియనే క్లౌడ్ సీడింగ్ అంటారు. విమానాల ద్వారా మేఘాల్లోకి సిల్వర్ అయోడైడ్, అయోడైజ్డ్ ఉప్పు, రాక్ సాల్ట్ వంటి రసాయనాలతో కూడిన ఫ్లేర్లను వదులుతారు. ఇవి మేఘాల్లో మంచు స్ఫటికాలు లేదా నీటి బిందువులు త్వరగా ఏర్పడేలా చేసి, వర్షం కురిసేలా చేస్తాయి. దీనివల్ల గాలిలోని కాలుష్య కణాలు కిందికి చేరి గాలి శుభ్రపడుతుంది. గత అక్టోబర్ ప్రయోగాల వల్ల వర్షం పడకపోయినా, లక్ష్యంగా ఎంచుకున్న ప్రాంతాల్లో కాలుష్య కారకాలు (పర్టిక్యులేట్ మ్యాటర్) తగ్గాయని ఢిల్లీ ప్రభుత్వం ఒక నివేదికలో పేర్కొంది. ఇటీవలే విడుదలైన 'ఎకనామిక్ సర్వే ఆఫ్ ఢిల్లీ 2025-26' సైతం భారత వాతావరణ శాఖ (ఐఎండీ) సహకారంతో మరిన్ని ప్రయోగాలు చేయనున్నట్లు స్పష్టం చేసింది. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, చేయబోయే ఈ ప్రయోగం సక్సెస్ అయి, ఢిల్లీవాసులకు కాలుష్యం నుంచి ఊరటనిస్తుందేమో వేచి చూడాలి.

## లచ్చమ్మ కుంట చెరువు.. హైడ్రాకు హరీష్ సవాల్

మొదటి పేజి తరువాయి

మాజీ మంత్రి హరీష్ రావు తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'దళితుల భూములను కాంగ్రెస్ భక్షించే ప్రయత్నం జరుగుతోంది. నాదర్‌గూల్ భూముల కుంభకోణం జరిగింది. పేదల భూముల్లోకి వారిని పోకుండా అడ్డుకుంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. నాదర్‌గూల్ భూముల కోసం చాలా ఏళ్లుగా పోరాటం జరుగుతుంది. ఈ భూమి తనదేనని రాజ్ బహుదూర్ కోర్టులో పోరాటం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఈ భూములను నిషేధిత జాబితాలో చేర్చడం జరిగింది. ప్రస్తుతం ఈ భూముల వ్యవహారం సుప్రీంకోర్టులో ఉంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూ భారతి పోర్టల్‌లో ఈ ల్యాండ్ ప్రభుత్వ భూమిగా పేర్కొంది. ఈ భూములను కాపాడాల్సిన బాధ్యత ఆర్డీవోది. దీనిపై అక్కడి రైతులు రెవెన్యూ అధికారులకి, హైడ్రా కమిషనర్‌కి ఫిర్యాదు చేసినా ఎందుకు స్పందించడం లేదు. నాటి ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదలకు ఇచ్చిన భూమిని రేవంత్ రెడ్డి లాకుంటున్నారు. స్వయంగా రెవెన్యూ మంత్రే ఈ భూముల ఆక్రమణ వెనుక ఉంటే అధికారులు ఎలా చర్యలు తీసుకుంటారు. రేవంత్ రెడ్డి అసెంబ్లీలో భూములను ఆక్రమిస్తే ఎవర్నీ వదలను అన్న సీఎం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. ఈ భూములపై హైడ్రా ఎందుకు యాక్షన్ తీసుకోవడం లేదు. లచ్చమ్మ కుంట చెరువును అక్కడ పెద్దలు ఆక్రమిస్తుంటే హైడ్రా కమిషనర్ ఏం చేస్తున్నారు?. చెరువులను కాపాడుతా అనే హైడ్రాకు కళ్లు కనబడటం లేదా?. హైడ్రా కమిషనర్‌కి సవాల్ చేస్తున్నా. రేపు హైడ్రా కమిషనర్ రావాలి లేదా మా ఎమ్మెల్యేలతో నేనే వెళ్తాను. మరోవైపు 80 ఎకరాల గుట్టలు మాయం చేస్తూ కోట్లు కొల్లగొడుతున్నారు. ఈ నెల 7న ఈ భూములపై సుప్రీంకోర్టులో విచారణ ఉంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వారంలోనే ఈ భూమి కోహినూర్‌కి చెందింది అని బోర్డు పెట్టారు. శిల్పా ఇన్‌ఫ్రా పొంగులేటి కుమారుడిది. ఈ భూముల వెనుక పొంగులేటి కుటుంబ సభ్యులే ఉన్నారు అంటూ' వ్యాఖ్యలు చేశారు.

## తెలంగాణ అభివృద్ధి గాథను గ్లోబల్ వేదికపై పంచుకున్న కేటీఆర్



హైదరాబాద్: తెలంగాణ అభివృద్ధి గాథను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అంతర్జాతీయ వేదికపై పంచుకున్నారు. అమెరికా న్యూయార్క్‌లోని కొలంబియా యూనివర్సిటీలో నిర్వహించిన ప్రతిష్టాత్మక ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్ 2026లో పాల్గొన్న కేటీఆర్.. తెలంగాణ రాష్ట్ర పురోగతిపై తన అనుభవాలను పంచుకున్నారు. పోరాటాలు, త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఈ సందర్భంగా కేటీఆర్ తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో కేవలం పదేళ్లలోనే దేశానికి మార్గదర్శకంగా నిలచే స్థాయికి ఎదిగామని పేర్కొన్నారు. వ్యవసాయం, ఐటీ, పరిశ్రమలు, సంక్షేమ రంగాల్లో తెలంగాణ రాష్ట్రం సాధించిన విజయాలను ఆయన వివరించారు.తెలంగాణ పర్యాటకం ఈ కాన్ఫరెన్స్‌లో వ్యాపారం, ఆవిష్కరణలు, భవిష్యత్ విధానాలపై లోతైన చర్చ జరిగిందని కేటీఆర్ తెలిపారు. ప్రపంచ దేశాల నుంచి వచ్చిన వ్యాపారవేత్తలు, నిపుణులతో జరిగిన సంభాషణలు స్ఫూర్తిదాయకంగా నిలిచాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులు, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ అభివృద్ధి నమూనా అంతర్జాతీయ వేదికలపై గుర్తింపు పొందడం గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు

# డిసెంబర్ 2027 నాటికి పూర్తి చేయడమే మా ప్రభుత్వం లక్ష్యం

మొదటి పేజి తరువాయి




ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి గారితో పాటు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పి ఎస్ నరసింహ గారు, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ గారు, జస్టిస్ ఎస్ వెంకటనారాయణ భట్టి గారు, జస్టిస్ అలోక్ ఆరాధే గారు, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ గారితో పాటు ఇతర న్యాయకోవిదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, "2023 డిసెంబర్‌లో మా ప్రభుత్వం ఏర్పడినప్పుడు తీసుకున్న మొదటి నిర్ణయాల్లో హైకోర్టుకు కొత్త భవన సముదాయాన్ని నిర్మించాలన్న నిర్ణయం ఒకటి. అందుకోసం రాజేంద్రనగర్‌లో 100 ఎకరాలకు పైగా భూమిని కేటాయించాం. భవనాల కోసం జోన్-1లో ఇప్పటికే ప్రారంభించిన పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ రోజు జోన్-2లో నివాస భవనాలకు ఈరోజు శంకుస్థాపన చేసుకున్నాం. వీటి నిర్మాణాలను డిసెంబర్ 2027 నాటికి పూర్తి చేయాలని మా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది" అని చెప్పారు. "న్యాయవ్యవస్థకు అత్యుత్తమ సౌకర్యాలు అందించడం కార్యనిర్వాహక విభాగం బాధ్యతగా భావిస్తున్నాం. ఇక్కడ నిర్మించబోయే భవనం దేశంలోనే అతిపెద్ద హైకోర్టు సముదాయాల్లో ఒకటిగా మాత్రమే కాకుండా, ఆధునికత, మౌలిక వసతుల పరంగా ఒక ప్రమాణంగా నిలుస్తుంది. ప్రజాస్వామ్యంలో శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థలు పరస్పర ఆధారపడి, గౌరవంతో పనిచేస్తాయి. సాధారణ పౌరుడు న్యాయం కోసం చివరగా ఆశ్రయించేది న్యాయస్థానాన్నే. అలాంటి న్యాయస్థానానికి కావలసిన భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం జీవితంలో నాకు లభించిన ఒక గొప్ప అవకాశంగా భావిస్తా" అని అన్నారు. "కొత్తగా నిర్మించే హైకోర్టు సమాజానికి, ప్రజాస్వామ్యానికి ఒక ప్రతీకగా నిలుస్తుంది. ఇది పేదలు, బలహీనులు న్యాయం కోసం వచ్చే వారికి వేదికగా నిలుస్తుంది. రాబోయే వంద సంవత్సరాల పాటు పేదలు, బలహీనులు, అణగారిన వర్గాలు న్యాయం కోసం ఈ మందిరానికి వస్తారు. దేశంలో ఒక దేవాలయం, మసీదు, చర్చి, గురుద్వారా నిర్మించడం గొప్ప విషయం. కానీ ఒక కోర్టు సముదాయం నిర్మించడమంటే, అందుకోసం ప్రత్యేకంగా ప్రాంగణం సృష్టించడమంటే, దీన్ని ప్రజలందరి కోసం నిర్మించే ఒక పవిత్ర ఆలయంగా భావిస్తా" అని ముఖ్యమంత్రి గారు చెప్పారు. "ఇదొక ప్రత్యేకమైన సందర్భం. భారతదేశంలోని అగ్రశ్రేణి న్యాయ మేధావులతో కలిసి కార్యక్రమంలో పాల్గొనడం గౌరవంగా ఉంది. ఇలాంటి సందర్భం చాలా అరుదుగా వస్తుంది. దేశంలోనే అతిపెద్ద హైకోర్టు భవన సముదాయమే కాకుండా అత్యున్నత ప్రమాణాలు, మౌలిక సదుపాయాలతో నిర్మిస్తున్నాం. ఈ భవన సముదాయం కేవలం నిర్మాణం కాదు. ఇది మా ప్రభుత్వ ప్రజాస్వామ్య విలువలకు ప్రతిబింబం. అన్ని వ్యవస్థలు పరస్పర గౌరవంతో, సహకారంతో పనిచేయాలని మేం విశ్వసిస్తాం. న్యాయవ్యవస్థ పట్ల మా ప్రభుత్వం అత్యున్నత గౌరవాన్ని ఇస్తుంది. ఇది హైదరాబాద్‌కు ఒక సుదినం. వచ్చే శతాబ్దం కోసం ఒక అద్భుతమైన భవనాన్ని, ప్రజా జీవితానికి ఒక కీలకమైన స్థంభాన్ని నిర్మించడానికి ఒక అడుగు వేస్తున్న సందర్భం. న్యాయకోవిదులందరితో కలిసి ఇక్కడ ఉండటం అదృష్టంగా భావిస్తున్నా" అని ముఖ్యమంత్రి గారు అన్నారు.

# ఇది జగన్ కొత్త ఆలోచన కాదు.. 11 ఏళ్ల క్రితమే చంద్రబాబు చెప్పారు: పట్టాభి



అమరావతి: విజయవాడ, గుంటూరు, మచిలీపట్నం ప్రాంతాలను కలుపుతూ 'మావిగన్' పేరిట గ్రోత్ కారిడార్‌ను అభివృద్ధి చేయాలన్న మాజీ ముఖ్యమంత్రి జగన్ వ్యాఖ్యలపై టీడీపీ నేత, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తీవ్రంగా స్పందించారు. జగన్ ఇప్పుడు చెబుతున్నది కొత్త ఆలోచన కాదని, 11 సంవత్సరాల క్రితమే నాడు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ఈ ప్రణాళికకు శ్రీకారం చుట్టారని ఆయన అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, తమకు ఎవరూ అభివృద్ధి పాఠాలు చెప్పాల్సిన అవసరం లేదని, ఏ ప్రాంతాన్ని ఎలా అభివృద్ధి చేయాలో చంద్రబాబుకు బాగా తెలుసని పట్టాభి వ్యాఖ్యానించారు. అమరావతిలోని ఎన్టీఆర్ భవన్ లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.

11 ఏళ్ల క్రితమే చంద్రబాబు విజన్

2014లో రాష్ట్ర విభజన తర్వాత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు రచించారని పట్టాభి గుర్తుచేశారు. ఇందులో భాగంగానే 2015లో అమరావతిని రాజధానిగా ప్రకటించి, క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (సీఆర్డీఏ)ను ఏర్పాటు చేశారని తెలిపారు. దాదాపు 8,350 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో సీఆర్డీఏను ఏర్పాటు చేసినట్లు వివరించారు. మచిలీపట్నం సమీపంలోని మోపిదేవి, చల్లపల్లి, ఘంటసాల మండలాల నుంచి గుంటూరు దాటి ఎడ్లపాడు వరకు సీఆర్డీఏ పరిధి విస్తరించి ఉందని, ఈ మ్యాప్ చూస్తే చంద్రబాబు దార్శనికత ఏమిటో అర్థమవుతుందని అన్నారు. "ఇప్పుడు జగన్ గారు చెబుతున్న గ్రోత్ కారిడార్ ఆలోచన 2015 సెప్టెంబర్ 22న జారీ చేసిన జీవో నంబర్ 207లోనే ఉంది. మచిలీపట్నం నుంచి ఎడ్లపాడు వరకు ఉన్న ప్రాంతమంతా అభివృద్ధి చేయాలనేది చంద్రబాబు నాటి ప్రణాళిక" అని పట్టాభి పేర్కొన్నారు.

సీఆర్డీఏను రద్దు చేయాలని చూసింది మీరు కాదా?

ఈ ప్రాంతంపై ఇప్పుడు కొత్తగా ప్రేమ చూపిస్తున్న జగన్మోహన్ రెడ్డి, 2020లో ఇదే సీఆర్డీఏ చట్టాన్ని రద్దు చేసేందుకు ఎందుకు ప్రయత్నించారని పట్టాభి ప్రశ్నించారు. మూడు రాజధానుల పేరుతో ఈ ప్రాంత అభివృద్ధిని అడ్డుకోవాలని చూసింది నిజం కాదా అని నిలదీశారు. "ఒకవైపు హైదరాబాద్‌లో హెచ్ఎండీఏ, ఔటర్ రింగ్ రోడ్డుతో చంద్రబాబు ఎలా అభివృద్ధి చేశారో అందరికీ తెలుసు. అదే తరహా విజన్‌తో ఏపీలో సీఆర్డీఏను ఏర్పాటు చేస్తే, దాన్ని నాశనం చేయాలని జగన్ ప్రభుత్వం ప్రయత్నించింది. ఇప్పుడు ఓటమి తర్వాత మళ్లీ ఈ ప్రాంతంపై ప్రేమ నటిస్తున్నారు" అని ఆయన విమర్శించారు.

బిల్లు వేరు.. తీర్మానం వేరు

అమరావతి రాజధానిపై అసెంబ్లీలో తీర్మానం చేసి కౌన్సిల్‌కు ఎందుకు పంపలేదని వైసీపీ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని పట్టాభి ఆరోపించారు. బిల్లుకు, తీర్మానానికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని కోరారు. "బిల్లు అనేది చట్టరూపం దాల్చాలంటే ఉభయ సభల ఆమోదం తప్పనిసరి. కానీ, తీర్మానం (రెజల్యూషన్) అనేది కేవలం ఒక అభిప్రాయాన్ని వ్యక్తపరచడం కోసం చేసేది. కేంద్ర ప్రభుత్వం ఏపీ అసెంబ్లీలో ఒక తీర్మానం చేసి పంపమని కోరింది. అందుకే అసెంబ్లీలో తీర్మానం చేసి పంపాం. ఆ తర్వాత కేంద్రం పార్లమెంటులో బిల్లు పెట్టి ఉభయ సభల్లో ఆమోదింపజేసింది. వైసీపీ ప్రభుత్వం తెచ్చిన మూడు రాజధానుల అంశం 'బిల్లు' కాబట్టే కౌన్సిల్‌కు వెళ్లింది. కానీ ఇది కేవలం 'తీర్మానం' మాత్రమే," అని ఆయన స్పష్టం చేశారు.

పార్లమెంటు చట్టాన్ని రాష్ట్రం మార్చలేదు

జగన్మోహన్ రెడ్డి ఎన్ని మాట్లాడినా అమరావతి అభివృద్ధిని ఆపడం ఎవరివల్లా కాదని పట్టాభి అన్నారు. పార్లమెంటులో ఆమోదం పొందిన చట్టాన్ని ఒక రాష్ట్ర అసెంబ్లీ మార్చలేదన్న కనీస అవగాహన లేకుండా వైసీపీ నేతలు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్, ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో అమరావతి పనులు వేగంగా ముందుకు సాగుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే సీఎం సమీక్షలు నిర్వహించి పనులకు టార్గెట్లు నిర్దేశించారని, త్వరలోనే రాజధానిలో భవనాలు వేగంగా పైకి లేస్తాయని అన్నారు.

అన్ని ప్రాంతాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

కూటమి ప్రభుత్వం కేవలం అమరావతికే పరిమితం కాదని, ఉత్తరాంధ్ర, రాయలసీమతో సహా అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉందని పట్టాభి తెలిపారు. ఉత్తరాంధ్రకు ఆర్సెలార్ మిట్టల్, అదానీ డేటా సెంటర్ వంటి భారీ పెట్టుబడులు వస్తున్నాయని, రాయలసీమకు పరిశ్రమలు తీసుకురావడంతో పాటు కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు కూడా చంద్రబాబు చిత్తశుద్ధితో ఉన్నారని చెప్పారు. నారా లోకేష్ లక్షల కోట్ల పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నారని, అన్ని ప్రాంతాలను అభివృద్ధి పథంలో నడిపించడం తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

# జగన్ పేరు కూడా అలాంటిదే - మంత్రి కొలుసు పార్థసారథి

మొదటి పేజి తరువాయి



రాష్ట్రానికి రాజధాని నిర్మాణం ఒక గొప్ప సంబరం లాంటిదని, అలాంటి సమయంలో జగన్ 'కంటిలో నలుసులా', 'రాష్ట్రానికి పట్టిన చీడపీడలా' తయారయ్యారని మంత్రి పార్థసారథి మండిపడ్డారు. రాష్ట్ర విభజన తర్వాత అన్ని రాజకీయ పక్షాలు ఏకగ్రీవంగా అమరావతికి మద్దతు తెలిపితే, ఒక్క వైసీపీ మాత్రమే పార్లమెంటులో వాకౌట్ చేసి రాష్ట్ర ప్రయోజనాలకు గండికొట్టిందని గుర్తుచేశారు. ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలవాల్సిన రాజధాని విషయంలో జగన్ వ్యవహరించిన తీరు అత్యంత దారుణమని విమర్శించారు. ఆయన పాలనలో రాష్ట్రం ఐదేళ్ల పాటు చీకటి రోజులను చూసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

వికేంద్రీకరణ పేరుతో చారిత్రక తప్పిదం

2019-24 మధ్య జగన్ చెప్పిన 'అభివృద్ధి వికేంద్రీకరణ' నినాదం శుద్ధ అబద్ధమని పార్థసారథి స్పష్టం చేశారు. "అసెంబ్లీ సాక్షిగా అమరావతికి మద్దతు ప్రకటించి, అధికారంలోకి రాగానే మాట మార్చారు. సూట్‌కేసు రాజకీయాలు చేస్తూ రాజధాని విషయంలో మూడు ముక్కలాట ఆడారు. ప్రజలు ఈ నాటకాన్ని గమనించి, మూడు రాజధానుల ఆలోచనను ఛీత్కరించి కేవలం 11 సీట్లకు పరిమితం చేశారు" అని ఎద్దేవా చేశారు. చేసిన తప్పులను ఒప్పుకోకుండా, ప్రజల అభిప్రాయాన్ని గౌరవించకుండా తన ఆలోచనలనే రుద్దే నియంతలా జగన్ వ్యవహరించారని మండిపడ్డారు. రాజధాని పేరును 'మావిగన్'గా మార్చాలని చూడటం ఆయన 'తుగ్లక్' పాలనకు నిదర్శనమని ధ్వజమెత్తారు.

అమరావతి.. ఐదు కోట్ల మంది ఆత్మగౌరవం

విభజనతో నష్టపోయిన ఆంధ్రులకు అమరావతి ఒక ఆత్మగౌరవ ప్రతీక అని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. "ఏ నాయకుడూ చేయలేని సాహసాన్ని చంద్రబాబు చేశారు. ఆయన ఒక్క పిలుపుతో రైతులు 34,000 ఎకరాల విలువైన భూములను రాజధాని కోసం త్యాగం చేశారు. అమరావతి ఒక 'సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్ట్'. ఈ రోజు హైదరాబాద్ తెలంగాణకు లక్షల కోట్ల ఆదాయాన్ని అందిస్తోంది. అదే స్థాయిలో అమరావతి అభివృద్ధి చెందితే, ఏటా వచ్చే 4-5 లక్షల కోట్ల ఆదాయంతో రాష్ట్రంలోని ప్రతీ మూలను అభివృద్ధి చేయవచ్చు" అని వివరించారు. అమరావతిలో పెట్టే పెట్టుబడి రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారెంటీ అని ఆయన స్పష్టం చేశారు.

కూటమి పాలనలో అభివృద్ధి పరుగులు

గత 20 నెలల కూటమి పాలనలో రాష్ట్రం మళ్లీ అభివృద్ధి బాట పట్టిందని పార్థసారథి తెలిపారు. వైసీపీ ప్రభుత్వం సాధించలేకపోయిన వేల కోట్ల రూపాయల కేంద్ర నిధులను సాధించి ప్రజా సంక్షేమానికి వినియోగిస్తున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని నాలుగు జోన్లుగా విభజించి సమగ్రాభివృద్ధి చేస్తున్నామన్నారు. కర్నూలుకు కారిడార్, ప్రకాశం-నెల్లూరు జిల్లాల్లో పోర్టులు, రిఫైనరీ, విశాఖను డేటా సెంటర్, సాఫ్ట్‌వేర్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. "పెట్టుబడిదారులు వసతులు, కనెక్టివిటీ ఉన్న చోటుకే వస్తారు. జగన్‌లా 'చెట్టు కింద కూర్చుని చర్చలు జరపండి' అంటే ఎవరూ రారు" అని ఆయన ఎద్దేవా చేశారు. అప్పులు తెచ్చినా, సంపద సృష్టించి వాటిని తీర్చే సత్తా ఒక్క చంద్రబాబుకే ఉందని, జగన్ ఇప్పటికైనా అబద్ధాలు మాని వాస్తవాలు గ్రహించాలని హితవు పలికారు.

## మహిళలకు భద్రత కేవలం పథకం కాదు.. ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత : రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ : "మహిళలకు భద్రత కేవలం పథకం మాత్రమే కాదు, అది ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత" అని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ తెలిపారు. మహిళా సమస్యలను ప్రధాని మోడీ పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హింసకు గురైన మహిళలకు అండగా నిలిచే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన 'వన్ స్టాప్ సెంటర్ల (ఒఎస్‌సిఎస్)'కు సంబంధించిన సమస్యల పట్ల కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆదివారం సోషల్‌మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. "ఒక మహిళ హింస నుండి రక్షణ కోసం వన్‌స్టాప్ సెంటర్ (ఒఎస్‌సి)కి చేరుకున్నప్పుడు.. ఆ మహిళలకు ఎందుకు సహాయం లభించడం లేదు. ఎందుకు ఆసంస్థ తలుపులకు తాళాలు కనిపిస్తున్నాయి. సిబ్బంది కొరత ఎందుకు ఉంది. దేశవ్యాప్తంగా వస్తున్న ఫిర్యాదులను ఎందుకు పట్టించుకోవడం లేదు" అని రాహుల్‌గాంధీ ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా పరిస్థితి సంతృప్తికరంగా ఉందని ప్రకటిస్తోందని, ఒక వేళ పరిస్థితి సంతృప్తికరంగా ఉంటే ఒఎస్‌సిలకు సంబంధించి ఇన్ని సమస్యలు ఉన్నట్లు నివేదికలు ఎందుకు వెలుగులోకి వస్తున్నాయని కేంద్రాన్ని నిలదీశారు. భద్రత అనేది ప్రాధాన్యత అయినట్లైతే, ప్రతి ఐదుగురు మహిళల్లో ముగ్గురికి ఎందుకు సాయం ఇంకా అందడం లేదనది ప్రశ్నించారు. మహిళా,శిశుసంక్షేమ శాఖకు కేటాయించిన ప్రతి రూ.100లో కేవలం 60పైసలు మాత్రమే ఒఎస్‌సిల కోసం ఎందుకు ఖర్చు చేస్తున్నారని నిలదీశారు. మార్చి 27న లోక్‌సభలో నిర్వహించిన ప్రశ్నోత్తరాలలో రాహుల్ గాంధీ ఈ ప్రశ్నలను అడిగారు. " ఓఎస్‌సీలు తాళం వేసి ఉన్నాయా, పనిచేయడం లేదా నిర్దేశించిన విధంగా 24 గంటలూ పనిచేయడంలో విఫలమవుతున్నాయా, విఫలమైతే వాటి వివరాలు తెలియజేయాలి. గత ఐదేళ్లలో రాష్ట్రాల వారీగా, సంవత్సరాల వారీగా ఒఎస్‌సిలలో సహాయం, ఆశ్రయం పొందిన మహిళల సంఖ్య, అలాగే నమోదైన కేసుల సంఖ్యను తెలపాలని కోరారు". ఈ ప్రశ్నకు మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి సావిత్రి ఠాకూర్ లిఖితపూర్వక సమాధానమిచ్చారు. "ఒఎస్‌సి అనేది 'మిషన్ శక్తి' కింద ఉన్న 'సంబల్' విభాగంలో ఒక భాగమని, ఇది ప్రైవేట్ మరియు పబ్లిక్ ప్రదేశాలలో హింసకు గురైన, ఇబ్బందుల్లో ఉన్న మహిళలకు సమగ్రమైన, తక్షణ మద్దతును అందిస్తుంది. ఇది అవసరమైన మహిళలకు వైద్య సహాయం, న్యాయ సహాయం, సలహా, తాత్కాలిక ఆశ్రయం, పోలీసు సహాయం,మానసిక-సామాజిక కౌన్సెలింగ్ వంటి సేవలను అందిస్తుంది. ఒఎస్‌సి ప్రారంభమైనప్పటి నుండి, అంటే 2015 ఏప్రిల్ 1 నుండి డిసెంబర్ 31 వరకు దేశంలో 13.37 లక్షలకు పైగా మహిళలు సహాయం పొందారు" అని ఆమె పేర్కొన్నారు.

## చొరబాటుదారులకు మమతా బెనర్జీ మద్దతు

మొదటి పేజి తరువాయి

పోలింగ్ రోజున ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, టీఎంసీ నాయకులు బెదిరింపులకు పాల్పడినా ఏమాత్రం వెనక్కి తగ్గకుండా ధైర్యంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో చట్టబద్ధమైన పాలన తీసుకురావడానికి ప్రజలంతా బీజేపీకి అండగా నిలవాలని ఆయన కోరారు. బెంగాల్ రాష్ట్రాన్ని నాశనం చేస్తున్న ఈ అవినీతి ప్రభుత్వాన్ని శాశ్వతంగా సాగనంపే సమయం ఆసన్నమైందని ప్రధాని మోడీ ప్రజలకు స్పష్టం చేశారు. టీఎంసీ ప్రభుత్వం రాజ్యాంగ సంస్థలను కనీసం లెక్కచేయడం లేదని ప్రధాని మోడీ మండిపడ్డారు. మాల్దాలో రెండు మూడు రోజుల క్రితం జరిగిన ఘటనే ఇందుకు నిదర్శనమని గుర్తు చేశారు. స్వయంగా న్యాయమూర్తులను, న్యాయాధికారులను కొందరు వ్యక్తులు బందీలుగా పట్టుకోవడం దేశవ్యాప్తంగా ఉన్న పౌరులను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏ వ్యవస్థపైనా ఈ ప్రభుత్వానికి కనీస గౌరవం లేదని, ఇది అత్యంత దారుణమైన పాలన అని మోడీ విమర్శించారు. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్నవారికే రక్షణ లేనప్పుడు సామాన్యులకు ఎలా భద్రత ఉంటుందని ఆయన సూటిగా ప్రశ్నించారు. మాల్దాలో జరిగిన దాడి కేవలం ఒక అహంకార పూరిత చర్య మాత్రమే కాదని, ఇది పూర్తిగా టీఎంసీ ప్రభుత్వ మద్దతుతో నడుస్తున్న జంగిల్ రాజ్ అని మోడీ దుయ్యబట్టారు. న్యాయస్థానాలు, రాజ్యాంగ ప్రక్రియలు కూడా సురక్షితంగా లేని ఇలాంటి వ్యవస్థను ఏమాత్రం సహించకూడదన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని, గుండాలు ఇష్టారాజ్యంగా చెలరేగిపోతున్నారని ఆరోపించారు. టీఎంసీ అరాచకాల వల్ల బెంగాల్‌లో సాధారణ ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కరువైందని ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కూచ్ బిహార్‌లోని రాస్ మేలా మైదానంలో ప్రధాని మోడీ భారీ బహిరంగ సభ నిర్వహించడం ఇది నాలుగోసారి. గతంలో 2019, 2024 లోక్‌సభ ఎన్నికల ప్రచార సమయంలో, 2021 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా ఆయన ఇక్కడే ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఇప్పుడు 2026 అసెంబ్లీ ఎన్నికల నగారా మోగిన తర్వాత మోడీ పాల్గొన్న తొలి సభ కావడంతో దీనికి ఎంతో రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. రాబోయే ఎన్నికల్లో బెంగాల్‌లో కాషాయ జెండా ఎగరడం ఖాయమని, అధికార పార్టీ దురాగతాలకు ప్రజలు తమ ఓటు ద్వారా తగిన బుద్ధి చెబుతారని ప్రధాని మోడీ ధీమా వ్యక్తం చేశారు.

## కవిత కొత్త పార్టీకి 'టీఆర్ఎస్' పేరు?.. తెలంగాణ రాజకీయాల్లో పెను ప్రకంపనలు!

మొదటి పేజి తరువాయి



దీంతో తెలంగాణ ఉద్యమంతో ముడిపడిన పేరును కవిత సొంతం చేసుకోబోతున్నారా? అనే ఉత్కంఠ నెలకొంది. కేసీఆర్ నాయకత్వంలోని టీఆర్ఎస్ పార్టీ, 'భారత రాష్ట్ర సమితి' (బీఆర్ఎస్)గా మారడంతో ప్రస్తుతం టీఆర్ఎస్ పేరు ఎవరైనా వాడుకోవచ్చని కవిత వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమ సెంటిమెంట్‌తో పాటు టీఆర్ఎస్ పేరుతో ముడిపడిన భావోద్వేగాలను తనవైపు తిప్పుకోవాలనేది ఆమె వ్యూహంగా కనిపిస్తోంది. అయితే, పార్టీ పేరు టీఆర్ఎస్ అయినా జెండాలో మాత్రం గులాబీ రంగు ఉండదని ఆమె స్పష్టం చేశారు. తమ పార్టీ ప్రొఫెసర్ జయశంకర్ సిద్ధాంతాల పునాదిపై నడుస్తుందని, 'బిహార్ సిద్ధాంతాలకు' తమ పార్టీలో చోటుండదని స్పష్టం చేశారు. పార్టీ రిజిస్ట్రేషన్ కోసం తెలంగాణ జాగృతి బృందం ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం వద్ద 'తెలంగాణ ప్రజా జాగృతి పార్టీ' పేరుతో ప్రక్రియ ప్రారంభించింది. తమకు ప్రధాన శత్రువు కాంగ్రెస్ పార్టీ అని కవిత ప్రకటించారు. అదే సమయంలో బీఆర్ఎస్‌ను 'ధనిక పార్టీ'గా ఆమె అభివర్ణించారు. పార్టీ ఆవిర్భావం రోజున అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించి, ఉద్యమకారులతో కలిసి వేదికను పంచుకుంటామని తెలిపారు. డీఎస్పీ విశారదన్ మహరాజ్‌తో కలిసి పనిచేస్తామని వెల్లడించారు. రానున్న ఎన్నికల్లో సిద్దిపేట లేదా గజ్వేల్‌లో మహిళా రిజర్వేషన్లు అమలైతే అక్కడి నుంచి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని కవిత సూచనప్రాయంగా తెలిపారు. ఆడబిడ్డకు ఓటేయడం అనేది ఒక ఎమోషన్ అని వ్యాఖ్యానించారు. ఢిల్లీ మద్యం కేసు కొట్టివేతను ఉద్దేశిస్తూ.. "అదృష్టవంతుడిని ఎవరూ ఆపలేరు, ప్రకృతి నాకు సహకరిస్తోంది" అని ఆమె అన్నారు. భగవద్గీతలో ఉన్న నీతి ప్రకారం యుద్ధం చేయాల్సిందేనని స్పష్టం చేశారు. ఇదే సమయంలో చంద్రబాబు నాయుడు కష్టపడి పనిచేస్తారని, పార్టీ నిర్మాణంలో టీడీపీ చాలా బలంగా ఉంటుందని ప్రశంసించడం గమనార్హం.

## జె యస్ యస్ ఖమ్మం జిల్లా డైరెక్టర్ వై రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: జన్ శిక్షణ సంస్థాన్ (జేఎస్ ఎస్) ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి నిర్వహణ కార్యక్రమం ఖమ్మం నగరంలో గల 12 వ డివిజన్, 18 వ డివిజన్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. డా. బాబు జగ్జీవన్ రామ్ ఒక స్వాతంత్ర్య సమరయోధుడు,మాజీ ఉప ప్రధాని, సమాజాభివృద్ధికి అలుపెరుగనిపోరాటం చేసిన గొప్ప వ్యక్తి సామాజిక న్యాయ పోరాట యోధుడుగా పని చేశారని కొనియాడారు. బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు గుర్తుచేసుకోవడం సమానత్వం, న్యాయం, కృషి సామాజిక విలువలను అనుసరించాలని డైరెక్టర్ రాధాకృష్ణ పిలుపునిచ్చారు.తన జీవితకాలం పోరాటం చేసిన సంస్కరణ శీలిగా భారతదేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచివుండే గొప్ప వ్యక్తి బాబు జగజీవన్ రామ్ జేఎస్ఎస్ ద్వారా జరుగుతున్న నైపుణ్యాభివృద్ధి (స్కిల్ డెవలప్మెంట్) కార్యక్రమాలు ప్రజలకు చాలా ఉపయోగంగా ఉన్నాయన్నారు. అందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో జె యస్ యస్ డైరెక్టర్ వై రాధాకృష్ణ, స్టాఫ్, రిసోర్స్ పర్సన్స్, శిక్షణార్థులు పాల్గొన్నారు.




## బిఆర్ ఎస్ ఆధ్వర్యంలో బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ఉప ప్రధాని, మహానేత బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆదివారం ఖమ్మం నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం బీఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానేత అని, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని తెలిపారు.దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీ యమని, సమానత్వ సమాజ నిర్మాణానికి ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికి ఆదర్శమని అన్నారు. నేటి తరానికి బాబు జగ్జీవన్ రామ్ ఆలోచనలు మార్గదర్శకమని పేర్కొన్నారు. సమాజంలో బలహీన వర్గాల అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బుల్, కార్పొరేటర్ జ్యోతి రెడ్డి, నగర ప్రచార కార్యదర్శి షకీన, బీఆర్టీయూ జిల్లా నాయకులు ఎండి వై పాషా, బోజడ్ల రామ్మోహన్, ఆరెంపుల వీరభద్రం, నెమలి కిషోర్, నారమళ్ళ వెంకన్న, ఎడెల్లి బిక్షం, కందాల వీరేందర్, మాదిరాజు శ్రీనివాసరావు, టిఆర్ఎస్ పార్టీ వివి పాలెం గ్రామ శాఖ అధ్యక్షుడు తలుపునూరి దానయ్య గౌడ్, కూరాకుల సత్యం, బాశెట్టి ఫణి కృష్ణ ,తోరేటి లింగరాజు, పోలే పొంగు వెంకట్, ఉద్యమకారుడు హుస్సేన్, నారపోగు వెంకటేష్, పడిగల చిన్ని ,నిపిట్టల తిరుమల్, మేడే బోయిన నగేష్, ఎడ్లపల్లి నవీన్, భువనగిరి కోటి, భువనగిరి ఉపేందర్, రమేష్, వట్టికోట అప్పారావు, మిరియాల రమేష్, స్వామి సాజిద్, నాగరాజు ,కోటి ,ఆనంగుల కోటేశ్వరరావు, మాలోజి సురేష్ తదితరులు పాల్గొన్నారు.బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇల్లందు పాత్రికేయ రంగంలో కస్తూరి సేవలు మరువలేనివి


**- ఆయన లేరు, ఆయన ఆదర్శాలు వున్నాయి**



ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: ఇల్లందులో నాలుగు దశాబ్దాల క్రితమే మొట్ట మొదటి జర్నలిస్ట్ గా పనిచేసిన కస్తూరి లక్ష్మీనరసింహం సమాజానికి చేసిన సేవలు మరువలేనివని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి. సూర్యనారాయణ తెలిపారు. స్థానిక విజ్ఞాన్ విద్యాసంస్థలో ఆయన సేవలను గుర్తుచేసుకోటానికి ఆదివారం నిర్వహించిన సమావేశంలో సూర్యనారాయణ మాట్లాడుతూ ఇల్లందులో జర్నలిజమనే మొక్కను నాటి దానిని పెంచిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు.వృత్తిలో ఎంతో అంకితభావం తో పనిచేసి, విద్యావంతులైన యువకులను ప్రోత్సహించి, సమాజసేవకు విశేషంగా కృషి చేసిన కస్తూరి లక్ష్మీనరసింహం చిరస్మరణీయుడని పేర్కొన్నారు .ఆయన ఆదర్శాలు జర్నలిస్టులకు ఎంతో స్ఫూర్తినిస్తాయని పేర్కొంటూ వార్తా సేకరణలో ఎంతో శ్రద్ధ చూపాలని, నిజాలను ప్రజల ముందుంచే గురుతర బాధ్యత పాత్రికేయులపై ఉందని వారు చెప్పేవారని గుర్తుచేసుకున్నారు.అప్పట్లో తోటి జర్నలిస్టుకు వారి విధి నిర్వహణా శైలి ఆదర్శప్రాయం గా వుండేదని అన్నారు. జర్నలిస్ట్ నిరంతరం ప్రజా సమస్యలపట్ల జాగరూకతతో ప్రజాబంధువుగా ఉండాలని అనే వారని జ్ఞప్తికి తెచ్చుకున్నారు. మహోన్నత వ్యక్తిత్వం , స్వాతంత్రోద్యమ నేపథ్యం, నిశ్పాక్షిక వ్యవహారశైలి, గాంధేయజీవన విధానం, నిరంతర పఠనం, ప్రజా సమస్యల పరిష్కారం లో అలుపెరుగనిపోరాటం, తోటి జర్నలిస్టుతో సత్సంబంధాలు కస్తూరి లక్ష్మీనరసింహంను ఆదర్శవాదిగా మార్చాయని పేర్కొంటూ వారి జీవనగమనమే ఈ తరం పాత్రికేయులకు ఒక మహోన్నత గ్రంధమని సీనియర్ జర్నలిస్ట్ సూర్యనారాయణ కొనియాడారు.

## జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసుల ఆధ్వర్యంలో నాకాబందీ

**జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా నాకాబందీ కార్యక్రమం ద్వారా ప్రత్యేక తనిఖీలు: ఎస్పీ రోహిత్ రాజు.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 05,( నేటి శుభోదయ ), జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏకకాలంలో నాకాబంది కార్యక్రమాన్ని పోలీసులు చేపట్టారు. శనివారం రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు ఈ నాకాబందీ కార్యక్రమం ద్వారా ప్రత్యేక తనిఖీలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అసాంఘిక కార్యకలాపాల కు తావు లేకుండా ప్రతిష్టమైన ప్రణాళికతో వాహన తనిఖీలు,డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు, పాత నేరస్తులను కనుగొనడానికి ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా తనిఖీలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు. గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టడం,రోడ్డు ప్రమాదాలను నివారించడంలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను చేపట్టడం,పాత నేరస్తులను కనిపెట్టే విధంగా ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా ప్రతి ఒక్కరి వేలిముద్రలను తనిఖీలు చేయడం జరిగిందని అన్నారు.ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కోరారు.

# ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి

**- రాష్ట్రంలో పెరుగుతున్న టెంపరేచర్లు**

**- 14 జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా నమోదు**

**- మూడు జిల్లాల్లో 41 డిగ్రీలకు పైగా రికార్డ్**

**- నల్గొండ జిల్లాలో అత్యధికంగా 41.6 డిగ్రీలు**

**- పలు జిల్లాల్లో తేమ శాతం 94గా నమోదు**

**4 రోజులు వడగండ్ల వానలు- ఎల్లో అలర్ట్ జారీ**

హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్రంలో ఎండ తీవ్రత పెరిగింది. ఉష్ణోగ్రతలు భారీగా నమోదవుతున్నాయి. ఎండ మంటకి తోడు ఉక్కపోత కూడా జనాన్ని ఉక్కిరి బిక్కిరి చేస్తున్నది. ఎండల తీవ్రత అంతగా ఉండదని ఐఎండీ మంత్లీ అవుట్ లుక్ లో వెల్లడించినా పరిస్థితులు మాత్రం అందుకు విరుద్ధంగా కనిపిస్తున్నాయి. ఇప్పటికే ఉష్ణోగ్రతలు 41 డిగ్రీల మార్క్ ను దాటేశాయి. ఆదివారం నల్గొండ జిల్లా మాడ్గులపల్లిలో అత్యధికంగా 41.6 డిగ్రీల టెంపరేచర్ నమోదయింది. 14 జిల్లాల్లో 40 డిగ్రీలకు పైగా నమోదైతే అందులో 3 జిల్లాల్లో 41 డిగ్రీలకు పైగా రికార్డ్ అయ్యింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నారాయణపురంలో 41.3, ఖమ్మం జిల్లా గుబ్బగుర్తిలో 41 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో 40.6, మంచిర్యాల, నారాయణపేటలో 40.5, కుమ్రం భీం ఆసిఫాబాద్ లో 40.3, సూర్యాపేట 40.2, నిర్మల్ జిల్లాలో 40.1 డిగ్రీల మేర టెంపరేచర్లు రికార్డ్ అయ్యాయి. జయశంకర్ భూపాలపల్లి, మెదక్, ములుగు, నాగర్ కర్నూల్ జిల్లాల్లోనూ 40 డిగ్రీలకు పైగా టెంపరేచర్లు నమోదయ్యాయి. హైదరాబాద్ లో 38.5 డిగ్రీల టెంపరేచర్ నమోదైంది. ఎండలతో పాటు ఉక్కపోత కూడా ఎక్కువైంది. నల్గొండ, యాదాద్రి, సిద్దిపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, పెద్దపల్లి, కుమ్రం భీం ఆసిఫాబాద్, జగిత్యాల, జనగామ, మంచిర్యాల, రంగారెడ్డి జిల్లాల్లో ఉక్కపోత తీవ్రంగా ఉంది. ఆయా జిల్లాల్లో గాల్లో తేమ శాతం 94 గా ఉంది.

**- వడగండ్ల వానలు పడే చాన్స్**

ఎండల ప్రభావం ఉన్నా, రాష్ట్రంలోని పలు జిల్లాలకు వర్షాల అలర్ట్ ని ఐఎండీ జారీ చేసింది. తొలి రెండు రోజులు ఉత్తర తెలంగాణ జిల్లాలతో పాటు సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ జిల్లాలకు ఎల్లో అలర్ట్ ను ఇష్యూ చేసింది. ఆ తర్వాత రెండు రోజులకు దక్షిణ తెలంగాణ, తూర్పు తెలంగాణ జిల్లాలకు అలర్ట్ జారీ చేసింది. బలమైన ఈదురు గాలులు, 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని హెచ్చరించింది. వడగండ్ల వానలు పడే అవకాశం ఉందని పేర్కొంది. అయితే, హైదరాబాద్ కు వర్షాల అలర్ట్ లేకపోయినా సాయంత్రానికి మబ్బులు పట్టే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది.

## జగ్జీవన్ రామ్ జయంతి సందర్బంగా నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హనుమంత రావు



( నేటి శుభోదయ ), మల్కాజ్గిరి, ఏప్రిల్ 5:గౌతమ్ నగర్, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్లలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు నివాళులర్పించారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఐఎన్ నగర్లో ఏర్పాటు చేసిన విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించారు. అనంతరం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని బీజేఆర్ నగర్ చౌరస్తాలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దేశ నిర్మాణంలో చేసిన సేవలు విశిష్టమైనవని, సామాజిక సమానత్వానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.కార్యక్రమంలో వై. ప్రేమ్ కుమార్, లక్ష్మీకాంత్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, బీకే శ్రీనివాస్, గన్ సతీష్ కుమార్, వైనాల ప్రవీణ్, రామచందర్, రాందాస్ సంతోష్ ముదిరాజ్, శ్రీరామ్ యాదవ్, పీవీ సత్యనారాయణ, పరమేశ్, ఇస్తారీ, శంకర్, బాల్‌రాజ్ యాదవ్, ఆశా, బాబు సత్యనారాయణ, సంపత్ రావు, ఆంటోనీ, కిషోర్, బ్రహ్మయ్య, రామకృష్ణ, రాము, లఖన్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మైనంపల్లి హనుమంతరావు



మల్కాజిగిరి, ఏప్రిల్ 5:( నేటి శుభోదయ ), గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని యాదవ్ నగర్ వినాయక దేవాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులతో కలిసి స్వామివారిని దర్శించుకున్న ఆయన ప్రాంత ప్రజల శ్రేయస్సు, సుభిక్షం కోసం ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక ఉత్సవాలు సమాజంలో భక్తి, ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రజలు సంప్రదాయాలను కాపాడుతూ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్, లక్ష్మీకాంత్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, బీకే శ్రీనివాస్, గుండా నిరంజన్, జీవన్వీ సతీష్ కుమార్, ఎస్.ఆర్. ప్రసాద్, వైనాల ప్రవీణ్, రామచందర్, రాందాస్ సంతోష్ ముదిరాజ్, శ్రీరామ్ యాదవ్, పీవీ సత్యనారాయణ, పరమేశ్, ఇస్తారీ, శంకర్, బాల్‌రాజ్ యాదవ్, ఆశా, పిట్టల నాగరాజు, శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా బ్రహ్మయ్య నియామకం



మల్కాజిగిరి, ఏప్రిల్ 5:( నేటి శుభోదయ ), మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్‌కు చెందిన బ్రహ్మయ్యను నియమించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో వై. ప్రేమ్ కుమార్, లక్ష్మీకాంత్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బి.కే. శ్రీనివాస్, గుండా నిరంజన్, సతీష్ కుమార్, ఎస్.ఆర్. ప్రసాద్, సత్యనారాయణ, వైనాల ప్రవీణ్, రామచందర్, రాందాస్, సంతోష్ ముదిరాజ్, శ్రీరామ్ యాదవ్, పి.వి. సత్యనారాయణ, పరమేశ్, ఇస్తారీ, శంకర్, బాల్‌రాజ్ యాదవ్, ఆశా తదితరులు పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లను అమలు చేయాలి

**- ఏప్రిల్ నెలను మహనీయుల మాసంగా ప్రకటించాలి**

**- కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ డిమాండ్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఏప్రిల్ నెలను మహనీయుల మాసంగా ప్రకటించి వారి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ పిలుపునిచ్చారు.ఆదివారం భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో ఎన్టీఆర్ సర్కిల్ లో ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో ప్రైవేటు రంగంలో కూడా రిజర్వేషన్లు అమలు కొరకు ప్రభుత్వం చట్టం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పాపిట్ల సత్యనారాయణ, జిల్లా నాయకులు పగిడిపల్లి వెంకట్రావు, సుభాష్ పివాల్, సి హెచ్ వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## రఘునాధపాలెంలో శ్రీ బాలాంజనేయ స్వామి దేవస్థానానికి కొత్త చైర్మన్ గా మందా బుచ్చిబాబు ఏకగ్రీవ ఎన్నిక



ఖమ్మం, నేటి శుభోదయ ::: రఘునాధపాలెం మండలం, గ్రామంలో ఉన్న చారిత్రాత్మక, ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన శ్రీ శ్రీ శ్రీ బాలాంజనేయ స్వామి దేవస్థానంలో కమిటీ ఏర్పడి రెండేళ్లు పూర్తైన సందర్భంగా ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దేవస్థానం అభివృద్ధి, నిర్వహణపై సమగ్రంగా చర్చ జరిగింది.దేవాలయాన్ని భక్తిశ్రద్ధలతో ముందుకు తీసుకెళ్లగల, నియమ నిబంధనలకు కట్టుబడి, నైతికతతో సేవలందించే నాయకత్వం అవసరమని గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు, భక్తులు అభిప్రాయపడ్డారు. ఆలయ అభివృద్ధికి ముందుచూపుతో, బాధ్యతాయుతంగా వ్యవహరించే వ్యక్తిని చైర్మన్‌గా ఎన్నుకోవాలని నిర్ణయించారు.ఈ క్రమంలో అందరి సమక్షంలో జరిగిన చర్చల అనంతరం, ప్రజాదరణ కలిగిన వ్యక్తిగా పేరుగాంచిన మందా బుచ్చిబాబు ని శ్రీ బాలాంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్‌గా (అధ్యక్షునిగా) ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మందా వెంకటయ్య, గుడిపూడి రామారావు, జాలాది కృష్ణ, మైలవరపు రామ్ భద్రయ్య, జంగాల నరసింహారావు పాల్గొన్నారు. అలాగే కమిటీ సభ్యులు అక్కి వెంకటేశ్వర్లు, చావ సరోజినీ, తిప్పట్ల నాగరాజు, బోడ నాగేశ్వరరావు, బానోతు కృష్ణ, బండారు రామ్మూర్తి, కన్నేటి పూర్ణయ్య, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా గ్రామస్థులు నూతన చైర్మన్ మందా బుచ్చిబాబు కి శుభాకాంక్షలు తెలియజేస్తూ, దేవస్థానం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

## బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకం చేపట్టాలి

**రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 05,( నేటి శుభోదయ),ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకాన్ని వేగవంతం చేయడానికి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో సహకరించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు.శనివారం హైదరాబాదు నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలాల వారీగా ఇప్పటికే అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారులకు (ఏఈఆర్ఓలు), బూత్ లెవెల్ అధికారులకు బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకంపై సమావేశాలు నిర్వహించినందున, ఎస్ఐఆర్ ప్రక్రియను మరింత వేగవంతం చేయడానికి రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకారం తీసుకోవాలని సూచించారు. ఇంకా సమావేశాలు జరగని ప్రాంతాల్లో వెంటనే సమావేశాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బూత్ లెవెల్ అధికారులు సంబంధిత యాప్‌పై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని, ఓటరు వివరాల మ్యాపింగ్ ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు .



ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతి ఇప్పటికే 61.25 శాతానికి చేరుకుందని తెలిపారు. మిగిలిన పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయడానికి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని, ప్రతి మండలంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటూ ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం పెంచి బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకాన్ని త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా, ఖచ్చితత్వంతో సాగేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఎన్నికల సూపరింటెండెంట్ రంగ ప్రసాద్, సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## 28వ వార్డులో వెలుగులు నింపిన కొత్త కరెంట్ పోల్స్

**- సిపిఐ కౌన్సిలర్ దండి రంగారావు చొరవకు ప్రజల అభినందనలు**



ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డులో కొత్త కరెంట్ పోల్స్ ఏర్పాటు చేసి లైట్లు అమర్చడంతో స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఆ వార్డు సిపిఐ కౌన్సిలర్ దండి రంగారావు కరెంట్ ఏఈతో మాట్లాడి శనివారం కొత్త పోల్స్ ఏర్పాటు చేయించిన విషయం విధితమే. తాజాగా ఆదివారం ఆ పోల్స్‌కు లైట్లు కూడా అమర్పించడం ద్వారా వార్డులో ఉన్న వెలుతురు సమస్యకు పరిష్కారం చూపినట్లు అయ్యింది. గతంలో చీకటి కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ, ప్రస్తుతం లైట్లు ఏర్పాటు కావడంతో రాత్రి సమయంలో సౌకర్యంగా మారిందని స్థానిక వాసులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా సమస్యను గుర్తించి వెంటనే స్పందించిన కౌన్సిలర్ దండి రంగారావుకు ప్రజల నుంచి అభినందనలు వ్యక్తం అవుతున్నాయి.

## మల్కాజ్గిరి లో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి



మల్కాజ్‌గిరి, ఏప్రిల్ 5:( నేటి శుభోదయ ), దళిత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాలు మల్కాజ్‌గిరిలో ఘనంగా నిర్వహించారు. మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో చింతల్ బస్తీలోని విగ్రహం వద్ద నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి స్మరించుకున్నారు.అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, దళిత వర్గాల నాయకుల జయంతి ఉత్సవాలను నిర్వహించడం గర్వకారణమన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ను కలుసుకుని పలు అభివృద్ధి పనులపై వినతులు చేస్తున్నట్లు తెలిపారు. ఆర్‌కే పురం ఫ్లైఓవర్, అదనపు రోడ్లు, రైల్వే ప్రాజెక్టులు, గౌతమ్‌నగర్‌లో 5 ఎంఎల్డీ రిజర్వాయర్ నిర్మాణం వంటి పనులను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. చెరువుల పరిరక్షణ, లైబ్రరీలు, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ల కోసం స్థలాల కొరతపై ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల వినియోగంలో లోపాలు ఉన్నాయని, దళిత వాడల్లో అభివృద్ధి పనులు పెరగాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సందర్భంగా కులాంతర వివాహాలు చేసుకున్న ఆరుగురు దంపతులకు రూ.2.50 లక్షల విలువైన ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్లు అందజేశారు. దళిత వర్గాలకు విశేష సేవలు చేసిన 40 మందికి "దళిత రత్న" అవార్డులను ప్రదానం చేశారు.కార్యక్రమంలో ఫైజాన్ అహ్మద్, సంచిత్ గంగ్వార్, వినోద్, రవికుమార్, ఆకుల రాజేందర్, బంగునూరి శ్రీనివాస్ రెడ్డి, బొమ్మలపల్లి నరసింహులు యాదవ్, భీమిలి జైపాల్ రెడ్డి, బిట్ల వెంకటేష్, రామచందర్, లక్ష్మణ్, రాములు, జగదీష్ గౌడ్, మురుగేష్, ఆకుల నర్సింగరావు, రాజ్యలక్ష్మి, శ్రావణ్, బొద్దం పరశురాం రెడ్డి, రావుల అంజయ్య, కరంచంద్, జీకే హనుమంతరావు, మేకల రాము యాదవ్, చిన్న యాదవ్, ప్రభాకర్ గౌడ్, అమీన్‌ద్దీన్, భాగ్యానంద్, సత్యనారాయణ, రమేష్, శివగౌడ్, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, రాజు, సురేష్, సాయి గౌడ్, శరణగిరి, ఉపేందర్, సతీష్, భాస్కర్ రెడ్డి, బిక్షపతి, లక్ష్మి ఆనంద్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల బాంధవుడు జగ్జీవన్ రామ్

– బాబుజీ స్ఫూర్తితోనే బహుజన వర్గాలకు రాజకీయ అధికారం

– సమసమాజ స్థాపనలో ఆయన పాత్ర చిరస్మరణీయం



కొత్తగూడెం, నేటి శుభోదయ ::: అణగారిన వర్గాల బాంధవుడు బాబు జగ్జీవన్ రామ్ అని, ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవం సందర్భంగా కొత్తగూడెం పోస్టాఫీసు సెంటర్, పాల్వంచ బస్టాండ్ సెంటర్లో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జయంతి వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కొలుత జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభల్లో ఆయన మాట్లాడుతూ బాబుజీ స్ఫూర్తితోనే నేడు బహుజన వర్గాలకు రాజకీయ అధికారం లభిస్తోందని, సమసమాజ స్థాపనలో ఆయన పాత్ర చిరస్మరణీయమని కొనియాడారు. సామాజిక సమానత్వం కోసం జగ్జీవన్ రామ్ చేసిన కృషిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని, అప్పుడే ఆయన ఆశయ సాధన జరుగుతుందని, అదే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. దేశ ఉప ప్రధానిగా పారదర్శకమైన పాలన అందించిన ధీశాలి అని, హరిత విప్లవంతో దేశ ఆహార భద్రతకు బలమైన బాటలు వేశారని గుర్తు చేశారు. దళిత బాంధవుడైన ఆయన అడుగుజాడల్లో నడవాల్సిన బాధ్యత నేడు ప్రతి ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు. పేదల అభ్యున్నతి కోసం ఆయన పడిన తపన నేటి తరానికి దిక్సూచి అని సాబీర్ పాషా వివరించారు.

## త్రివేణి లో ప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల త్రివేణి ఉన్నత పాఠశాలలో శనివారం సాయంత్రం యూకేజీ గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి ప్రీ ప్రైమరీ పిల్లలకు అభినందనలు తెలుపుతూ భవిష్యత్తు క్లాసులకు ఆహ్వానం పలుకుతూ ఉత్తమ విద్యార్థులుగా ఎదగాలని,వృద్ధిలోకి రావాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నేలకొండపల్లి డిగ్రీ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇన్ ఫిజిక్స్ డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు పాల్గొని ప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేట్లకు సర్టిఫికెట్స్ ప్రధానం చేస్తూ వారి తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. పిల్లల యొక్క భౌతిక, మానసిక ఆరోగ్యాల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని వారికి ప్రత్యేక సమయం కేటాయించాలని ప్రతిరోజు వారికి ఆటపాటలకి అవకాశం ఇవ్వాలని చదువు పట్ల ఒత్తిడి రాకుండా, ఆడుతూ పాడుతూ నేర్చుకునేలాగా, చూసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను మైమరింప చేసారు. పిల్లల ప్రగతి పట్ల వారి తల్లిదండ్రులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా, స్వప్న, క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా డాక్టర్ టి.వి. పుల్లంరాజు ఏకగ్రీవ ఎన్నిక




ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంఘం ఖమ్మం జిల్లా నూతన అధ్యక్షునిగా డాక్టర్ తోకచిచ్చు వెంకట పుల్లంరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఖమ్మం నగరంలో గల బైపాస్ రోడ్డులో గల పీఆర్ హోటల్ బాంక్వెట్ హాల్‌లో జిల్లా కమిటీ, మహిళా , యువజన సంఘాల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. రాష్ట్ర కమిటీ ప్రతినిధి ప్రతికంఠం దేవేందర్ రాజు ఎన్నికల అధికారిగా, ఆదూరి కళాధర్ రాజు పర్యవేక్షకులుగా ఈ ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. అధ్యక్షునిగా డాక్టర్ పుల్లంరాజు, గతంలో ఖమ్మం పట్టణ, జిల్లా, రాష్ట్ర కార్యదర్శిగా, అలాగే ఖమ్మం భట్రాజు వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడిగా విశేష సేవలందించిన డాక్టర్ పుల్లంరాజును జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. జిల్లాలో పలు ఆధ్యాత్మిక, స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ అన్ని వర్గాలతో సత్సంబంధాలు కలిగి ఉండటం ఆయన ప్రత్యేకత. జిల్లా నూతన



కార్యవర్గం పెద్దల సూచనల మేరకు ప్రధాన కార్యదర్శిగా సరికొండ రవికిరణ్ రాజు, కోశాధికారిగా తంగెళ్ల



వినోభారాజు తో పాటు మరో 18 మందితో కూడిన నూతన జిల్లా కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. మహిళా , యువజన సంఘాల ఎన్నిక. మహిళా విభాగం నుండి అధ్యక్షురాలుగా అంపోజ్వాలం అరుణాదేవి,కార్యదర్శిగా రాళ్లబండి నిర్మల, కోశాధికారిగా సరికొండ విజయలక్ష్మి తో పాటు మరో 8 మంది సభ్యులను ఎన్నుకున్నారు. యువజన విభాగం నుంచి అధ్యక్షుడిగా ప్రతిగడప రవికిశోర్ రాజు, కార్యదర్శిగా కోలాహలం రామరాజు, కోశాధికారిగా ఏలూరి నాగదిలీప్ రాజు తో సహా మరో 8 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులతో ఎన్నికల అధికారి దేవేందర్ రాజు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి సుమారు 250 మందికి పైగా ప్రతినిధులు, సంఘం సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి ఉత్సవాల్లో నివాళులర్పించిన మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్



రాజేంద్రనగర్,ఏప్రిల్5(నేటి శుభోదయ):దళిత బహుజనుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని శంషాబాద్ మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి పురస్కరించుకొని శంషాబాద్ లోని విగ్రహానికి పూలమల వెసి నివాళులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు చిలకమర్రి నరసింహ,ప్రధాన కార్యదర్శి ఎం.డి గౌస్ పాషా,సీనియర్ నాయకులు తధితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



ఖమ్మం, నేటి శుభోదయ ::: బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లి, ఆయన చూపిన మార్గంలో నడవడమే మనం ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని, ఆ మహనీయుని స్ఫూర్తితోనే మన ప్రభుత్వం ప్రజా రంజక పాలన అందిస్తోందని డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం భారత మాజీ ఉప ప్రధాని, బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఖమ్మం నగరంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం డిప్యూటీ సీఎం మీడియాతో మాట్లాడుతూ, జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు.దేశ ప్రజాస్వామ్య పునాదులను బలోపేతం చేయడంలో బాబు జగ్జీవన్ రామ్ పాత్ర చిరస్మరణీయమని అన్నారు.



కేంద్ర మంత్రిగా ఆయన తీసుకున్న విధానపరమైన నిర్ణయాలు ఈనాటికీ పాలకులకు ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. రక్షణ శాఖ మంత్రిగా గాని, ఇతర ఏ శాఖ బాధ్యతలు చేపట్టినా, ఆ శాఖకు సరికొత్త ఔన్నత్యాన్ని తీసుకువచ్చిన గొప్ప పరిపాలనాదక్షుడు ఆయనని డిప్యూటీ సీఎం ప్రశంసించారు. సామాజిక మార్పు కోసం అవిరళ కృషి, దేశంలో సామాజిక సమానత్వం, మార్పు కోసం జగ్జీవన్ రామ్ అనేక పోరాటాలు చేశారని, దేశ భవిష్యత్తుకు ఆయనో దిక్సూచిలా నిలిచారని డిప్యూటీ సీఎం తెలిపారు. అత్యంత పేదరికం, వెనుకబాటుతనం నుంచి వచ్చినప్పటికీ, తన కృషితో దేశంలోనే అత్యున్నత స్థానాలకు ఎదిగారని, అధికారాన్ని అనుభవించడానికి కాకుండా, దేశ ప్రజల సంక్షేమం కోసం తన జీవితాన్ని ధారపోశారని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు.రాజకీయాల్లోకి వచ్చే ప్రతి ఒక్కరికీ బాబు జగ్జీవన్ రామ్ జీవితం ఒక పాఠమని, ఆయనది నిరంతరం ప్రగతిశీలమైన పంథా అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రాం జీవితం ద్వారా చెప్పడం కంటే, చేతల ద్వారానే సందేశం ఇచ్చారని అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేశారన్నారు. పార్లమెంటేరియన్ గా, కేంద్ర మంత్రిగా, ఉప రాష్ట్రపతి గా విశిష్ట సేవలు అందించా రన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి విద్యతోనే సాధ్యమవుతుందని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఇచ్చిన స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని, ఆయన ఆశయ సాధనకు అందరం కలిసికట్టుగా పని చేయాలని, ప్రభుత్వ ఫలాలు అర్హులకు అందేలా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని కలెక్టర్ అన్నారు. అనంతరం అంబేద్కర్ భవన్ లో జరిగిన డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ పాల్గొని, డా. బాబు జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడారు. వారు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషిని, తెచ్చిన సంస్కరణలను గుర్తు చేశారు. వారు చూపిన మార్గంలో నడిచి, వారి ఆశయ సాధన కు కృషిచేయడమే, వారికిచ్చే నివాళి అని అదనపు కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాసు నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఎస్సి సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జి. జ్యోతి, ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్లు కామా ప్రభాకర్, మారేపల్లి వెంకట నారాయణ, అధ్యక్షులు పేర్ల మధు, సంతేటి వీరభద్రం, గౌరవ అధ్యక్షులు జమ్మి వీరబాయి, పడిశాల వెంకన్న, లింగాల రవికుమార్, బచ్చలికూర వెంకటేశ్వర్లు, దాస్ మహరాజ్, తూరుగంటి రాజయ్య, గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీఎన్జీవో ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, టీ మేసా ఉపాధ్యక్షులు అబ్దుల్ సత్తార్, ఉపాధ్యాయ సంఘ నాయకులు కట్టా శేఖర్, షేక్ రంజాన్, వెంకటరమణ, వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# క్షేత్రస్థాయిలో పర్యటనలు పెంచి ప్రజా సమస్యలపై వెంటనే స్పందించాలి

### జిల్లా కలెక్టర్ అంకిత్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 05,( నేటి శుభోదయ ),ఆళ్లపల్లి మండలంలో శనివారం జిల్లా కలెక్టర్ అంకిత్ విస్తృత స్థాయి క్షేత్ర పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, విద్యాసంస్థలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వ్యవసాయ క్షేత్రాలు తదితరాలను సమగ్రంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "క్షేత్రస్థాయిలో పర్యటనలు పెంచి ప్రజా సమస్యలపై వెంటనే స్పందించాలి" అని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించడం ప్రతి అధికారి బాధ్యత అని తెలిపారు . భూభారతి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి, వాటిపై సమగ్ర నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. మొదటగా అనంతోగు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, గ్రామంలో మంజూరైన 19 ఇళ్లలో ప్రస్తుతం 3 ఇళ్లు రూఫ్ స్థాయికి చేరుకున్నట్లు అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు. లబ్ధిదారు గలిగ నాగలక్ష్మి ఇంటి నిర్మాణాన్ని ప్రత్యక్షంగా తనిఖీ చేసి, పనుల నాణ్యత, వినియోగిస్తున్న సామాగ్రి, ఎదురవుతున్న సమస్యలపై ఆరా తీశారు. మిగిలిన ఇళ్ల నిర్మాణాలను కూడా నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా ప్రతి అర్హ కుటుంబానికి నాణ్యమైన గృహాన్ని అందించాలన్న లక్ష్యాన్ని సాధించాలన్నారు.దఆళ్లపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యాస స్థాయిని తెలుసుకుని, బయాలజీ వంటి విషయాల్లో డయాగ్రామ్స్ ప్రాక్టీస్ చేయాలని సూచించారు. పాఠశాల కిచెన్, స్టోర్ రూమ్‌లను తనిఖీ చేసి, విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించాలని సిబ్బందికి ఆదేశించారు. విద్యుత్ సమస్య కారణంగా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిసిన నేపథ్యంలో, ఇన్వర్టర్ ఏర్పాటు ద్వారా సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆళ్లపల్లి గ్రామంలో రైతు మద్దెల వెంకటేశ్వర్లు సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటను పరిశీలించిన కలెక్టర్, సాగు విధానం, దిగుబడి, ఆదాయం వంటి అంశాలపై రైతుతో చర్చించారు. ఆయిల్ పామ్ సాగుతో రైతులకు స్థిరమైన ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని పేర్కొంటూ, ఆధునిక సాగు పద్ధతులను అవలంబించాలని సూచించారు. మండలంలో 400 ఎకరాల లక్ష్యానికి గాను 290 ఎకరాల్లో సాగు పూర్తయిందని అధికారులు వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, ఇన్‌పేషెంట్, ఔట్‌పేషెంట్ విభాగాలు, ల్యాబ్, మందుల గది తదితరాలను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అవసరమైన అన్ని మందులు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని, వాటి సరఫరాపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. 108 అంబులెన్స్ సేవలను కూడా పరిశీలించి, అత్యవసర సేవలపై వివరాలు సేకరించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, కార్యాలయ పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలపై సమీక్షించారు. ఈ సందర్భంగా "క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించడంపై అధికారులు దృష్టి సారించాలి" అని స్పష్టం చేశారు. భూభారతి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. మండలంలోని త్రాగునీటి పరిస్థితిపై విచారించిన కలెక్టర్, మిషన్ భగీరథ ద్వారా సరఫరా సక్రమంగా కొనసాగుతున్నప్పటికీ, ఎండాకాలంలో తలెత్తే సమస్యలను ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ చర్యలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. వాటర్ ట్యాంకుల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, లేకపోతే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఫాగింగ్ యంత్రాల వినియోగంపై కూడా సమీక్షించారు. మొబైల్ సిగ్నల్ సమస్యలపై విచారించగా కొన్ని గ్రామాల్లో కనెక్టివిటీ సమస్యలు ఉన్నట్లు గుర్తించారు. వ్యవసాయ రంగంపై సమీక్షలో భాగంగా మండలంలో సాగు అవుతున్న పంటల వివరాలు తెలుసుకున్నారు. నీటి లభ్యత, భూగర్భ జలాల పరిస్థితి, బోర్ల ద్వారా సాగునీటి అందుబాటుపై అధికారులను ప్రశ్నించారు. మహిళా సంఘాలను బలోపేతం చేసి, ప్రతి మహిళను సంఘాల్లో సభ్యురాలిగా చేర్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పనుల పురోగతిని కూడా సమీక్షించారు. విద్యాశాఖపై సమీక్ష సందర్భంగా మధ్యాహ్న భోజన పథకంలో మండలంలో ఉన్న అన్ని పాఠశాలలు మెనూ పాటించకపోవడంతో పాటు ఆహార నాణ్యత లోపాలు తమ పరిశీలనలో వచ్చాయని ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్, అన్ని పాఠశాలలను నిరంతర తనిఖీలు చేసి నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని లేనియెడల నీపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎంఈఓ శాంతారావును హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని ఆదేశించారు. త్రాగునీరు, పారిశుధ్యం, విద్య, వైద్యం, వ్యవసాయం వంటి అన్ని రంగాల్లో అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తహసీల్దార్ జగదీష్వర్ ప్రసాద్, ఎంపీడీఓ శ్రీను, మండల ప్రత్యేక అధికారి లాల్ చంద్, ప్రధానోపాధ్యాయురాలు సరోజినీ, హెల్త్ ఎడ్యుకేటర్ రమాదేవి,వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతానికి చర్యలు తీసుకోవాలి

### కలెక్టర్ అంకిత్...




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 05,( నేటి శుభోదయ),భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం లో జిల్లాలోని అన్ని ఏరియా ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, వైద్యశాఖ అధికారులతో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆసుపత్రుల పనితీరు, అభివృద్ధి పనులు, ఆరోగ్యశ్రీ సేవలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అమలవుతున్న ఆరోగ్యశ్రీ సేవలపై పూర్తి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రుల పరిధిలో కొనసాగుతున్న నూతన నిర్మాణాలు, మరమ్మత్తుల పనుల పురోగతిని సమీక్షించి, పనులను నిర్దిష్ట గడువులో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రతి ఆసుపత్రి వారీగా సూపరింటెండెంట్ల నుండి సమాచారం సేకరించి, ఆసుపత్రుల్లో నెలకొన్న సమస్యలు, సిబ్బంది కొరత, వైద్యుల లభ్యత వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన సిబ్బంది, వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, వైద్యులు సమయపాలన పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు.భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మరుగుదొడ్ల మరమ్మత్తుల అవసరాన్ని సూపరింటెండెంట్ తెలియజేయగా, వెంటనే అవసరమైన చర్యలు తీసుకుని పనులను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందిస్తున్న అత్యాధునిక వైద్య సేవలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని, పేద ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రులపైనే విశ్వాసం పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సాధారణ ప్రసవాలు, సిజేరియన్ ప్రసవాల వివరాలను సమీక్షించి, అవసరమైన చోట సేవలను మరింత మెరుగుపరచాలని తెలిపారు.ప్రతి ఆసుపత్రిలో పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు తగిన శానిటేషన్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని బ్లడ్ బ్యాంకుల పనితీరు, రక్త నిల్వల వివరాలను పరిశీలించి అత్యవసర సేవలకు ఎటువంటి లోటు లేకుండా చూడాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతానికి కృషి చేయాలని, ప్రైవేటు స్కానింగ్ సెంటర్లపై క్రమం తప్పకుండా పర్యవేక్షణ, తనిఖీలు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలో నమోదు అవుతున్న సికిల్ సెల్ అనీమియా కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని, కేసుల అధికత ఉన్న మండలాలు, పరీక్షల నిర్వహణ విధానం, కిట్ల లభ్యతపై పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డిసిహెచ్ఓ రవిబాబు , ఏరియా ఆసుపత్రుల సూపరింటెండెంట్లు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# జాతికి స్ఫూర్తి బాబూ జగ్జీవన్ రామ్

**- ఎస్జీపిఏటి ఘన నివాళులు**




ఖమ్మం, నేటి శుభోదయ ::: బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమానికి అహర్నిశలు కృషిచేసిన బాబూ జగ్జీవన్ రామ్ జాతికి స్ఫూర్తి అని ఎస్జీపిఏటి నేతలు పరిశ పుల్లయ్య, రాయల రవికుమార్ పేర్కొన్నారు.ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జిపిఏటి) కార్యాలయం కృషిభవన్ లో బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు.సుధీర్ఘకాలం కేంద్రంలో వివిధ మంత్రిపదవులు అలంకరించిన బాబూజగ్జీవన్ రామ్ ఉపప్రధానిగాను దేశానికి సేవలు అందించారని, జగ్జీవన్ రామ్ కృషి కారణంగా సామాజిక జీవితంలో ఎంతో ప్రగతి సాధ్యపడిందని పుల్లయ్య, రవికుమార్ తెలిపారు.కార్యక్రమంలో జిల్లా శాఖ ఉపాధ్యక్షులు పెదమళ్ళ సత్యనారాయణ, ఊడుగు వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు గుడిచుట్టు రామనాథం, చాపలమడుగు సుధాకర్,ప్రసాదరావు, కృష్ణయ్య, నాగేశ్వరావు, వెంకటాచారి, కోట్యా తోపాటు సీనియర్ పెన్షనర్, విశ్రాంత మండల విద్యాధికారి దుగ్గినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొమిరిశెట్టి శ్రీధర్ పుట్టిన రోజు వేడుకలు

**లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో అన్నదానం**




వైరా నేటి శుభోదయ :వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ కొమిరిశెట్టి శ్రీధర్ పుట్టిన రోజు సందర్భంగా వారి కొడుకు కోడలు డాక్టర్ శ్రీనాథ్ లావణ్య వైరా మండలం గొల్లపూడి గ్రామంలో వృద్ధాశ్రమంలో ఆదివారం వృద్ధులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రీజియన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేందర్ రావు క్లబ్ మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీతజోన్ చైర్మెన్ చింతోజు నాగేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ వృద్ధులకు చేయూతనందించాలని వృద్ధాశ్రమాలు ఉండటం బాధాకరమైన సమాజంలో కొన్ని ప్రత్యేక పరిస్థితులు వలన వృద్ధాశ్రమాలు ఏర్పడ్డాయని ఈ సందర్భంగా వారి పేర్కొన్నారు వృద్ధులను చిన్నపిల్లలతో సమానంగా చూడాలని నిరంతరం వైద్య పరీక్షలు నిర్వహించాలని పరిశుభ్రమైన పౌష్టిక ఆహారం అందించాలని విశ్వాస గృహ నిర్వాహకులకు సూచించారు



అనంతరం పుట్టిన రోజు సందర్భంగా కొమిరి శెట్టి శ్రీధర్ పుష్పావతి దంపతులను ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి వైరా 12 వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ను ఆశ్రమం నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డయాబెటిస్ చైల్డ్ క్యాన్సర్ పై అవగాహన కరపత్రాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు కోశాధికారి గద్దె నీరజ సుగ్గలమాదవి కాటేపల్లి ఉపేందర్ రావు ఆశ్రమ నిర్వాహకులు సీతారామారావు తలారి కవిత తదితరులు పాల్గొన్నారు.




## రవిచంద్ర కి వీరాభిమానే

ఖమ్మం, నేటి శుభోదయ ::: బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు 'వద్దిరాజు రవిచంద్ర వీరాభిమాని ఎడ్ల ఈశ్వర్ కొత్త రాయల్ ఎన్ఫీల్డ్ బైక్ కొన్నారు. ఎడ్ల ఈశ్వర్ కూడా ఎంపీ రవిచంద్ర స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి వాస్తవ్యుడే ఎడ్ల ఈశ్వర్ చిన్ననాటి నుంచి కూడా రవిచంద్ర అంటే ఎనలేని అభిమానం,గౌరవం. ఈశ్వర్ కొత్తగా కొన్న రాయల్ ఎల్ఫీడ్ బైక్ కు వద్దిరాజు రవిచంద్ర ఫోటో అతికించుకుని తన అభిమానాన్ని మరింత చాటుకుంటున్నారు.

## 26 న 'స్వరమధురిమ'సుదీర్ఘ గానవల్లరి

**- 12 గంటలు..125 సినీ గీతాలు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: స్వరమధురిమ కల్చరల్స్ ఆధ్వర్యంలో ఈ నెల 26 న ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో సుదీర్ఘ సినీ గానవల్లరి కార్యక్రమం జరుగుతుందని సంస్థ అధ్యక్షులు ఇసనపల్లి నగేష్ తెలిపారు.సినీ నేపధ్య గాయకులు పి.సుశీల,ఎస్.జానకి,కేయస్.చిత్ర ఆలపించిన 125 సినిమా పాటలను సీనియర్ గాయని కీర్తన నిర్విరామంగా 12 గంటలపాటు ఆలపిస్తారని అన్నారు. రికార్డ్ సాధన కోసం ఈ సుదీర్ఘ గానవల్లరిని నిర్వహిస్తున్నామని,ప్రేక్షకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రాం 119వ జయంతి వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: మాజీ భారత ఉప ప్రధానమంత్రి, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానేత దివంగత బాబు జగ్జీవన్ రాం 119వ జయంతి వేడుకలు ఆదివారం ఖమ్మంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా నగరంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, అధికారులు బాబు జగ్జీవన్ రాం దేశానికి అందించిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు.

ముఖ్యంగా పీడిత, తాడిత వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఈ సందర్భంగా మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రాం ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు.

సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి గురుప్రసాద్, జిల్లా నాయకులు బొజ్జా గంగయ్య, మడుపల్లి బాబు, తేళ్ళూరి యాదగిరి, టేకుమట్ల వెంకయ్య, జాషువా సాహిత్య వేదిక కార్యదర్శి పగిడిపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు పల్లె ఆదాం, కారుమంచి దయాకర్ రావు, చెరుకుపల్లి ఐజాక్, అద్దంకి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్‌కు భారతరత్న ప్రదానం చేయాలి

**మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లాలో ఘనంగా జయంతి వేడుకలు దళిత సంఘాల డిమాండ్**




మల్కాజిగిరి, ఏప్రిల్ 5:దళితుల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానేత బాబు జగ్జీవన్ రామ్ కు భారతరత్న అవార్డు ప్రదానం చేయాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా మల్కాజిగిరి చింతల్ బస్తీలో నిర్వహించిన జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పైజల్ హైమద్, మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ తదితరులు పాల్గొన్నారు. మహనీయుడి చిత్రపటానికి పూలమాలలు వేసి దీపప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కార్పొరేషన్ ఆధ్వర్యంలో వివిధ సంక్షేమ పథకాల కింద అర్హులకు పత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ మహనీయుల జయంతులు కేవలం ఆచారంగా కాకుండా వారి ఆలోచనలు, స్ఫూర్తిని అనుసరించాల్సిన అవసరం ఉందన్నారు. బి.ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ వంటి నాయకులు ఒక వర్గానికి మాత్రమే కాకుండా సమాజం మొత్తానికి సేవలందించిన మహానుభావులని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని విద్యా, ఆర్థికంగా ముందుకు రావాలని సూచించారు.ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలు సమర్థంగా అమలవుతున్నాయని, ఎస్సీఎస్టీ సబ్ ప్లాన్ నిధుల కోసం అవసరమైతే ఉన్నతస్థాయిలో పోరాడతానని తెలిపారు. విద్యార్థులు విదేశీ విద్యా అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. దళితుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై చట్టపరమైన చర్యలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు తిప్పారపు లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ మూడు నాలుగు దశాబ్దాల పాటు ప్రజాసేవలో నిలిచిన బాబు జగ్జీవన్ రామ్‌కు భారతరత్న ఇవ్వడం ద్వారా దేశం గౌరవం చాటుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. జిల్లా స్థాయి కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావడం తప్పనిసరి చేయాలని, లేకపోతే ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. ఇతర నాయకులు మాట్లాడుతూ జిల్లాలో మహనీయుల జయంతి కార్యక్రమాల నిర్వహణలో పారదర్శకత అవసరమని, దళిత సంఘాలతో సంప్రదింపులు జరిపి కమిటీల ద్వారా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. మాదిగ వర్గానికి వివిధ కమిటీలలో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ శ్రీరామ్ ఉపేందర్, సంధిగారి నరసింగరావు, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారులు వినోద్, రవికుమార్, మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్, గ్రంథాలయ చైర్మన్ బంగునూరి శ్రీనివాస్ రెడ్డి, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్, ఆర్టీఏ మెంబర్ భీమిలి జైపాల్ రెడ్డి, డీవీఎంసీ సభ్యులు బిట్ల వెంకటేష్, మాజీ కార్పొరేటర్లు, వివిధ పార్టీ నాయకులు, అధికారులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# యాదవులను ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయి

**నవీన్ యాదవ్ కు మంత్రి పదవి ఇవ్వాలని వక్తల డిమాండ్**

**ఖమ్మం జిల్లా యాదవులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి**

**ఖమ్మం జిల్లా యాదవ కురుమ ప్రజా ప్రతినిధుల సన్మాన సభలో**

ఖమ్మం, నేటి శుభోదయ ::: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యాదవులపై చిన్నచూపు చూస్తున్నాయని, యాదవుల జనాభా 18 శాతం ఉన్నప్పటికీ జనాభాకు తగ్గట్లుగా రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం లేదని, అందుకే రాజకీయాలు వర్గాలకతీతంగా ప్రతి యాదవుడు సంఘటిత శక్తిగా ఉంటే రాబోయే రోజులలో యాదవులకే రాజ్యాధికారం సిద్ధిస్తుందని సన్మాన గ్రహీత జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం రామకృష్ణ






ఫంక్షన్ హాల్ లో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తో పాటు ఖమ్మం జిల్లా ప్రజా ప్రతినిధులు సర్పంచులు ఉప సర్పంచులు మున్సిపల్ కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ లకు అఖిలభారత యాదవ మహాసభ, జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ గ్రామాలలో కులవృత్తి, వ్యవసాయంతోపాటు విద్యకు ప్రాధాన్యత నివ్వాలని, చదువుకున్న వాళ్ళకే రాజకీయ పరిజ్ఞానం ఉంటుందని, విద్యాపరంగా ఎలాంటి సమస్యలు ఉన్నప్పటికీ, ఆర్థిక సహాయం చేస్తానని, అన్ని వర్గాల రాజకీయాలు అయిపోయాయని, రాబోయే తరం రాబోయే రాజకీయ భవిష్యత్తు యాదవులయిదేననిఏ అవకాశం వచ్చినా, ఏ సమస్య వచ్చినా ఐక్యంగా ఉండే సాదించాలని పిలుపునిచ్చారు. వక్తలు మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య యాదవ్ యువజనజిల్లా అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, టిపిసిసి సెంబర్ పుచ్చకాయల వీరభద్రం, గంగదేవుల లోకేష్ యాదవ్, వాగదాని పుల్లారావు మాట్లాడుతూ నవీన్ యాదవ్ కు మంత్రి పదవి ఇవ్వాలని, ఖమ్మం జిల్లా యాదవులకు రాజకీయంగా ప్రాతినిధ్యం కల్పించాలని, రాజకీయాలకు, కొట్లాటలకు ఉద్యమాలకు ప్రాణాలు పోగొట్టుకోవడానికి యాదవుల ను అగ్రకులాలు వాడుకుంటున్నాయని మనమందరం ఐక్యంగా ఉంటే రాజకీయ పదవులు మనకే వస్తాయని, పేర్కొన్నారు.మానిఫెస్టోలో ప్రకటించినట్లుగా గొర్రెల పెంపకం దారులకు రుణాలు మంజూరు చేయాలని, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరులకు 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని, ఖమ్మం గొర్రెల మార్కెట్ యార్డు కొరకు నిధులు మంజూరు చేయాలని, కోకాపేట లోని యాదవ సంఘం భవనాన్ని ప్రారంభించాలని,తదితర వక్తలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర కౌన్సిలర్లు లోడిగ వెంకన్న, దుబాకుల వెంకటేశ్వర్లు, చంద్రకాని రమణ తెల్లబోయిన వెంకటరమణ, మేకల మల్లిఖార్జున రావు,దుబాకుల శ్రీనివాస్, చేతుల నాగేశ్వరావు, మొరిమేకల కోటయ్య, కంబాల ముసలయ్య, ఎడ్ల వేణు వేల్పుల కుమార్, అడ్డగోడా ఐలయ్య, మంద నాగేశ్వరావు,పుట్ట ఉపేందర్, దేగల



ఉపేందర్,అల్లిక అంజయ్య,బుక్కా కృష్ణవేణి, ఎనిక రుక్మిణి, కనక బండి విజయలక్ష్మి, యరగొర్ల హనుమంతరావు, చంద్ర కాని గురుకృష్ణ, వెన్నపూసల సీతారాములు, మొగిలి అప్పారావు,బోళ్ల గంగారావు , కుటుంబరావు, దొంతబోయిన వెంకటేశ్వర్లు,వెన్నవెల్లి వీరయ్య దూళిపాల రాంబాబు, మారుతి ఎట్టయ్య, మల్లెబోయిన శ్రీనివాస్, బోయిన కుమారి,ఏనుగు మహేష్, మాలాది శిరీష, చంద్రకాని రాము,మరియు సర్పంచులు ఉపసర్పంచ్ లు, కౌన్సిలర్లు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ లో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జోన్

**భవన నిర్మాణా పనులకు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డితో కలిసి శంకుస్థాపన.**




రాజేంద్రనగర్,ఏప్రిల్05(నేటి శుభోదయ):రాజేంద్రనగర్ లో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జోన్- భవన నిర్మాణా పనులకు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేసారు.హాజరైన సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అలోక్ ఆరాధే,జస్టిస్ ఎస్.వి. భట్టి,జస్టిస్ ఉజ్జల్ భుయాన్,జస్టిస్ పి.ఎస్.నరసింహ,తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక్రిష్ణా రావు,డీజీపీ శివధర్ రెడ్డి.హై కోర్టు భవన నమూనా ఫోటో ప్రదర్శనను తిలకించిన సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్.భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ..ఇక్కడ రానున్న తెలంగాణ హైకోర్టు సముదాయం దేశంలోనే అత్యుత్తమ హైకోర్టుగా నిలుస్తుందని అన్నారు.కోర్టు గదులు,పరిపాలనా భవనాలు,ఆర్కైవ్స్,నివాస మౌలిక సదుపాయాలు,శిక్షణా సౌకర్యాలు అన్నీ ఒకే ప్రాంగణంలో సమగ్రంగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు.న్యాయవ్యవస్థ ఇక్కడ తన సొంత నిబంధనల ప్రకారం,తన సొంత పరిధిలో పనిచేస్తుంది.మనం సిద్ధాంతం నుండి ఆచరణలోకి మారినప్పుడు సంస్థాగత స్వయం సమృద్ధి ఇలాగే ఉంటుందని ఆయన అన్నారు.ఈ ఆడిటోరియంలో జిల్లా న్యాయవ్యవస్థ కోసం న్యాయ సదస్సు శిక్షణా కార్యక్రమాలు,పౌరుల కోసం న్యాయ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు."నేర్చుకోవడం మానేసిన న్యాయవ్యవస్థ పరిణామం చెందడం కూడా ఆపేస్తుంది.నేను దేశవ్యాప్తంగా దీనిని చూశాను,ఈ సంప్రదాయాన్ని బలంగా,దృఢంగా సమర్థిస్తున్నాను," అని ఆయన



అన్నారు.మూడు అంతస్తులలో రూపొందించిన సెంట్రల్ రికార్డ్ రూమ్ కూడా అంతే ముఖ్యమైనదని ఆయన పేర్కొన్నారు."సంస్థాగత స్మృతి అనేది ఒక విలాసం కాదు.అది న్యాయపరమైన తార్కికతలో స్థిరత్వానికి పునాది.చక్కగా భద్రపరచబడిన,అందుబాటులో ఉన్న పూర్వ తీర్పులు,ఆ తర్వాత వచ్చే ప్రతి తీర్పును బలోపేతం చేస్తాయి.దీనికి తగినంత ప్రాధాన్యత,ప్రాముఖ్యత ఇవ్వడం చూసి నేను సంతోషిస్తున్నాను," అని ఆయన అన్నారు."ఆ చిత్తశుద్ధి, గంభీరత ప్రణాళికలోని మరో అంశంలో కూడా కనిపిస్తున్నాయి.సుస్థిరమైన మౌలిక సదుపాయాలను మొదటి నుంచే డిజైన్‌లో పొందుపరిచారు.తరతరాల న్యాయమూర్తులకు,వ్యాజ్యదారులకు సేవలందించే ప్రాంగణం,అది ఉన్న భూమిని గౌరవించాలి,"అని సీజేఐ అన్నారు.కొత్త భవనం కోసం 100 ఎకరాలు కేటాయించడమే కాకుండా,ఈ ప్రాజెక్టుకు రూ.2,500 కోట్లకు పైగా మంజూరు చేసినందుకు ఆయన తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.రాబోయే 100 ఏళ్ల పాటు సేవలందించేలా రూపొందించబడిన ఈ కొత్త హైకోర్టు ప్రాంగణం రెండేళ్లలో పూర్తవుతుంది. 2024లో శంకుస్థాపన జరిగిన జోన్-× పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేస్తూ,జోన్- ఒక న్యాయస్థానం అంత ముఖ్యమైనదిగా ఉంటుందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..తెలంగాణ గడ్డపై న్యాయ స్ఫూర్తి విరాజిల్లాలని, అన్ని వర్గాల ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే 'న్యాయ దేవాలయం'గా కొత్త హైకోర్టు నిలుస్తుందని అన్నారు.సామాన్య పౌరుడికి కోర్టు చివరి ఆశ్రయమని,అలాంటి పవిత్ర ప్రాంగణాన్ని నిర్మించే అవకాశం తమ ప్రభుత్వానికి దక్కడం చరిత్రాత్మకమని అభిప్రాయపడ్డారు.రాబోయే వంద ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థల మధ్య పరస్పర గౌరవమే లక్ష్యంగా ఈ భారీ నిర్మాణాన్ని చేపట్టినట్లు ప్రకటించారు.తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తీసుకున్న కీలక నిర్ణయాల్లో భాగంగా 100 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు తెలిపారు.ఇప్పటికే జోన్-× పనులు శరవేగంగా సాగుతున్నాయని,ఆదివారం శంకుస్థాపన చేసిన జోన్-×× నివాస సముదాయాలను కూడా డిసెంబర్ 2027 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు.దేశంలోనే అత్యంత ఆధునిక ప్రమాణాలతో రూపుదిద్దుకుంటున్న ఈ సముదాయం తోపాటు రాష్ట్రవ్యాప్తంగా మరో 49 కోర్టుల నిర్మాణ పనులు కూడా కొనసాగుతున్నాయని వెల్లడించారు.న్యాయవ్యవస్థ ఇచ్చే తీర్పులకే కాకుండా వారి అమూల్యమైన అభిప్రాయాలకు కూడా తమ ప్రభుత్వం అత్యున్నత విలువ ఇస్తుందని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు.హైదరాబాద్ నగర కీర్తి కిరీటంలో మరో మణిహారంగా నిలిచే ఈ అద్భుత కట్టడం,భవిష్యత్ తరాలకు న్యాయ విజ్ఞాన కేంద్రంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కేవలం భవనాల నిర్మాణం మాత్రమే కాకుండా,ప్రజలందరికీ త్వరితగతిన న్యాయం అందించే స్ఫూర్తిని బలోపేతం చేయడమే తమ ప్రధాన ఉద్దేశమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ సెక్రెటరీ వికాస్ రాజ్,జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ జి కర్ణన్,జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి,ఆర్డీవో రాజేంద్రనగర్ వెంకట్ రెడ్డి,తహసిల్దార్ రాములు,న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 19న హిందూ సమ్మేళనం బుద్వేల్ గ్రామంలో జరుగును

### ప్రతి ఒక్క హిందూ బంధువులు తప్పకుండా హాజరుకండి:అధ్యక్షులు భాశెట్టి కుమార్



రాజేంద్రనగర్,ఏప్రిల్ 5(నేటి శుభోదయ):దుష్టశక్తులను మన దరి చేరకుండా హిందూ బంధువులను కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరు సంఘటితమైతేనే విజయం తధ్యమవుతుందని హిందూ సమ్మేళన బుద్వేల్ గ్రామ అధ్యక్షులు భాశెట్టి కుమార్ తెలిపారు.ఆదివారం హిందూ సమ్మేళనం బుద్వేల్ గ్రామం,రాజేంద్రనగర్ మండలం,రంగారెడ్డి జిల్లా చిరునామాలు ఈనెల ఏప్రిల్ 19న హిందూ సమ్మేళనం జరుగుతుంది.కాబట్టి ప్రతి ఒక్క హిందు కుటుంబ సభ్యులందరూ తప్పకుండా హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..హిందువుల ఐక్యమత్యంతో కుల,ప్రాంత,రాజకీయపార్టీలకు అతీతంగా హిందువులలో మన సనాతన ధర్మం పట్ల,సంస్కృతి పట్ల,మన దేశ భక్తి పట్ల,హిందువులలో చైతన్య పరిచే విధంగా హిందూ సమ్మేళననికి విచ్చేసి అమూల్యమైన సందేశాన్ని తిలకించాలన్నారు.హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఏర్పాటు చేసుకోవడం జరిగింది.అందులో అధ్యక్షులు భాశెట్టి కుమార్,ప్రధాన కార్యదర్శి కుక్కునూరి శ్రీనివాస్ గౌడ్ ల సమక్షంలో ఉపాధ్యక్షులుగా,కార్యదర్శులుగా,సభ్యులుగా ఉప సమితిలుగా మహిళా సమితి,సంస్కృతిక ఆటలు సమితి,నిధి సేకరణ సమితి,స్వాగత సమితి,ప్రచార సమితి,మీడియా సమితి,స్వచ్ఛంద సేవకుల సమితిలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ హిందూ సమ్మేళనం నిర్వహించే తేదీ19 ఏప్రిల్ ఆదివారం స్థలం శ్రీ శివాంజనేయ దేవాలయం ప్రాంగణం బుద్వేల్ గ్రామం సమయం:సాయంత్రం గం.5-30ని.ల నుండి రాత్రి 9 గంటల వరకు కార్యక్రమాలు జరపాలని నిర్ణయించడం జరిగిందన్నారు.

## మహారాష్ట్రను కుదిపేస్తున్న 'కెప్టెన్ బాబా'

### వందల కోట్ల ఆస్తులు, 150 మంది బాధితులు..



మహారాష్ట్ర, నేటి శుభోదయ ::: మహారాష్ట్రలో 'కెప్టెన్ బాబా'గా పేరొందిన దొంగస్వామి అశోక్ కారత్ అకృత్యాలు తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. జ్యోతిష్యం, పూజల పేరుతో మహిళలపై లైంగిక దాడులకు పాల్పడటం, భక్తులను మోసగించి వందల కోట్లు కూడబెట్టడం వంటి తీవ్ర ఆరోపణలతో అరెస్టయిన అతడిని, నాసిక్ కోర్టు ఏప్రిల్ 14 వరకు జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపింది. కుటుంబ సమస్యలతో తన వద్దకు వచ్చే మహిళలకు తీర్థం పేరుతో మత్తుమందు ఇచ్చి, వారు స్పృహ కోల్పోయాక అత్యాచారం చేసేవాడని బాధితులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా, పనికిరాని చింతగింజలను మంత్రించిన రాళ్లుగా నమ్మించి కిలోకు లక్ష రూపాయలకు, సాధారణ తేనెను పవిత్రమైనదిగా చెప్పి కిలోకు రూ.9 లక్షలకు విక్రయించేవాడు. భక్తులను నమ్మించేందుకు 20 అడుగుల రిమోట్ కంట్రోల్ పామును కూడా ఉపయోగించినట్లు దర్యాప్తులో తేలింది.ఈ కేసు తీవ్రత దృష్ట్యా మహారాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. ఇప్పటివరకు అశోక్ కారత్‌పై 8 అత్యాచారం కేసులు, 2 మోసం కేసులు సహా మొత్తం 10 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి.

## మోమిన్‌పేట్‌లో బాబు జగజీవన్ రామ్ 119వ జయంతి ఘనంగా నిర్వహణ

### . పాల్గొన్న వై సురేందర్ కోస్గీ సురేందర్



వికారాబాద్ 05ఏప్రిల్ నేటి శుభోదయ :భారత స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రముఖ రాజకీయ నాయకుడు మరియు మూడు దశాబ్దాలకు పైగా కేంద్ర కేబినెట్‌లో వివిధ శాఖలతో మంత్రిగా సేవలందించి భారత చరిత్రలో అత్యధిక కాలం కేంద్ర కేబినెట్ మంత్రిగా నిలిచిన జగజీవన్ రామ్ గారి 119వ జయంతిని మోమిన్‌పేట్ మండల కేంద్రంలో నాయకులు, ప్రజలు కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, దేశ నిర్మాణంలో ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి, మోమిన్‌పేట్ మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు ఎన్కేపల్లి సర్పంచ్ కోస్గి సురేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుభాష్ గౌడ్,



సైదుల్లాపూర్ గ్రామ సీనియర్ నాయకులు జైపాల్, ఎంఐఎం మండల అధ్యక్షులు మేరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రకాంత్, జై భీమ్ యూత్ అధ్యక్షులు నర్సింలు, సురేష్, మోమిన్‌పేట్ గ్రామ వార్డ్ సభ్యులు, ఎన్కేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు డి నర్సింలు, రాజ్ కుమార్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.నాయకులు మాట్లాడుతూ జగజీవన్ రామ్ గారి సేవలు దేశానికి మార్గదర్శకమని, సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం దేశభక్తి మరియు సామాజిక సమానత్వం పట్ల అవగాహన పెంచేలా స్ఫూర్తిదాయకంగా సాగింది.

## మార్పు కోసం ఓటు, కాంగ్రెస్‌తోనే భవిష్యత్తు

### - తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



కేరళం, నేటి శుభోదయ ::: కేరళంలో యూడిఎఫ్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల మాదిరిగానే ప్రజలకు ఇచ్చే ప్రతి హామీని కచ్చితంగా అమలు చేస్తామని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార , పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.మావేలిక్కర అసెంబ్లీ నియోజకవర్గంలో యూడిఎఫ్ అభ్యర్థి ముతర రాజ్‌కు మద్దతుగా ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆరు గ్యారెంటీలను పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుందని తెలిపారు. అదే విధంగా కేరళంలోకూడా యూడిఎఫ్ ప్రభుత్వం ఏర్పడితే ఐదు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేస్తామని హామీ ఇచ్చారు.కేరళంలో గత పది సంవత్సరాలుగా కొనసాగుతున్న ఎల్‌డిఎఫ్ పాలన ప్రజలను నిరాశపరిచిందని విమర్శించారు. అభివృద్ధి, ఉపాధి అవకాశాలు, పెట్టుబడుల ఆకర్షణ వంటి కీలక రంగాల్లో ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. "కేరళం ప్రజలు ఈసారి స్పష్టమైన మార్పు కోరు కుంటున్నారు. పది సంవత్సరాల అసమర్థ పాలనకు ముగింపు పలికి, అభివృద్ధి, పారదర్శక పాలన కోసం యూడిఎఫ్‌కు అధికారం అప్పగించాలి" అని మంత్రి పిలుపునిచ్చారు.దేశవ్యాప్తంగా విభజన రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య విభేదాలు పెంచే బీజేపీకి కేరళంలో స్థానం లేదని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజలకు నిజమైన ప్రత్యామ్నాయం యూడిఎఫ్ మాత్రమేనని స్పష్టం చేశారు."ఇది సాధారణ ఎన్నిక కాదు, కేరళం భవిష్యత్తును నిర్ణయించే ఎన్నిక. ప్రజలు సరైన నిర్ణయం తీసుకుని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వాన్ని గద్దె దించి, యూడిఎఫ్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారు" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. మంత్రి పొంగులేటి ప్రచారానికి ప్రతిచోట ప్రజల నుంచి మంచి స్పందన లభించింది.

# మార్కెట్లోకి 5 కేజీల గ్యాస్ సిలిండర్

హైదరాబాద్, నేటి శుభోదయ ::: గ్యాస్ సిలిండర్ అంటే ఇప్పటివరకు 14.2 కిలోల ఇంట్లో వాడే సిలిండర్, హోటల్స్, రెస్టారెంట్ల లాంటి వ్యాపారాలకు వాడే 19 కిలోల సిలిండర్ గురించి మనందరికీ తెలుసు. అయితే ఇప్పుడు 5 కిలోల సిలిండర్లు కూడా అందుబాటులోకి వచ్చేశాయి. ఈ మేరకు అన్ని గ్యాస్ కంపెనీలు 5 కేజీల సిలిండర్‌ను ప్రవేశపెట్టాయి. ఇటీవల గ్యాస్ సరఫరాలో అంతరాయం కలిగిన క్రమంలో కంపెనీలు ఈ నిర్ణయం తీసుకున్నాయి. ఇండేన్, భారత్ గ్యాస్, హెచ్ పీ గ్యాస్ కంపెనీలన్నీ ఈ చిన్న సిలిండర్లను మార్కెట్లోకి తెచ్చాయి. అద్దె ఇళ్లల్లో ఉంటున్న విద్యార్థులు, ఉద్యోగులు, వలస కార్మికులకు ఎంతో ఉపయోగపడుతుంది. దీని వివరాలు ఏంటో ఇప్పుడు చూద్దాం.

### - అడ్రస్ అవసరం లేదు

ఇప్పటివరకు గ్యాస్ కనెక్షన్ తీసుకోవాలంటే అడ్రస్ ప్రూఫ్ అవసరమయ్యేది. అలాగే అప్లికేషన్ ఫారంలు పూర్తి చేయాల్సి





వచ్చేది. అయితే 5 కిలోల గ్యాస్ సిలిండర్ తీసుకోవాలంటే ఎలాంటి అడ్రస్ ప్రూఫ్ సమర్పించాల్సిన అవసరమే లేదు. కేవలం ఏదైనా గుర్తింపు కార్డు చూపిస్తే సరిపోతుంది. మీ సమీపంలోని ఏ గ్యాస్ ఏజెన్సీకి వెళ్లి అయినా అప్పటికప్పుడు దీనిని తీసుకుని వెళ్లవచ్చు. గ్యాస్ సిలిండర్ రీఫిల్లింగ్‌కు ముందే బుక్ చేసుకుంటే ఇంటికి రావడానికి సమయం పడుతుంది. అదే ఈ చిన్న సిలిండర్‌ను మీ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయానికి లేదా సమీపంలోని దుకాణాల్లో సులువుగా రీఫిల్లింగ్ చేసుకోవచ్చు.

### - తక్కువ ధరకే

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఛోటు పేరుతో 5 కేజీల సిలిండర్ లాంచ్ చేసింది. పెట్రోల్ పంపుల్, కిరాణా దుకాణాలు, సూపర్ మార్కెట్లు, ఇండేన్ పంపిణీదారుల వద్ద దీనిని కొనుగోలు చేయవచ్చు. ఏ నగరంలో అయినా దీనిని వినియోగించుకోవచ్చు. ఇక భారత్ గ్యాస్ మినీ సిలిండర్ అయితే మీ ఇంటి వద్దకే వచ్చేస్తుంది. 1800224344 నెంబర్‌కు కాల్ చేస్తే రెండు గంటల్లోనే మీ ఇంటికి డెలివరీ చేస్తారు . అయితే రూ.25 డెలివరీ ఛార్జీ కట్టాల్సి ఉంటుంది. ఇక హెచ్ పీ గ్యాస్ అప్పు పేరుతో 5 కేజీ ల సిలిండర్ ప్రవేశపెట్టింది. పెట్రోల్ బంక్‌లు, విక్రయ కేంద్రాలు, కిరాణా దుకాణాల్లో దీనిని పొందవచ్చు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో ఘనంగా నివాళులర్పించిన తోకల శ్రీనివాస్ రెడ్డి



రాజేంద్రనగర్,ఏప్రిల్ 5(నేటి శుభోదయ):దళిత బహుజనుల కోసం అనేక పోరాటాలు చేసి సమాన హక్కులు కల్పించడంలో బాబు జగ్జీవన్ రామ్ కీలక భూమిక పోషించారని బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఆదివారం మైలర్ దేవ్ పల్లి డివిజన్ అరాంఘర్ చౌరస్తా,బుద్వేల్ చౌరస్తాలలో స్వతంత్ర్య సమరయోధుడిగా,సంఘసంస్కర్తగా తన పరిపాలన దక్షతతో అఖండ భారత వానికి విశేష సేవలు అందించిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..బాబు జగ్జీవన్ రామ్ భారతదేశానికి విశేష సేవలు అందించారని కొనియాడారు.ఆ మహానుభావుడి పరిశుద్ధాంతాలను ఆషాలని ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ,డివిజన్లోని ముఖ్య నాయకులు కార్యకర్తలు బాబు జగ్జీవన్ రామ్ కమిటీ సభ్యులు,కార్యకర్తలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## యోగ శిక్షణ శిబిరాన్ని విజయవంతం చేయండి

### : దామా స్వరూప



బోనకల్, నేటి శుభోదయ ::: సత్య సాయి ధ్యానమండలి ఖమ్మం శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 19వ తేదీన ఎంబి గార్డెన్స్ లో బిక్షమయ్య గురూజీ చే సంపూర్ణ ఆరోగ్యం కోసం ఒకరోజు అంతర్ముఖ ఆనంద యోగ శిక్షణ శిబిరం నిర్వహించబడుతుందని ఈ శిబిరాన్ని విజయవంతం చేయవలసిందిగా నిర్వాహకులు కోరారు. సత్యసాయి ధ్యాన మండలి సభ్యులు సన్నాహక సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు ఈ సందర్భంగా ధ్యాన మండలి సభ్యురాలు దామా స్వరూపకి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా నియమించిన సందర్భంగా ఘనంగా సన్మానించారు. ధ్యాన మండలి సభ్యులు మాట్లాడుతూ భవిష్యత్తులో ఇంకా ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## వికారాబాద్‌లో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

### పాల్గొన్న గడ్డం ప్రసాద్ కుమార్

### కలెక్టర్ దీపక్ కుమార్ ఎస్ పి స్నేహా మెహ్రా గడ్డం అనన్య




వికారాబాద్ పట్టణంలోని బీజేఆర్ చౌరస్తాలో స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ గారి 118వ జయంతి ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, ఎస్పీ స్నేహ మెహ్రా, అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య, వైస్ చైర్మన్ అర్థ సుధాకర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ చేపల శ్రీనివాస్ ముదిరాజ్ తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.సభలో ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ బాబూజీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, సమానత్వం మరియు సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాలకు సమాన సంక్షేమం అందిస్తోందని తెలిపారు.

## తలకొండపల్లి లో చలివేంద్రం ప్రారంభోత్సవంలో ఉప్పల వెంకటేష్

### ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ & మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మండల మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్

### -సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు కటికల శేఖర్ యాదవ్



నేటిశుభోదయ: తలకొండపల్లి సంగారెడ్డి జిల్లా తలకొండపల్లి సర్పంచ్ మరియు సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు కటికల శేఖర్ యాదవ్ తలకొండపల్లి మండల కేంద్రంలోని పోచమ్మ గుడి బస్టాండ్ దగ్గర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి చలివేంద్రశీ కేంద్రంని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ముఖ్య అతిథులుగా విచ్చేసి చలివేంద్ర కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తలకొండపల్లి మండల మాజీ ప్రజా ప్రతినిధులు ప్రస్తుత ప్రజా ప్రతినిధులు వార్డు సభ్యులు బి ఆర్ ఎస్ ముఖ్య నాయకులు మరియు గ్రామ పెద్దలు మరియు తదితరులు పాల్గొనడం జరిగింది

## జే.ఏ.సీ తలకొండపల్లి నూతన అధ్యక్షులుగా చంద్రయ్య

### -అణగారిన కులాలకు రాజ్యాధికారం అందేలా చేయాలి

### బీసీ,ఎస్సీ,ఎస్టీ,జేఏసీ తలకొండపల్లి మండల అధ్యక్షునిగా సౌడమోని చంద్రయ్య (అంతారం మాజీ సర్పంచ్)ని ఏకగ్రీవంగా ఎన్నిక



నేటిశుభోదయ: తలకొండపల్లి( ఏప్రిల్ 5):రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తలకొండపల్లి మండల బీసీ,ఎస్సీ,ఎస్టీ,జేఏసీ కమిటీ వెల్జాల్ గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. బీసీ,ఎస్సీ,ఎస్టీ,జేఏసీ తలకొండపల్లి మండల అధ్యక్షునిగా సౌడమోని చంద్రయ్య (అంతారం మాజీ సర్పంచ్)ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఉపాధ్యక్షులు తిరుమణి రాఘవేందర్ గౌడ్,బైరపాక భీమయ్య,సౌడమోని వెంకటయ్య,ఆంజనేయులు,ప్రధాన కార్యదర్శులు గుళ్ల శేఖర్,శానమోని తిరుపతయ్య,కార్యదర్శులు,సి హెచ్ రాము జీ,రవి తలకొండపల్లి మండల బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ కమిటీని రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రజినీకాంత్ యాదవ్ ఉపాధ్యక్షులు లాలయ్య ముదిరాజ్ జిల్లా కమిటీ,సభ్యులు,వంకేశ్వరం,రమేష్ ,మల్లేష్,వస్తువుల శేఖర్,జి,మహేష్,టి,జాంగిర్,ఆధ్వర్యంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ ఈ సందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ బీసీ,ఎస్సీ,ఎస్టీ,జేఏసీ మండల అధ్యక్షునిగా సౌడమని చంద్రయ్య మండలంలోని బీసీ,ఎస్సీ,ఎస్టీ,జేఏసీ ఆధ్వర్యంలో అణగారిన కులాలకు రాజ్యాధికారం అందేలా రిజర్వేషన్ అమలయ్యే విధంగా హక్కులకు భంగం కలిగిన వారిపై అన్యాయంగా అక్రమాలు జరిగిన వారికి అన్యాయం జరిగిన బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ తరపున వారికి న్యాయం జరిగే వరకూ



పోరాడుతామని నూతన మండల అధ్యక్షునిగా ఎన్నికైన సడమోని చంద్రయ్య తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆయిల్ శ్రీశైలం గౌడ్,నాయకులు బాలస్వామి,షఫీ,రవి గౌడ్,రవి యాదవ్,యువకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి


### - పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి శ్రీరామ్

### - హైదరాబాద్‌లో తాళ్లూరి శ్రీరామ్ ను కలిసిన అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్



హైదరాబాద్, బాపట్ల, నేటి శుభోదయ ::: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త పునరంకితం కావాలని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి శ్రీరామ్ పిలుపునిచ్చారు. ఆదివారం హైదరాబాద్‌లో ఆయనను అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా నియోజకవర్గంలో పార్టీ బలోపేతంపై వారు సుదీర్ఘంగా చర్చించారు.జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి శ్రీరామ్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా జనసేన పార్టీ పట్ల ప్రజల్లో విపరీతమైన ఆదరణ పెరుగుతోంది. ఈ తరుణంలో నియోజకవర్గాల వారీగా, జిల్లాల వారీగా కమిటీలను సమన్వయం చేసుకుంటూ పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలి. ముఖ్యంగా బాపట్ల జిల్లాలో పార్టీ కార్యక్రమాలను ముమ్మరం చేయాలి. జనసేనాని ఆశయాలను ప్రతి ఇంటికీ చేరవేసేలా బాపట్ల నియోజకవర్గ నాయకత్వం చురుకైన పాత్ర పోషించాలి. ప్రతి ఒక్కరూ విభేదాలు పక్కన పెట్టి పార్టీ గెలుపు కోసం నిరంతరం శ్రమించాలి" అని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా, జనసేన నాయకులు విన్నకోట సురేష్ మాట్లాడుతూ, పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా బాపట్ల నియోజకవర్గంలో జనసేన పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతాం. తాళ్లూరి శ్రీరామ్ సూచనల మేరకు మండల గ్రామ స్థాయిలో పార్టీ క్యాడర్‌ను ఏకోన్ముఖం చేస్తాం. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ, అఖండ ఫౌండేషన్ ద్వారా కూడా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పార్టీ పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతాం. బాపట్లలో జనసేన జెండాను రెపరెపలాడించడమే మా తక్షణ కర్తవ్యం" అని ధీమా వ్యక్తం చేశారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్ళాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



రాజేంద్రనగర్,ఏప్రిల్ 05(నేటి శుభోదయ):డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్ళాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు.ఆదివారం హైదరాబాద్లోని నాంపల్లిలో జరిగిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలకు హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..సమాజంలోని అసమానతలు, దురాచారాలు,అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని కొనియాడారు.స్వతంత్ర భారతదేశ తొలి దశలో కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా పని



చేశారని,తదనంతరం రాజకీయాలలో ఎదుగుతూ కేంద్ర వ్యవసాయ,రక్షణ శాఖల మంత్రిగా సేవలందించి,ఉప ప్రధానమంత్రిగా దేశానికి కీలక సేవలు అందించారని తెలిపారు.దాదాపు ఐదు దశాబ్దాలపాటు ప్రజల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేసిన గొప్ప నాయకుడిగా ఆయనను స్మరించారు.బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ దళిత వర్గాలకు రిజర్వేషన్ల అమలులో కీలక పాత్ర పోషించారని తెలిపారు.కార్మిక,వ్యవసాయ,రక్షణ మంత్రిగా,ఉప ప్రధానమంత్రిగా దేశానికి విశేష సేవలు అందించిన మహనీయుడని కొనియాడారు.ఆయన ఆశయాల సాధన కొరకు మనం అందరం కలిసి పని చేయవలసిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రామరావు,దళిత సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ గారి ఆశయ సాధనకై కృషి చేద్దాం

: ఏఏంసి చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్



వికారాబాద్ 05ఏప్రిల్ నేటి శుభోదయ :వికారాబాద్ పట్టణంలో భారత మాజీ ఉప ప్రధాన మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు డా. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. మహనీయులు ఉత్సవ కమిటీ మరియు సామాజిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై బాబూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ శాసనసభ సభాపతి మరియు వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్, వికారాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం అనన్య, మున్సిపల్ వైస్ చైర్మన్ అర్ద సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే ఏఏంసి వైస్ చైర్మన్ మల్లేశం, మున్సిపల్ కౌన్సిలర్లు,ఏఏంసి డైరెక్టర్లు, దళిత సంఘాల ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు బాబు జగ్జీవన్ రామ్ దేశ రాజకీయాల్లో అత్యంత కీలక పాత్ర పోషించిన మహానుభావుడని తెలిపారు. కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో పలు కీలక మంత్రిత్వ శాఖలను నిర్వహిస్తూ, ముఖ్యంగా వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో రైతులకు మేలు చేసే అనేక సంస్కరణలను అమలు చేశారని గుర్తుచేశారు. నూతన వ్యవసాయ పద్ధతులు ప్రోత్సహిస్తూ దేశ వ్యవసాయాభివృద్ధికి బలమైన పునాది వేశారు అని పేర్కొన్నారు. అంటరానితన నిర్మూలన కోసం చిన్ననాటి నుంచే పోరాటం చేసిన మహానేతగా బాబూజీ చరిత్రలో నిలిచిపోయారని, సమానత్వం మరియు సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజ అభ్యున్నతికి కృషి చేయడం మనందరి బాధ్యత అని పిలుపునిచ్చారు.

## శబల భోజనాలకు పూర్తి సహకారం అందిస్తాం


: గంటా శ్రీనివాసరావు

- అయిదు ఎకరాల భూమికి సహకారం అందిస్తా

- గంటా శ్రీనివాసరావు, భీమునిపట్నం, శాసనసభ్యులు



భీమునిపట్నం, నేటి శుభోదయ ::: శబల భోజనాలకు పూర్తి సహకారం అందిస్తాం అని భీమునిపట్నం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం ఉదయం సింహాచలం దేవస్థానానికి చెందిన గోశాల వద్ద సేవ్ సంస్థ విజయరామ్, సంకల్ప కళా గ్రామం వ్యవస్థాపకులు ఆకుల చలపతిరావు, తులసి నేచురల్స్ సత్యనారాయణ ల నేతృత్వంలో అయిదవ రోజు శబల భోజనాల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ



నిరంతరం శబల భోజనాల నిర్వహణ కోసం విజయరామ్ అడిగిన అయిదు ఎకరాల భూమికి సహకారం అందిస్తా అని హామీ ఇచ్చారు. ప్రకృతి ఆధారంగా పండించిన పంటలతోనే భవిష్యత్తు తరాలకు మేలు జరుగుతుంది అన్నారు. పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ మాట్లాడుతూ ప్రకృతి ఆధారంగా పండించి పండించిన పంటలే తాను ఆహారం గా భుజించడం జరుగుతుంది అన్నారు. తాను పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మల్లిఖార్జునరావు జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమం ప్రారంభం చేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ప్లాస్టిక్, ఫ్లెక్సీలు లేకుండా నిర్వహించిన ఈ శబల భోజనాల పండుగ కన్నుల పండువగా ఉంది అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ ప్రకృతి ఆధారంగా జీవించే మనమంతా ప్రకృతి వనరుల పరిరక్షణ కోసం కృషి అన్నారు. శబల భోజనాలకు జాతీయ స్థాయిలో ప్రచారం, కృషి అవసరం అని, తనవంతు సహకారం అందిస్తామని చెప్పారు. సిపిఐ జాతీయ నాయకులు జెవి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ప్రకృతి వనరుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. మన తినే ఆహారం ఆరోగ్యకరమైనది కావాలని కోరారు. ఇందుకు కృషి చేస్తున్న వారందరికీ ఆయన అభినందించారు. విజయరాం మాట్లాడుతూ ప్రతి నెలా 25 మంది గర్భవతులకు కులాకార్ బియ్యం పంపిణీ చేస్తామన్నారు. ఆ బియ్యం సంకల్ప కళా గ్రామం ద్వారా అందజేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మల్లిఖార్జునరావు, విశాఖపట్నం జిల్లా అటవీ శాఖ అధికారి రవీంద్ర ధామా, కాకినాడ జిల్లా అటవీశాఖ అధికారి రామచంద్ర రావు, జి విఎంసి అడిషనల్ కమిషనర్ నల్లనయ్య, వృక్ష మిత్ర అవార్డు గ్రహీత మందపాటి రామరాజు, దేవస్థానం ఇఓ. జె. వెంకటరావు, తిరుపతి నుంచి వచ్చిన వంశీప్రియ, డాక్టర్ సుశీల మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జర్నలిస్ట్ ఫ్రంట్ అధ్యక్షులు ఎం ఆర్ ఎన్ వర్మ, మేంగొమేన్ అప్పాజీ, గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం అధ్యక్షులు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ, కోకో అండ్ కేన్ రాజశేఖర్, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం తదితరులు పాల్గొన్నారు.



## అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహానీయుడు బాబు జగ్జీవన్ రామ్

డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ 05ఏప్రిల్ నేటి శుభోదయ :బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వికారాబాద్ పట్టణంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఆలంపల్లి నుంచి బీజేఆర్ చౌరస్తా వరకు జరిగిన ర్యాలీలో వికారాబాద్ జిల్లా బీజేఆర్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పాల్గొన్నారు. అనంతరం బీజేఆర్ చౌరస్తాలో ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ మెతుకు ఆనంద్, స్వాతంత్ర్య సమరయోధుడిగా, గొప్ప సంఘ సంస్కర్తగా మరియు పరిపాలనా దక్షత కలిగిన నాయకుడిగా బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి దేశ రాజకీయ చరిత్రలో చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఆంజనేయులు గౌడ్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 5 :క్రీడలు ప్రతినిత్యం ఆడడంవల్ల శారీరక దృఢత్వంతోపాటు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఆంజనేయులు గౌడ్ అన్నారు. మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించిన కొత్తూరు మండలంలో మండల్ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ నేటితో ముగిసింది. గెలుపొందిన క్రీడాకారులకు సొంత నిధులతో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఆంజనేయులు గౌడ్ విన్నర్ కప్,ప్రైజ్ మనీ 15,000/- రన్నర్ ప్రైజ్ మనీ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఎర్రవెల్లి నవీన్ చారి 10,000/- వేల రూపాయలతో పాటు షీల్డ్ లను మాజీ ఎంపీపీ వేణుగోపాల్ గౌడ్ చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని పేర్కొన్నారు. ఆటల్లో గెలుపోటలములు పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందూరి శ్రీకాంత్,విక్రమ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం నగరంలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

: సిపిఐ నేత మహమ్మద్ సలాం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక లెనిన్ నగర్ లో ఇంటింటి సిపిఐ కార్యక్రమం లో భాగంగా ఆ ప్రాంత ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా, లేవా ప్రభుత్వ ఇచ్చిన హామీల్లో ఏ హామీ కూడా నెరవేర్చలేదని చెప్పి ప్రజలు వాపోయారు. మంచినీరు, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అధ్వాన్నంగా ఉందని ఎవరికి చెప్పినా పట్టించుకునే వారు



లేరని వాపోయారు. ఈ సందర్భంగా సలాం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏ పథకం కూడా అమలు కాలేదని కేవలం నామమాత్రంగా ప్రచారం కోసం హడావుడి చేసి చేతులు దులుపు కున్నారని ప్రజలకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా ఖమ్మం నగరంలో పలు ప్రాంతాల్లో ఉన్న ఉన్న సమస్యలను పట్టించుకునే వారు లేరని వెంటనే సమస్యలను పట్టించుకోవాలని చెప్పి విజ్ఞప్తి చేశారు. నిరంతరం ప్రజల కోసం సిపిఐ అండగా ఉంటుందని, రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో సిపిఐ కి ఓటేసి ప్రజలు గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, టూ టౌన్ ఏరియా కార్యదర్శి యానాలి సాంబశివరెడ్డి, నాయకులు ఎస్కే సైదా, ఎస్కే చానా, చారి, ఎస్కే మస్తాన్, సిహెచ్ దుర్గానాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటమి ఎరుగని నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

భారత దేశ గొప్ప నేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గొప్ప ఫైటర్

షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 05: భారత దేశ మాజీ ఉప ప్రధాన మంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి పునస్కరించుకొని షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ నేత జాంగారి రవి ఆధ్వర్యంలో బ్లాక్ ఆఫీస్ ముందు వున్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విర్ల పల్లి శంకర్ మాట్లాడుతూ భారత దేశ ఉప ప్రధాన మంత్రి 50 ఏళ్ళ రాజకీయ జీవితంలో దాదాపు 40 సంత్సరాలు పార్లమెంట్ సభ్యులుగా, కార్మిక, రక్షణ వ్యవసాయ శాఖల మంత్రిగా పనిచేసి దళిత బహుజనుల అభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప దళిత నేత, గొప్ప పరిపాలనాధ్యక్షుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారు అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రైటర్ అయితే, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఒక ఫైటర్, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ హక్కుల కోసం పోరాటంచేసి హక్కులను తీసుకవస్తె వాటిని అమలు అయ్యే విధంగా పార్లమెంట్లో మంత్రిగా ఉండి, ఆ చట్టం అమలు చేసిన ఘనత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారికి దక్కుతుంది అని అన్నారు. దేశానికి సుధీర్ఘ కాలం సేవలు అందించిన గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని ,రాజకీయ నిర్మాణంలో బాగాస్వామి, రిజర్వేషన్ ప్రక్రియ లో ప్రధాన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఆర్థికంగా మన దేశం ముందుకు వెళ్ళాడానికి దేశ పరిపాలన రంగంల్లో ఎన్నో సేవలు చేశారు అని తెలిపారు,చైనా, పాకిసస్తాన్ యుద్ధం లో రక్షణ శాఖ మంత్రి గా కీలక పాత్ర పోషించారు అని అన్నారు , భారత దేశ ప్రముఖులలో అత్యున్నత స్థాయిలో మొదటి వరుసలో నిలుస్తారు జగ్జీవన్ రామ్ అని అన్నారు



షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు మాట్లాడుతూ..

భారత మాజీ ఉపప్రదాని గా,ఈ దేశంలో 40 ఏండ్ల సుదీర్ఘ పార్ల మెంటరియన్ బాబు జగ్జీవన్ రామ్ అని తెలిపారు ఈ దేశ తొలి కార్మిక శాఖ మంత్రి భారత్ పాక్ యుద్ధ సమయంలో రక్షణ శాఖ మంత్రి దేశానికి విజయం సాధించిన గొప్ప దేశ భక్తుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు ,ఆహార కోరత సమయంలో వ్యవసాయ శాఖ మంత్రి గా వున్నప్పుడు ఫుడ్ ఇండియా కార్పొరేషన్ స్థాపించి దేశ ప్రజలకు ఆహారభద్రత కల్పించిన మహనీయుడు ,దళితులలో అత్యున్నత స్థానాలను అధిరోహించిన గొప్ప నేత బాబు జగజీవన్ రామ్ అని మాజీ ఎమ్మెల్యే అన్నారు


### దళిత నాయకుడు జాంగారి రవి మాట్లాడుతూ

భారత దేశ ఉప ప్రధాన మంత్రి 50 ఏళ్ళ రాజకీయ జీవితంలో దాదాపు 40 సంత్సరాలు పార్లమెంట్ సభ్యులుగా, కార్మిక, రక్షణ వ్యవసాయ శాఖల మంత్రిగా పనిచేసి దళిత బహజనుల అభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప దళిత నేత, గొప్ప పరిపాలనాధ్యక్షుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారు అని జాంగారి రవి అన్నారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వాం, వైస్ చైర్మన్ అందే మోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్,కాంగ్రెస్ పార్టీ నేతలు రఘు నాయక్, కృష్ణ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ వెంకట్ రాంరెడ్డి,జకారం చంద్ర శేఖర్, కేకే కృష్ణ, దామోదర్ రెడ్డి, బాధేపల్లి సిద్దార్థ, జాంగారి రవి, జేఏసీ నేత,మార్కెట్ కమిటీ డైరెక్టర్ త్రిప్పి శెట్టి కర్ణకర్, నేతలు పురుషోత్తం రెడ్డి, కొమ్ము కృష్ణ, కౌన్సిలర్స్ పెంటయ్య, దిలీప్ కుమార్,ముబరక్ , మల్లేష్ గౌడ్, సీతారాం, టీడీపీ నేత గంధం ఆనంద్, భాస్కర్ రెడ్డి, సర్పంచులు ఎంసి రాజు, నాగిల్ల వెంకటేష్, శివకుమార్ యాదవ్,జేఏసీ నేతలు ఎం జనార్ధన్, నర్సింహులు, దళిత ఉద్యగ సంఘాల నేతలు ఎర్ర నర్సింహులు, భేరి లింగం, టి ఎంఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపగా జంగయ్య, చినొల్ల అనంతయ్య, గొర్ల రాము,ఎర్ర నర్సింహులు, ఎర్ర లక్ష్మ య్య, బుచ్చన్న, అర్జున్ కుమార్,జంగయ్య, శివ రాములు, పెద్దముల్ ఎంఆర్వో భేరి వెంకటేష్ ప్రసాద్, రిటైర్ తహశీల్దార్ జగదీశ్వర్,నేతలు టీజీ శ్రీనివాస్, కత్తి చంద్రశేఖర్ అప్పా, మేకల వెంకటేష్, దొడ్డి రవి, సిందం విటలయ్య, రాములు, శ్రీను నాయక్, అంజయ్య, అనంతయ్య, క్రాంతి కుమార్, శివ రాములు మంగలి బాలరాజు, రమేష్, దుస్కల్ రాజు,శివారెడ్డి సునీల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు..

## డా. బాబు జగ్జీవన్ రామ్ కు భారతరత్న ఇవ్వాలి

-భారత ఉప ప్రధానమంత్రి, స్వాతంత్ర సమరయోధుడు

-ఘనంగా తలకొండపల్లిలో డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



నేటిశుభోదయ: తలకొండపల్లి :భారత ఉప ప్రధానమంత్రి,స్వాతంత్ర సమరయోధుడు,ఆధునిక భారతదేశ నిర్మాణంలో కీలకపాత్ర పోషించిన రాజకీయ దురంధరుడు, సుదీర్ఘకాలం పార్లమెంట్లో సభ్యుడిగా దేశ ప్రజలకు విశేషమైన సేవలు అందించిన యోధులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారికి భారతరత్నం కేంద్ర ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేయడం జరిగింది. తలకొండపల్లి మండల కేంద్రంలో ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి మరియు డావ బాబ సాహెబ్ అంబేద్కర్,విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించడం జరిగింది. తలకొండపల్లి మండల కేంద్రం లో డావ బాబ సాహెబ్ అంబేద్కర్ భవనం వద్ద నిర్వహించిన డావ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలోవివిధ పార్టీ నాయకులు ,కులసంఘాలు నాయకులు పాల్గొన్నారు సందర్భాని ఉద్యేశించి ఎంఆర్పిఎస్ రంగారెడ్డి జిల్లా అధికారప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ మాట్లాడుతూ డా. బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రాశారు ఆ రాజ్యాంగాన్ని ఆమోదించేందుకు గాను చట్ట సభలలో ఉండి పోరాడి సాధించి పెట్టిన ఘనత బాబు జగ్జీవన్ రామ్ ది క్రికెట్ ఆడిన సచిన్ టెండూల్కర్ కి, పాటలు పాడే లతా మంగేష్కర్ కి భారత ప్రభుత్వం భారతరత్న అవార్డు ఇవ్వడం జరిగింది కానీ దేశానికి సుదీర్ఘంగా 50 సంవత్సరాల పాటు వివిధ శాఖలలో మంత్రివర్యులుగా ఉండుకుంటూ అనేక చట్టాలను తెచ్చిపెట్టి దేశానికి ఎంతో మేలు చేసినటువంటి డాక్టర్ బాబు జగ్జీవన్ రావు కు భారతరత్న ఇవ్వకపోవడం బాధాకరం తక్షణమే భారత ప్రభుత్వం భారతరత్న ను ప్రకటించాలి కోరడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మాజీ ఎంపీపీ లక్ష్మి రఘురాములు, మాజీ జేపీటీసీ పద్మ నర్సింహ్మ ముదిరాజ్, మాజీ ఉప్ప సర్పంచ్ పోతుగంటి యధయ్య , మాజీ ఎంపీటీసీ రాములు,మాజీ సర్పంచ్ అనురాధ నరేందర్ గౌడ్ , పోతుగంటి శ్రీకాంత్ మాదిగ ఏం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి ,సీనియర్ నాయకులు దేవిడ్ ,పెరుమాండ్ల కృష్ణ డీగ్రీ ,పెరుమాండ్ల రమేష్ ,వి ఎచ్ పి ఎస్ మండల అధ్యక్షులు పెరుమాండ్ల నారాయణ ,మాజీ వార్డు సభ్యులు చలిచిమల మల్లేష్, కటికల పాండు యాదవ్,వార్డు సభ్యులు పెరుమాండ్ల మల్లేశ్వరి జంగయ్య, పోతుగంటి శ్రీశైలం ,పెరుమాండ్ల శ్రీశైలం ,పెరుమాండ్ల రాములు,పోతుగంటి విజయ్ కుమార్ ,పిట్టలా మల్లేష్ ,నర్సింహ్మ,సురేష్ మహేష్ ఉపేందర్,పుట్ట నాగరాజ్ ముదిరాజ్,జంగయ్య తదితరులు పాల్గొన్నారు

## సామాజిక న్యాయానికి చిరస్థాయి దారి చూపిన మహానేత

డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి



వికారాబాద్ 05ఏప్రిల్ నేటి శుభోదయ :బాబు జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర డాక్టర్ సెల్ కన్వీనర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి మరియు పార్టీ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బాబు జగజ్జీవన్ రామ్ భారత స్వాతంత్ర్య సమరయోధుడిగానే కాకుండా అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం పోరాడిన మహోన్నత నాయకుడని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం మరియు విద్యా ప్రాధాన్యతను ప్రజల్లో చాటిచెప్పిన మహనీయుడిగా ఆయనను స్మరించారు. దేశ రాజకీయాల్లో దాదాపు మూడు దశాబ్దాల పాటు కేంద్ర మంత్రిగా సేవలందించి, పేదలు మరియు వెనుకబడిన వర్గాల హక్కుల కోసం అహర్నిశలు కృషి చేసిన నాయకుడిగా ఆయన చేసిన సేవలు తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయని చెప్పారు. విద్య, ఉపాధి మరియు సామాజిక సమానత్వం కోసం ఆయన చూపిన మార్గాన్ని నేటి యువత అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు బాబు జగజ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగేందుకు సంకల్పం వ్యక్తం చేశారు. ఆయన జయంతి రోజు ఆయన సేవలను స్మరించుకోవడం మాత్రమే కాకుండా, సమానత్వం మరియు సామాజిక న్యాయం సాధనలో కట్టుబడి పనిచేయాలని అన్నారు

## బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహానీయుడు బాబు జగ్జీవన్‌రామ్

కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్

హాజరైన మాజీ ఎంపీపీ జాండగూడెం వేణుగోపాల్ గౌడ్

కొత్తూరులో ఘనంగా జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయం ప్రతినిధి ఏప్రిల్ 05 :బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహానీయుడు బాబు జగ్జీవన్‌రామ్ అని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్ అన్నారు. ఆదివారం కొత్తూరు మున్సిపాలిటీలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అణగారిన వర్గాల కోసం బాబు జగ్జీవన్‌రామ్ నిరంతరం కృషి చేశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జండగూడెం వేణుగోపాల్ గౌడ్,కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్, సీనియర్ నాయకులు పీర్లగూడెం మహేష్ గౌడ్,పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్,చిలకమర్రి నరసింహ, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ కోశాధికారి చింత సాయి తేజేశ్వర్,యువ నాయకులు కొండారెడ్డి సుమన్, నరసింహ గౌడ్,రాజు యాదవ్,అనిల్,యాది, తదితరులు పాల్గొన్నారు

## జాతీయ స్థాయిలో తెలంగాణ పోలీసుల హ్యాట్రిక్

### విజయం లింగంపల్లి యువకుడు తలారి సురేశ్‌కు కాంస్య పతకం



వికారాబాద్ 05ఏప్రిల్ నేటి శుభోదయ :శాస్త్రీయ నేర పరిశోధన రంగంలో తెలంగాణ పోలీసులు మరోసారి దేశవ్యాప్తంగా తమ ప్రతిభను చాటుకున్నారు. మార్చి 29 నుండి ఏప్రిల్ 3 వరకు మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో జరిగిన 69వ అఖిల భారత పోలీస్ విధి సమ్మేళనం (ఏఐపీడీఎం) 202526లో తెలంగాణ పోలీస్ జట్టు మొత్తం ఛాంపియన్‌షిప్ సాధించి వరుసగా మూడోసారి హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేసింది. దేశంలోని 29 రాష్ట్రాలు మరియు కేంద్ర బలగాల నుంచి 1300 మందికి పైగా సిబ్బంది, 144 జాగిలాలు పాల్గొన్న ఈ ప్రతిష్టాత్మక పోటీలో తెలంగాణ జట్టు విజయం ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ విజయాన్ని మరింత గర్వకారణంగా మార్చింది నవాబుపేట్ మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన తలారి సురేశ్ సాధించిన కాంస్య పతకం. పోలీస్ వీడియో చిత్రీకరణ విభాగంలో ఆయన చూపిన ప్రతిభకు దేశవ్యాప్తంగా ప్రశంసలు లభించాయి. ఆయన బృందం విజేతల ట్రోఫీ సాధించడం ద్వారా తెలంగాణ పోలీసుల ప్రతిష్టను మరింత పెంచింది. లింగంపల్లి గ్రామానికి చెందిన సాధారణ కుటుంబం నుంచి వచ్చిన తలారి సురేశ్ కృషి, క్రమశిక్షణ మరియు అంకితభావంతో జాతీయ స్థాయిలో విజయం సాధించడం స్థానికంగా ఆనందాన్ని నింపింది. శంకర్‌పల్లి పోలీసులు మరియు ప్రజలు ఆయన విజయాన్ని హర్షిస్తూ రాష్ట్రానికి గౌరవం తీసుకొచ్చినందుకు అభినందనలు తెలియజేస్తున్నారు. ప్రస్తుతం సైబరాబాద్‌లో ఏఆర్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న తలారి సురేశ్ సాధించిన ఈ ఘనత యువతకు ప్రేరణగా నిలుస్తోంది. క్రమశిక్షణ, అంకితభావం, ఆధునిక సాంకేతికతపై పట్టు ఉంటే అసాధ్యమైనది ఏదీ లేదని తెలంగాణ పోలీసులు మరోసారి నిరూపించారు. ఈ హ్యాట్రిక్ విజయం తెలంగాణ రాష్ట్రానికే కాకుండా నవాబుపేట్ మండలం లింగంపల్లి గ్రామానికి కూడా గర్వకారణంగా నిలిచింది.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## శంషాబాద్ మండల కేంద్రంలో ఇంటింటికి సిపిఐ కార్యక్రమం

**పోరాటాల పార్టీకి ప్రజల ఆదరణ మెండుగా ఉంది**

**:సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు**



రాజేంద్రనగర్,ఏప్రిల్ 05(నేటి శుభోదయ):భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని శంషాబాద్ మండల కేంద్రంలో నిర్వహించడం జరిగిందన్నారు. పోరాటాల పార్టీ సిపిఐ పార్టీ అని ప్రజలు ఆదరించి అండగా నిలబడుతున్నారు. కలిసిన ప్రతి వారు పోరాటాల పార్టీకి అండగా నిలచి ఉంటామని సపోర్టు చేస్తూ,ఆర్థికంగా సహకారం అందిస్తున్నారని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు అన్నారు.శంషాబాద్ మండల కేంద్రంలో ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో భాగంగా షాప్ టు షాప్ తిరుగుతూ పార్టీ కరపత్రాలు అందిస్తూ సిపిఐ చేసిన పోరాటాలను గుర్తు చేసి విరాళాలు కోరితే ప్రతి ఒక్కరు అండగా ఉంటామని ఆదరిస్తున్నారని పర్వతాలు తెలిపారు.శంషాబాద్ మండల కార్యదర్శి యాదగిరి,జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి



ముఖ్యఅతిథిగా పర్వతాలు పాల్గొన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల హామీలను అమలు చేయకుండా ఓట్లు వేసిన పాపానికి ప్రజలపై పన్నులు వేసి ధరలు పెంచుతూ వారి యొక్క బ్రతుకులను మరింత దుర్భరం చేస్తున్నారని ఆయన విమర్శించారు.రాబోయే కాలంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని అన్ని వర్గాల ప్రజలకు సిపిఐ అండగా నిలుచుంటుందని తెలిపారు.ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దీనికి మండల ప్రజలు సంపూర్ణంగా సహకారం అందించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ యాదగిరి మండల కార్యదర్శి నరగిరి,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అన్యపు ప్రభు,ఏఐటీయూసీ మండల కార్యదర్శి గిలక రాజు,భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి నరేష్ నాయక్,మల్లయ్య,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## 100 సంవత్సరాల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐని ఆదరించండి

**సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి**

**పాలమాకుల జంగయ్య, జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు**




రాజేంద్రనగర్,ఏప్రిల్05(నేటి శుభోదయ):భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తెలంగాణ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి పదవ తేదీ వరకు ఇంటింటికి సిపిఐ పోరాటాల పార్టీకి చేయూతనివ్వండి అని రాజేంద్రనగర్ మండల కేంద్రంలోని హైదర్గూడ,ఉప్పర్ పల్లిలో ఇంటింటికి సిపిఐ లో భాగంగా మాస్ క్యాంపెనింగ్ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి లిముఖ్యఅతిథిగా సిపిఐ రంగారెడ్డి కార్యదర్శి పాలమాకుల జంగయ్య,జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాలు నర్సింగరావు హాజరై ఇంటింటికి సిపిఐ విరాళాల సేకరణ పాల్గొనడం జరిగింది.రాజేంద్రనగర్ మండల కేంద్రంలో హైదర్గూడా ఉప్పర్ పల్లి ప్రాంతంలో వ్యాపార సంస్థలు స్థానిక ప్రజలను కలిసి భారత కమ్యూనిస్టు పార్టీ గొప్ప చరిత్రను చాటి చెబుతూ విరాళాల సేకరణ చేపట్టినారు వారు ఈ సందర్భంగా



మాట్లాడుతూ..నేడు దేశంలో నెలకొన్న పరిస్థితులలో కమ్యూనిస్టులు మరింత బలపడాలని వామపక్ష ప్రజాతంత్ర పురోగామి శక్తులు కోరుకుంటున్నాయన్నారు.ఈ నేపథ్యంలో తెలంగాణలో ఇంటింటికి సిపిఐ లో భాగంగా పార్టీ కార్యకర్తలు మీ సాయం కోరుతూ మీ వద్దకు వస్తున్నారు కావున శ్రేయోభిలాషులు వ్యాపారస్తులు కార్మికులు ఉద్యోగస్తులు రైతులు అన్ని రంగాల ప్రజలు తమ వంతుగా విరాళాలు అందించి పోరాటాల పార్టీకి చేయూతన ఇవ్వవలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంఏ రియాజ్,జిల్లా కౌన్సిల్ సభ్యులు జే ఆనంద్ గౌడ్,భారత జాతీయ మహిళా సమాఖ్య రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు మునీశ్వరి,మండల ఉపాధ్యక్షులు కుకునూరు వాణి,మండల కౌన్సిల్ సభ్యులు ఎండి సాబీర్,పాండు,మౌనిక,జ్యోతి,ఊర్మిళ,శాలిని,అనిత,సునీత,మధు, సిహెచ్.నర్సిరెడ్డి,లింగారెడ్డి,గంగారం, దర్శనాల శ్రీనివాస్,రామచందర్ నాగార్జున,కార్యాలయం కార్యదర్శి జి సత్యం,ఏఐటీయూసీ మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ కాజా, సీనియర్ కామ్రేడ్స్ శాంతమ్మ,అఖిల భారత యువజన సమైక్య మండల నాయకుడు నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఏప్రిల్ 1 నుండి 10 వరకు ఇంటింటికి సిపిఐ పోరాటాల పార్టీకి చేయూతనివ్వండి అని ఇంటింటికి కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల కేంద్రంలోని హైదర్గూడా ఉపర్పల్లి ప్రాంతంలో విరాళం సేకరించిన మొత్తం 7700 రూపాయలు అన్నారు.250 కుటుంబాలను వ్యాపారస్తులను కలవడం జరిగిందన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ కు జయంతి వేడుకల్లో బిజెపి శ్రేణులు నివాళులు



రాజేంద్రనగర్,ఏప్రిల్05(నేటి శుభోదయ):బుద్వేల్ లో డాక్టర్ బాబు జాగ్జీవన్ రామ్119వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని గోల్కొండ గోషామహల్ జిల్లా ఇన్చార్జ్ వై శ్రీధర్,రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు కె సదానందం,కోరని క్రాంతి,ఎస్సీ జిల్లా మోర్చా ప్రధాన కార్యదర్శి పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

## కేరళలో ఆదివాసి నియోజకవర్గాల్లో తనదైన ముద్ర వేసిన తెలంగాణ యువ నాయకుడు డాక్టర్ వెంకటేష్ చౌహన్

రాథోడ్, హైదరాబాద్ :: తెలంగాణ నుంచి ఆదివాసి కాంగ్రెస్ ఏఐసిసి కోఆర్డినేటర్‌గా, ప్రస్తుతం కేరళ ఆదివాసి ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న డాక్టర్ వెంకటేష్ చౌహన్, కేరళలోని కీలక ఆదివాసి నియోజకవర్గాలు సుల్తాన్ బథేరి మరియు మనంతవాడిలో తనదైన ముద్ర వేసి ప్రచారాన్ని నడిపిస్తున్నారు. ఆయన నాయకత్వంలో జరుగుతున్న ప్రచారం, కేవలం రాజకీయ కార్యక్రమంగా కాకుండా గ్రామస్థాయిలో ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమయ్యే ఉద్యమంగా మారింది.డాక్టర్ వెంకటేష్ చౌహన్ గ్రాస్‌రూట్ స్థాయిలో గ్రామాల వరకు చేరుకుని, ప్రతి వర్గం ప్రజలతో





ముఖాముఖి చర్చలు నిర్వహిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటున్నారు. ఈ విధానం ద్వారా ఆదివాసి ప్రాంతాల్లో విశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, ప్రజలలో కాంగ్రెస్ పార్టీపై నమ్మకాన్ని మరింత బలపరుస్తున్నారు. ఆయన అమలు చేస్తున్న పోలింగ్ మేనేజ్‌మెంట్ మరియు బూత్ స్థాయి వ్యూహాలు ప్రత్యేకంగా ఆకర్షణీయంగా నిలుస్తున్నాయి.ప్రచారంలో భాగంగా యువత, మహిళలు, స్థానిక నాయకత్వం అందరినీ కలుపుకుంటూ ముందుకు వెళ్లే విధానాన్ని అవలంబించడం గమనార్హం. డాక్టర్ వెంకటేష్ చౌహన్ రూపొందించిన వ్యూహరచన, ఎన్నికల ప్రచారానికి ఒక కొత్త దిశను చూపుతోంది. ఇది కేవలం ఎన్నికల విజయం కోసం మాత్రమే కాకుండా, ఆదివాసి సమాజానికి రాజకీయంగా శక్తినిచ్చే ప్రయత్నంగా కూడా కనిపిస్తోంది.కేరళలో జరుగుతున్న ఈ విభిన్న శైలిలో ప్రచారం, జాతీయ స్థాయిలో కూడా చర్చకు దారి తీస్తోంది. ముఖ్యంగా ఏఐసిసి వర్గాల్లో ఈ విధానం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రముఖ నాయకులు ఏకే అంటోని, కేసీ వేణుగోపాల్ మరియు ప్రియాంక గాంధీ గారి దృష్టికి కూడా ఈ ప్రచారం వెళ్లినట్టు సమాచారం.డాక్టర్ వెంకటేష్ చౌహన్ నాయకత్వంలో జరుగుతున్న ఈ ప్రచారం, రెండు ఆదివాసి నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి మంచి మెజారిటీ సాధించే అవకాశాలను పెంచుతోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రజలతో నేరుగా మమేకమవుతూ, వారి సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేయడం ఈ ప్రచారానికి ప్రధాన బలం.తెలంగాణకు చెందిన యువ నాయకుడు కేరళలో ఇలాంటి ప్రభావాన్ని చూపించడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చకు దారితీస్తోంది. తెలంగాణలో కూడా ఈ మోడల్‌ను అమలు చేస్తే ఎలా ఉంటుందనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఆదివాసి ప్రాంతాల్లో రాజకీయ అవగాహన పెంచడంలో ఈ విధానం కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు.విద్యార్థి ఉద్యమాల నుంచి ప్రారంభమైన డాక్టర్ వెంకటేష్ చౌహన్ ప్రయాణం, గిరిజన హక్కుల కోసం సాగిన పోరాటాలతో మరింత బలపడింది. ఆ అనుభవాన్ని రాజకీయ వ్యూహాల్లో వినియోగిస్తూ, ఇప్పుడు కేరళలో ఆదివాసి రాజకీయాలకు కొత్త దిశను చూపిస్తున్నారు.మొత్తంగా చూస్తే, డాక్టర్ వెంకటేష్ చౌహన్ చేపట్టిన ఈ ప్రచార శైలి, కేవలం కేరళకే పరిమితం కాకుండా దేశవ్యాప్తంగా ఆదివాసి రాజకీయాల్లో మార్పుకు దారితీసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆయన పని తీరు, ఆలోచనా విధానం భవిష్యత్తు రాజకీయాలకు ఒక మార్గదర్శకంగా నిలవనుందా అనే చర్చ ఇప్పుడు వేగంగా జరుగుతోంది.ఈ నేపథ్యంలో, కేరళలో ఆయన చూపిస్తున్న నాయకత్వం, తెలంగాణ రాజకీయాల్లో కూడా కొత్త చర్చలకు నాంది పలుకుతోంది. ఇదే శైలి కొనసాగితే, ఆదివాసి నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి ఇది ఒక గేమ్ చేంజర్ అవుతుందా అనే ప్రశ్న ఇప్పుడు ప్రధానంగా వినిపిస్తోంది.



## పదవ తరగతి పరీక్షలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**– విద్యార్థులు కష్టపడి ఉన్నత స్థాయికి చేరుకోవడమే తల్లిదండ్రులకు ఇచ్చే అతి పెద్ద బహుమతి**

**– విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారం మెనూ ప్రకారం అందించాలి**

**– ఖమ్మం అర్బన్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షల పై అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవడమే తల్లిదండ్రులకు ఇచ్చే అతిపెద్ద బహుమతి అని, ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఆదివారం ఖమ్మం అర్బన్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, పరిసరాలను తిరుగుతూ, మౌళిక సదుపాయాలు, వంటగది పరిశుభ్రత, ఆహార నాణ్యత, నిల్వ విధానాలు, స్టోర్ రూమ్‌లో ఉన్న బియ్యం, పప్పులు, కూరగాయలు, ఇతర సరుకుల సామగ్రిని తనిఖీ చేసి, రికార్డు రిజిష్టర్ల ను పరిశీలించారు. కామన్



మెనూ ప్రకారం ఆదివారం విద్యార్థులకు అందించుటకు వండుతున్న ఆహారాన్ని బగారా రైస్, మటన్ కూరను పరిశీలించారు. పరిసరాలలో నీటి నిల్వలు ఉండకుండా ఇంకుడుగుంతను ఏర్పాటు చేయాలని, గ్రౌండ్ స్థలంను శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులతో నేరుగా ముచ్చటించి పాఠశాలలో కల్పిస్తున్న వసతుల గురించి, మెస్ కమిటీ వివరాలు అడిగి తెలుసుకుని, కమిటీ సమావేశాలు నియమితంగా నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని , మెనూకు అనుగుణంగా నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని, అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ పదవ తరగతి గది సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. ఇప్పటి వరకు వ్రాసిన పరీక్షల వివరాలను అడిగి వారి చదువు, లక్ష్యాలు, ఆశయాల గురించి తెలుసుకుని, చదువును ఇష్టంతో చదివి భవిష్యత్ లో ఉన్నత స్థాయికి చేరుకొని మీ తల్లిదండ్రులకు, మన జిల్లాకు మంచి పేరు తేవాలని, మరో రెండు ఎగ్జామ్స్ ఏలాంటి భయం, ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువు పై దృష్టి పెట్టి పరీక్షలకు హాజరు కావాలని, ఉన్న మరో రెండు పరీక్షలకు ఉన్న సమయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మనం చదువు పై నమ్మకంగా ఉంటూ పరీక్షలకు హాజరైతే మంచి ఫలితాలు వస్తాయని, ఈసారి పరీక్షలు నెల రోజుల పాటు నిర్వహిస్తున్నారని, పరీక్షల మధ్య ఎక్కువ రోజుల సమయం రావడం వలన విద్యార్థులకు మంచి వెసులుబాటు కల్గిందని అన్నారు. విద్యార్థుల కెరీర్‌లో పదవతరగతి, ఇంటర్ ముఖ్యమైన దశలని, ఏకాగ్రతతో సిద్ధమైతే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని కలెక్టర్ తెలిపారు. మనకు అందుబాటులో ఉన్న అవకాశాలను సమర్థవంతంగా ఉపయోగించుకుంటూ, గొప్ప స్థాయికి చేరుకోవాలని, పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, ఒక్కో మెట్టు ఎక్కుతూ, నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా కృషి చేయాలని, కొన్ని సందర్భాలలో విఫలం అయిన మళ్లీ మళ్లీ ప్రయత్నిస్తూ అనుకున్న రంగాలలో మంచి స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ అన్నారు. మనం ఎంత సమయం చదువుతున్నాం అనే దానికంటే, ఎంత శ్రద్ధగా చదువుతున్నా మనేది చాలా ముఖ్యమని తెలిపారు. ఉపాధ్యాయుల సహకారం తీసుకుంటూ పరీక్షలకు బాగా సన్నద్ధం కావాలని, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి రోజు మంచి నిద్ర ఉండాలని, ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో బయట ఆహారం తీసుకోవద్దని, బయట



ఎక్కువ తిరగవద్దని, మంచినీరు తగినంత త్రాగాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి , జిల్లా జెండర్ ఈక్విటీ కోఆర్డినేటర్ రూబీ, ఖమ్మం అర్బన్ మండల ఎంఈఓ శైలజ లక్ష్మీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమర యోధుడు,అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆజన్మాంతం పని చేసిన ధీరుడు

**భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఘన నివాళి.**

**అణగారిన వర్గాల అభ్యున్నతికి బాబుజీ చేసిన కృషి చిరస్మరణీయం:ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.**

**రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తిక్ రెడ్డి విచ్చేసి బాబు జగ్జీవన్ రామ్ కు ఘనంగా నివాళి.**





రాజేంద్రనగర్,ఏప్రిల్ 5(నేటి శుభోదయ):స్వాతంత్ర్య సమర యోధుడు,అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆజన్మాంతం పని చేసిన ధీరుడు,భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ అని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు.ఆదివారం అరాంఘర్ చౌరస్తాలో డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 119వ జయంతి వేడుకలు జై భీమ్ జై రామ్ రాజేంద్రనగర్ ఉత్సవాల కమిటీ అధ్యక్షులు దాసరి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన దానికి ఆయన ముఖ్యఅతిథిగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచ్చేసి ఘనంగా నివాళులర్పించడం జరిగిందన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..భారత మాజీ ఉప ప్రధాని,ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,మాజీ శాసనమండలి చైర్మన్ కే స్వామి గౌడ్,వ్యవస్థాపక అధ్యక్షులు పొయ్యిలా జీవన్దాస్,ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు వనం నరసింహ మాదిగ,సామ భూపాల్ రెడ్డి,సదాలక్ష్మి,మాజి కార్పొరేటర్లు తోకల శ్రీనివాస్ రెడ్డి,అర్చన జయప్రకాష్, జై భీమ్ జై రామ్ రాజేంద్రనగర్ ఉత్సవాల కమిటీ వై చైర్మన్ నందిగామ నరసింహ,జనరల్ సెక్రెటరీ మంగళవారం శ్రీనివాస్,కోశాధికారి పలుగు చెరువు మహేందర్,ఉప కోశాధికారి ఎడ్ల కాడి చంద్రశేఖర్, పోరెడ్డి ధర్మారెడ్డి, డాక్టర్ అమరేందర్,పలుగు చెరువు మహేష్,ఎడ్లకాడి సూర్యం, గుంటి సురేష్,జె. నరేందర్, కనకమామిడి జంగయ్య,ఎర్ర హరినాథ్, గోల్కొండ రాజ్ కుమార్,మంత్రి చంద్రశేఖర్,తలారి శ్రీరాములు,సోమవారం రాజ్ కుమార్,పంబాల జనార్ధన్,టిఆర్ శ్రీరాములు,పచ్చ నర్సింగ్ రావు,పోతురాజు యాదయ్య, లు ముఖ్య అతిథులుగా విచ్చేసి బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకల్లో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తిక్ రెడ్డి విచ్చేసి బాబు జగ్జీవన్ రామ్ కు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..భారత స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసి దళిత బహుజనల హక్కుల సాధన కోసం కొట్లాడిన మహనీయుల జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆయన తెలిపారు.దళితుల హక్కుల కోసమే కాకుండా దేశంలోని బహుజనుల రాజ్యాధికారం కోసం ఆనాడే విరోచిత పోరాటం చేసి హక్కులు సాధించడంలో ఆయన మొదటి స్థానంలో ఉన్నాడని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ధనుంజయ్,పచ్చ అనిత,తంగడపల్లి మోజేష్ గోల్కొండ రాజు బర్ల సుమన్,జోగి శ్రీనివాస్,బచ్చల మహేష్,పచ్చ కూర స్వామి, కొడంగల్ అశోక్,నాగని సురేష్,వీర్లపల్లి మహేష్,సన్న జగన్,వీర్లపల్లి నవీన్ నరసింహ,గోల్కొండ ఉపేందర్,రవీందర్,రాంబాబు,ప్రవీణ్ కుమార్,పెంటయ్య,కిషోర్ పాల్గొన్నారు.



# ఖమ్మం కార్పొరేషన్ లో అంతా మాయ జాలమే

**- కార్యాలయంలో ఓ అధికారి తీరుపై క్షేత్ర స్థాయిలో అన్ని విమర్శలే**
**- మెజార్టీ నామినేషన్ పనుల్ని వారికే**
**- నటిస్తూ, నమ్మిస్తూ**
**- ఓ అధికారి అండదండలతో పనులు**
**- కమిషనర్ సార్ స్పందించారా...!**

ఖమ్మం, నేటి శుభోదయ ::: అతి తక్కువ కాలంలోనే ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయాన్ని ఓ కాంట్రాక్టర్ తానే అన్నింట్లో తల దూర్చాటం చోటు చేసుకుంది. పనులేవైనా మెజార్టీగా ఆయనకే దక్కడం, మిగతావారితో కలిసి ఉంటున్నట్లుగానే నటిస్తూ నట్టేట ముంచడం ఆయన నైజంగా మారిందనే టాక్ ఇప్పుడు ఖమ్మం నగరంలో గుప్పుమంది. నామినేషన్ పనుల్లో ఎక్కువగా ఆయనకే ఇప్పిస్తున్నట్లు, టెండర్లలో విషయంలో కూడా మార్జిన్ పెట్టుకుని ఆయనకే దక్కేటట్లు కార్పొరేషన్ కార్యాలయంలో కొందరు అధికారులు చక్రం తిప్పుతూ మిగతావారిని నష్టపరుస్తున్నట్లు ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. కమిషనర్ సార్ దృష్టి సారిస్తే ఇంటిదొంగల ఎవరన్నది తేటతెల్లం అవుతుందన్న అభిప్రాయాలు నగర వాసులో వ్యక్తం అవుతోంది. అంతేకాదు ఇప్పటివరకు ఏ కాంట్రాక్టర్ కు ఎన్ని పనులు అప్పగించారో విచారణ చేస్తే అసలు విషయాలు బయటకు వచ్చే అవకాశం లేకపోలేదు. అర్థబలం, అంగబలం ఉంటే అనుకున్నది సాధించుకోవచ్చున్నట్లు, వడ్డించేవాడు మనవాడైతే బంతిలో ఎక్కడ కూర్చొన్నా దొరకాల్సినవి దొరుకుతాయన్నట్లు ఖమ్మం కార్పొరేషన్లో ఓ కాంట్రాక్టర్ వ్యవహార శైలి తీవ్ర చర్చకు దారితీస్తుంది. కాంట్రాక్టర్గా అవతారమెత్తిన తక్కువ కాలంలోనే ఖమ్మం కార్పొరేషన్ను గుప్పిట పట్టి అనుకున్న పనులను దక్కించుకోవడం విమర్శలకు దారితీస్తుంది. ఏళ్లుగా వివిధ పనులు చేస్తూ, బిల్లులు ఆలస్యమైనా వడ్డీలు కట్టుకుంటూ భరిస్తున్న మధ్యతరగతి కాంట్రాక్టర్లు ఇతగాని దెబ్బకు కుదేలవుతున్నట్లు టాక్ వినిపిస్తోంది . తక్కువ కాలంలోనే నయానో, భయానో నజరానాలు చెల్లిస్తూ అధికారులను మచ్చిక చేసుకుంటూ మెజార్టీ పనులు ఆయనే చేయడం ఒక విషయమైతే, పనుల్లో డొల్లతనాన్ని కప్పిపుచ్చుతున్న అధికారుల తీరు, ఆయనకు సపోర్టు చేస్తున్న విషయం విస్మయం గొలుపుతుంది. కార్పొరేషన్లో చిన్నా, పెద్ద పనులు చేసే కాంట్రాక్టర్లు ఆయన్ను మొత్తం నేనే అని, ఆయన అనుకుంటే సాధించలేనిదంటూ లేదంటూ కితాబిస్తూ కక్కలేక మింగలేక పనులు దక్కించుకోవడానికి నానాఅగచాట్లు పడటం విస్తుగొలుపుతుంది.పనులు ఏవైనా సరే మెజార్టీ సంఖ్యలో ఆయనకే దక్కాలని కార్పొరేషన్ అధికారులు తమకు తోచిన సహాయం అందిస్తుంటారని టాక్ నడుస్తుంది. కొందరు అధికారులను, సిబ్బందిని మచ్చిక చేసుకుని వివిధ పనులను దక్కించుకోవడం పరిపాటిగా మారిపోయిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు ఖమ్మం కార్పొరేషన్ లో ఆ బీట్ చూసే జర్నలిస్టులను సైతం తన వైపు తిప్పుకొని ఆడిందే ఆట, పాడిందే పాట అనే విధంగా తయారయింది. నామినేషన్ వర్క్స్ అయినా, టెండర్ల పనులైనా ఆయనే దక్కాలనే కంకణం కట్టుకున్న కొందరు లొసుగుల ఆధారంగా సహాయం చేసి మిగతా కాంట్రాక్టర్లకు దక్కకుండా చేస్తున్నారు. కార్పొరేషన్ కార్యాలయంలో ఉన్నతాధికారికి దగ్గరే ఉంటే ఓ అధికారి ఇతనికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నాడనే చర్చ సాగుతోంది, అంతేకాదు మిగతా కాంట్రాక్టర్లకు పనులు అప్పగిస్తే ఆలస్యం చేస్తారని, లేదంటే నాసిరకంగా చేస్తారని సదరు కాంట్రాక్టరైతే రాత్రింబవళ్లు కష్టపడైనా పనులు పూర్తి చేస్తాడని అధికారుల వద్ద ప్రచారం చేసి నామినేషన్ పనులు కూడా ఆయనకే ఇప్పిస్తున్నట్లు చర్చ సాగుతుంది. అటు అధికారుల తీరుపై విమర్శలు వస్తున్నా పట్టించుకోకుండా అనుకున్నది చేయించుకుంటున్న సదరు కాంట్రాక్టర్ మాయాజాలం అంతఇంతకాదన్న ప్రచారం జోరుగా నడుస్తోంది. ప్రజాప్రయోజనాలు, అత్యవసర నిర్వహణ కోసం పనులను వేగంగా చేయడం కోసం టెండర్లు లేకుండా కాంట్రాక్టులను నామినేషన్ ద్వారా కేటాయిస్తుంటారు. ఈ నామినేషన్ పనులు విషయంలో కూడా అనుభవం, అంకితభావం ఉన్న కాంట్రాక్టర్లకు దక్కడం లేదనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. దశాబ్దాలుగా కాంట్రాక్టు పనుల్లో ఉన్న కాంట్రాక్టర్లకు సైతం నామినేషన్ పనులు దక్కకపోవడం, కొందరు అధికారుల తీరువల్ల ఒక్కరికే దక్కడంతో విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. మిగతా కాంట్రాక్టర్ల విషయంలో అధికారులే చొరవ తీసుకుని వాళ్ల పనితీరుపై విమర్శలు చేయడంతో పాటు, డీమోరల్ చేయడం పరిపాటిగా మార్చుకుని అనుకున్న వ్యక్తికే పనులు దక్కేటట్లు చేస్తున్నారన్న విషయం ప్రస్తుతం కార్పొరేషన్ కార్యాలయంలో కోడై కూస్తోంది. ఆ కాంట్రాక్టర్ మిగతా కాంట్రాక్టర్లతో ఎలాంటి విభేదాలు పెట్టుకోకుండా తన పని తాను అధికారులతో చాకచక్యంగా చేసుకుపోతుంటాడని తోటి కాంట్రాక్టర్లే చెప్పడం కొసమెరుపు. టెండర్ల సమయంలో కానీ, నామినేషన్ పనుల్లో కానీ అందరం కలిసి చేద్దామని, పలానా పనులు ఫలానావారు తీసుకుందామని నమ్మించి, ఒప్పించి చివరకు తనకే దక్కేటట్లు చేసుకోవడంలో సిద్ధహస్తుడని అంటున్నారు. తన పేరిట, తన భార్య పేరిట అనుమతులు తీసుకుని అందినకాడికి కాంట్రాక్టు పనులు చేసుకుంటూ పోతుంటాడని చెప్పడం గమనార్హం. కేవలం కార్పొరేషన్




పనులు మాత్రమే చేస్తుంటాడని, మిగతా ఏ శాఖల్లో పనులు ముట్టుకోడని అందుకు కారణాలు లేకపోలేదని వాపోతున్నారు.కాంట్రాక్టర్ ఇంతగా భరితెగించడానికి కార్పొరేషన్ కార్యాలయంలో పనిచేసే ఓ అధికారే కారణమన్న ఆరోపణలు వస్తున్నాయి. ఆ అధికారి కాంట్రాక్టుల దక్కేందుకు సర్వశక్తులు ఒడ్డుతాడని, అతని కనుసన్నల్లోనే అన్ని వ్యవహారాలు మిగతా అధికారుల చేస్తుంటారన్న చర్చ సాగుతుంది. ఏళ్లుగా కార్పొరేషన్ పనులు చేస్తున్న పదుల సంఖ్యలో ఉన్న కాంట్రాక్టర్ల విషయంలో లేని ప్రేమ ఒక్కనిమీదే ఉండటం విమర్శలు దారితీస్తుంది. అంతేకాదు రొటేషన్ పద్ధతిలో 'తమకు కూడా పనులు ఇస్తే చేసుకుంటాం కదా' అన్న చర్చా సాగుతుంది. ఎవరికి అందాల్సినవి వాళ్లకు అందుతున్నాయని, అందుకే ఒక్కరికే పనులు సొంతం అవుతున్నది బహిరంగ రహస్యమే.టెండర్లు, నామినేషన్ పనుల విషయంలో ఎవరికి ఏఏ పనులు దక్కాయి ఎవరెవరు ఏఏ వర్క్స్ చేస్తున్నారు? వాళ్ల సామర్థ్యం ఏంటి? పనితీరు ఏంటి? గతంలో ఉన్న అనుభవం ఏంటి? పనుల్లో క్వాలిటీ ఎంత?అన్న విషయాలపై కమిషనర్ దృష్టి సారిస్తే అనేక అవకతవకలు బయటపడుతాయన్న చర్చ సాగుతుంది. కమిషనర్ దృష్టికి ఈ విషయాలు వెళ్లకపోవడంతోనే సదరు కాంట్రాక్టర్ రెచ్చిపోతున్నాడని, పనుల్లో కూడా డొల్లతనం స్పష్టంగా కనిపిస్తుందిన్న ఆరోపణలు వస్తున్నాయి. కాంట్రాక్టర్ కు సహాయం చేసే అధికారులు ఎవరో, అతనికే మెజార్టీ పనులు ఎందుకు దక్కేలా చూస్తున్నారో విచారణ చేయాలన్న డిమాండ్ వ్యక్తం అవుతుంది. కాంట్రాక్టర్లందరికీ రొటేషన్ పద్ధతిలో పనితీరు ఆధారంగా పనులు కేటాయించాలని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఇది ఇలా ఉండగా ఇటీవల కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక పనుల్లో అడుగు అడుగున నాణ్యత ప్రమాణాలతో పనులు చేయకుండా నాణ్యత పాటించకుండా అనేక చోట్ల పనులు చేసిన చోట తీవ్ర స్థాయిలో విమర్శలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల్లో ఘనంగా నివాళి

**మాజీ సీఎం కేసీఆర్ క్యాంప్ ఆఫీస్ పై**
**దాడి చేసిన దుండగులపై చర్యలు తీసుకోవాలని పిఎస్ లో ఫిర్యాదు.**




రాజేంద్రనగర్,ఏప్రిల్ 5(నేటి శుభోదయ):భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ నాయకుల తరపున నెక్నంపూర్ పాఠశాల వద్ద భారతదేశ మాజీ ఉప ప్రధాని,దేశ వ్యాప్తంగా బాబూజీగా ప్రసిద్ధి గాంచిన స్వాతంత్ర్య సమర యోధుడు,సామాజిక న్యాయం,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భముగా ఆదివారం ఉత్సవాలు ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు.స్థానిక అధ్యక్షుడు సీతారం ధూళిపాళ,కుంభగల్ల ధనరాజ్,గుట్టమీది నరేందర్,అందె లక్ష్మణ్ రావు,రుపారెడ్డి,సంగం శ్రీకాంత్,యాలల కిరణ్,భానుచందర్, బొడ్డు శ్రీధర్,రాజేందర్ ప్రసాద్,ప్రవీణ్,మంజుల,దేవిప్రియ,వెంకట్,మహేందర్,శ్యాంసుందర్,నర్సింగ్ రావు,రేఖ,రవిసాగర్ లతో పాటు స్థానిక నాయకులు పద్మారావు, నరేందర్,రవికాంత్,రాజు, వెణుకుమార్ తదితరులు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర సాధకుడు రాష్ట్రన్నీ పురోభి వృద్ధి పరచిన రాష్ట్ర తొలి ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ శాసన సభ్యుని కార్యాలయముపై కొంతమంది అసాంగిక శక్తులు అనుమతి లేకుండా హద్దు మీరి అతిక్రమంతో ప్రవేశించి మూకుమ్మడి దాడి చేసి రాళ్ళు రువ్వడం చట్టరీత్యా నేరము,అట్టి చర్యలను బిఆర్ ఎస్ పార్టీ మణికొండ నాయకులు తీవ్రముగా ఖండిస్తూ,చర్యలకు పాల్పడిన వారిపై చట్టరీత్యా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ,వెంటనే తగు చర్యలు చేపట్టాలని రాయదుర్గం పోలీసులకు పిర్యాదు చేశారు.

## విజయవంతంగా ఇందిరమ్మ చీరల పంపిణీ




ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారం 55వ డివిజన్ కార్పొరేటర్ మోతరపు శ్రావణి సుధాకర్ అధ్యక్షతన డివిజన్ కాంగ్రెస్ కమిటీ సమక్షంలో ఆదివారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది . ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళలు పెద్దఎత్తున పాల్గొని ఆసక్తిగా చీరలు తీసుకోని ఆనందాన్ని వ్యక్తపరిచారు.

## సంగాయిపల్లిలో ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణ స్థల పరిశీలన



నేటిశుభోదయ:తలకొండపల్లి (ఏప్రిల్05 ):రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామ పంచాయతీకి చెందిన సంగాయిపల్లి గ్రామంలో శివాంజనేయ స్వామి ఆలయ స్థలాన్ని ఆదివారం రాంపూర్ హనుమాన్ దేవాలయ మాజీ చైర్మన్ ముక్తాల నరసింహ గౌడ్,మాజీ సర్పంచ్ మిద్దెల శ్యామ్ సుందర్ రెడ్డిలు నాయకులతో కలిసి పరిశీలించారు.గ్రామంలో శివాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం కోసం కమిటీ సభ్యులతో కలిసి ఫలు విషయాలు చర్చించినట్లు తెలిపారు.వచ్చే ఆదివారం గ్రామంలోని పెద్దలు,యువకులు అందరూ కలిసి మరీన్ని అంశాలను చర్చించి తుది నిర్ణయాలు తీసుకునేందుకు కమిటీ సభ్యులు,పెద్దలు నిర్ణయించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాజకీయం చేయకుండా అందరూ సమష్టిగా నిర్ణయం తీసుకుందామని హనుమాన్ దేవాలయ మాజీ చైర్మన్ ముక్తాల నరసింహ గౌడ్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రమేష్,నాయకులు తిరుపతి రెడ్డి,జనార్ధన్ రెడ్డి,పబ్బ మహేందర్ తదితరులు ఉన్నారు.



## అసెంబ్లీ స్పీకర్ తో పాటు పలుగు చెరువు మహేష్ బాబు జగ్జీవన్ రామ్ జై ఉత్సవాల్లో నివాళులు

రాజేంద్రనగర్,ఏప్రిల్ 5(నేటి శుభోదయ):బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాలకు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచ్చేసిన సందర్భంగా ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పలుగు చెరువు మహేష్ కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగిందన్నారు.

## ప్రజల సమస్యలు లేవనెత్తితే కేసులా కేసులకు బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు భయపడేది లేదు..

**బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు రవి యాదవ్..**




శేరిలింగంపల్లి నేటి శుభోదయ : ప్రజల సమస్యలు లేవనెత్తితే తమ పై కేసులు పెడతారా అని, కేసులు అందుకు భయపడేది బీఆర్ఎస్ పార్టీ కాదని శేరిలింగంపల్లి నాయకులు మారబోయిన రవి యాదవ్ అన్నారు. ఇటీవల స్థానిక ఎమ్మెల్యే పై కొన్ని ఆరోపణలు చేసిన నేపథ్యంలో రవి యాదవ్ పై, స్థానిక ఎమ్మెల్యే గాంధీ చేసిన ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మియాపూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా మియాపూర్ సీఐ ఇచ్చిన సమన్లు మేరకు రవి యాదవ్ పోలీస్ స్టేషన్కు హాజరయ్యారు. అనంతరం బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ 35(3) ప్రకారం లీగల్ నోటీసు జారీ చేశారని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పార్టీ మార్పును ప్రశ్నించడం, తవ్విన రోడ్లు మరమ్మత్తులు చేయకుండా వదలడం ను ప్రశ్నిస్తే నేరమా దానికే కేసులు పెడుతారా అని ప్రశ్నించారు. ప్రజల సౌకర్యాల గురించి మాట్లాడొద్దా, ప్రజల సమస్యలు లేవనెత్తితే కేసులు పెడతారా..ఒక్క కేసు పెడితే భయపడబోమనీ పేర్కొన్నారు.మేము భయపడే వాళ్లం కాదనీ,ఎంత కేసులు పెట్టినా ప్రజల సమస్యలపై మా పోరాటం ఆగదుని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలు పరిష్కరించకుండా, వాటిని ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం కాంగ్రెస్ నాయకులకు పని అయిందనీ. ఇది ప్రజాస్వామ్యానికి ముప్పు," అని ఆరోపించారు.ఈ సందర్భంగా రవి యాదవ్ కు మద్దతుగా శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పోలీస్ స్టేషన్కు చేరుకున్నారు.ఈ కార్యక్రమంలో వాలా హరీష్ రావు, ఎర్రబెల్లి సతీష్ రావు, గోపురాజు శ్రీనివాస్ రావు, నిమ్మల రామక్రిష్ణ గౌడ్, రోజా కలిదిండి. రవీందర్ యాదవ్, విజయ్ రెడ్డి, మిద్దెల మల్లారెడ్డి, ఆర్. కార్తికేయ, శ్రీకాంత్, అనిల్ రెడ్డి, కె.ఎన్. రాములు, మల్లేష్, జాకిర్ తదితరులు పాల్గొన్నారు.




## అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి ఉత్సవాలు



శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. బాబు జగ్జీవన్ రామ్ జయంతి ని పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గం హాఫీజ్ పెట్ డివిజన్ మియాపూర్ అంబేద్కర్ నగర్ లో వినాయక మండప వేదిక వద్ద వారి చిత్ర పటానికి పూలమాల వేసి అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.బాబు జగ్జీవన్ రామ్ భావితరాలకు అందించిన విశిష్ట సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కేశవ్, సీతారాం, నరేందర్, యాదగిరి, గోపాల్, జ్ఞానేశ్వర్, భరత్, రాజు, వినోద్ శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు

## జనప్రియ నగర్ ఫేజ్ 1లో ప్రజా సమస్యలపై బి ఆర్ ఎస్ పాదయాత్ర



హఫీజ్ పేట్ నేటి శుభోదయ .. :హాఫీజ్ పెట్ డివిజన్ జనప్రియ నగర్ ఫేజ్ 1 లో కాలనీ అసోసియేషన్ వారితో కలిసి ప్రజా సమస్యలపై హఫీజ్పేట్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాదయాత్ర నిర్వహించారు. కాలనీ అసోసియేషన్ వారు పలు సమస్యలపై లిఖితపూర్వకముగా నిమ్మల రామకృష్ణ గౌడ్ కి అందజేయడం జరిగింది..అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని కాలనీ అసోసియేషన్ వారికి నాయకులు చెప్పడం జరిగింది..ఈ కార్యక్రమంలో హఫీజ్పేట్ డివిజన్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు నిమ్మల రామకృష్ణ గౌడ్ తో పాటు సీనియర్ నాయకులు వాల హరీష్ రావు,మిద్దెల మల్లారెడ్డి, జమీర్, సాబర్ ,బాబుమోహన్ మల్లేష్, రాజు,మెహరాజ్,గౌతమ్, ఆకాష్ మరియూ కాలనీ అధ్యక్షులు జయసూర్య తో పాటు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రావు ఆశయాలను కొనసాగిద్దాం

:- ఎర్ర యాకన్న.



సాధనాల వీరేంద్ర నేటి శుభోదయ కూకట్పల్లి ఏప్రిల్ 05, 2026.:భారతదేశ ఉప ప్రధానిగా చేసిన ఘనత బాబు జగ్జీవన్ రావు కు దక్కిందని కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న అన్నారు. ఆదివారం కూకట్పల్లి నియోజకవర్గం కూకట్పల్లి డివిజన్ పరిధిలోని ప్రకాష్ నగర్ ప్రాంతంలోని ఆయన 19వ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావు ఆశయాలను కొనసాగిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకాంక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిట్టినేడి వెంకట రామారావు, సామాజిక నాయకులు మురళి కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విగ్నేశ్వర దేవాలయంలో శ్రీ లక్ష్మీ గణపతి హోమ పూజలు



గుడివాడ, ఏప్రిల్ 5 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) పట్టణం మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వర దేవాలయంలో సంకటహర చతుర్దశి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవస్థాన మండపంలో శ్రీ లక్ష్మీ గణపతి హోమ పూజలు ఘనంగా జరిగాయి.136మంది దంపతుల జంటలు పీటలపై కూర్చొని పూజలు చేశారు. పూజల అనంతరం హోమగుండంలో ధర్మకర్తల కమిటీ సభ్యులు భక్తులు పూర్ణాహుతిని సమర్పించారు.లోక కళ్యాణార్థమై విశిష్టత కలిగిన శ్రీ సంకటహర చతుర్దశి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవాలయంలో లక్ష్మీ గణపతి హోమ పూజలు నిర్వహిస్తున్నామని దేవస్థానం ధర్మకర్తల కమిటీ చైర్మన్ శాయన రాజేష్ తెలిపారు.హోమ పూజల్లో దేవస్థానం ఈవో యార్లగడ్డ వాసు, కమిటీ సభ్యులు , లోయ వాసు, పంచమర్తి శ్రీనివాసరావు, రమణమూర్తి, పోతురాజు, వీరమాచినేని శైలజ, విజయలక్ష్మి, శారద, దుర్గ భవాని, గణపతి శాస్త్రి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గల్లంతైన అమెరికన్ పైలట్ ను కాపాడిన భద్రతా దళాలు




వాషింగ్టన్/టెహ్రాన్: ఇరాన్ గగనతలంలో కూలిపోయిన ఎఫ్-15ఈ (ఖీ-15జు) యుద్ధ విమానానికి సంబంధించి గత 36 గంటలుగా కొనసాగుతున్న ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. గల్లంతైన అమెరికన్ పైలట్ ఆచూకీ లభించడమే కాకుండా, అమెరికా భద్రతా దళాలు అతడిని రక్షించాయి. శుక్రవారం ఇరాన్ దళాలు జరిపిన దాడిలో అమెరికాకు చెందిన ఫైటర్ జెట్ కూలిపోయిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో విమానంలోని ఇద్దరు సిబ్బంది ఎజెక్ట్ అయ్యారు. ఒకరిని వెంటనే రక్షించినప్పటికీ, రెండో పైలట్ ఆచూకీ లభించలేదు. శత్రువుల కళ్లు గప్పి ఇరాన్ పర్వత ప్రాంతాల్లో దాక్కున్న ఆ పైలట్ కోసం అమెరికా సైన్యం డ్రోన్లు, హెలికాప్టర్లతో భారీ గాలింపు చేపట్టింది. మరోవైపు ఇరాన్ కూడా సదరు పైలట్‌ను పట్టుకునేందుకు ప్రయత్నించింది. అయితే, ఇరాన్ సేనల కంటే ముందే అమెరికా స్పెషల్ ఫోర్స్ కమెండోలు పైలట్ ఉన్న ప్రాంతాన్ని గుర్తించి అతడిని రక్షించాయి. ఈ ఆపరేషన్ విజయవంతం కావడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతోషం వ్యక్తం చేస్తూ, ఇది అమెరికా సైనిక చరిత్రలోనే అత్యంత సాహసోపేతమైన రెస్క్యూ ఆపరేషన్ అని కొనియాడారు. ప్రస్తుతం ఆ పైలట్ సురక్షితంగా ఉన్నారని, స్వల్ప గాయాల నుంచి కోలుకుంటున్నారని అధికారులు వెల్లడించారు.

## భారతదేశ ఆర్థిక వృద్ధి రేటు ఆరు శాతానికి తగ్గింపు





న్యూఢిల్లీ : మూడీస్ రేటింగ్స్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి భారతదేశ ఆర్థిక వృద్ధి అంచనాలను 6శాతానికి తగ్గించింది. గతేడాది ఆర్థిక వృద్ధి 6.8శాతంగా ఉన్న సంగతి తెలిసిందే. పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధంతో వృద్ధి వేగం మందగిస్తోందని, ద్రవ్యోల్బణాన్ని పెంచే ప్రమాదం ఉందని మూడీస్ పేర్కొంది. భారతదేశ క్రెడిట్ రేటింగ్స్‌పై నివేదికను మూడీస్ ఆదివారం విడుదల చేసింది. యుద్ధం కారణంగా దీర్ఘకాలిక అంతరాయాలు ముఖ్యంగా ఎల్‌పిజి రవాణా కారణంగా భవిష్యత్తులో గృహాలకు ఎల్‌పిజి కొరత, అధిక ఇంధన, రవాణా ఖర్చులకు అలాగే దిగుమతి చేసుకున్న ఎరువులపై భారత్ ఆధారపడటంతో ఆహార ద్రవ్యోల్బణానికి దారితీయవచ్చని పేర్కొంది. ''పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం కారణంగా అధిక ధరలు, పెరిగిన ముడి సరుకుల వ్యయాల మధ్య ప్రైవేట్ వినియోగం క్షీణించడం, స్థూల స్థిర మూలధన నిర్మాణం బలహీనం కావడం భారతదేశ ఆర్థికవ్యవస్థపై తీవ్ర ప్రభావం దృష్ట్యా 2026-27లో వాస్తవ జిడిపి వృద్ధి రేటు గతంలో 6.8 స్థాయి నుండి తగ్గి 6శాతానికి పరిమితమవుతుందని అంచనావేస్తున్నాం'' అని మూడీస్ నేవిక తెలిపింది. ''ప్రస్తుతం ద్రవ్యోల్బణం అదుపులో ఉన్నప్పటికీ.. భౌగోళిక, రాజకీయ ఇబ్బందులు ద్రవ్యోల్బణ అంచనాలను పెరుగుదల దిశగా మళ్లించాయి'' అని మూడీస్ పేర్కొంది. 2026 ఆర్థిక సంవత్సరంలో 2.4శాతంగా ఉన్న ద్రవ్యోల్బణం, 2027లో సగటున 4.8శాతానికి చేరుకుంటుందని అంచనా వేసింది. ద్రవ్యోల్బణ ముప్పు తలెత్తడం, వృద్ధి బలంగా కొనసాగడంతో 2026-27 ఆర్థిక సంవత్సరంలో పాలసీ రేట్లు స్థిరంగా కొసాగవచ్చు లేదా క్రమంగా పెరగవచ్చు అని పేర్కొంది. పెరిగిన చమురు, గ్యాస్, ఎరువల ధరలు నిర్దేశిత సబ్సిడీపై ఒత్తిడిని తీవ్రతరం చేస్తాయని, ఫలితంగా బడ్జెట్‌తో పోలిస్తే రాబడి క్షీణతతో పాటు అధిక వ్యయాలకు దారితీయవచ్చని పేర్కొంది.

## హార్మూజ్ జలసంధిని దాటిన మరో భారత నౌక 'గ్రీన్ ఆశా'




టెహ్రాన్: పశ్చిమాసియాలో కొనసాగుతున్న తీవ్ర ఉద్రిక్తల నడుమ మరో భారత జెండాతో ఉన్న ఎల్‌పిజి నౌక 'గ్రీన్ ఆశా' హార్ముజ్ జలసంధిని దాటింది. ఈ ప్రాంతంలో సంక్షోభం మొదలైనప్పటి నుంచి ఈ కీలక సముద్ర మార్గాన్ని దాటిన తొమ్మిదో భారత ట్యాంకర్ ఇదే కావడం గమనార్హం. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడుల అనంతరం హార్ముజ్ జలసంధిని మూసివేసిన సంగతి తెలిసిందే. ప్రపంచ ఇంధన సరఫరాలో అత్యంత కీలకమైన ఈ మార్గంలో భద్రతాపరమైన ఆందోళనలు పెరిగాయి. గ్రీన్ ఆశా కంటే ముందు బిడబ్ల్యూ టైర్, బిడబ్ల్యూ ఎల్మ్ అనే రెండు ఎల్‌పిజి నౌకలు సుమారు 94,000 టన్నుల కార్గోను రవాణా చేశాయి. మార్చి నెలలో ఎంటి శివాలిక్, ఎంటి నందా దేవి అనే ట్యాంకర్లు 92,700 టన్నుల ఎల్‌పిజిని గుజరాత్‌లోని ముంద్రా, కాండ్లా పోర్టులకు చేర్చాయి. ముడి చమురు, ఇతర ఇంధన నౌకలు కూడా ఈ మార్గంలో ప్రయాణించాయి. 'జగ్ లాడ్కి' అనే ఆయిల్ ట్యాంకర్ యుఎఇ నుండి 80,000 టన్నుల ముడి చమురును ముంద్రా పోర్టుకు తీసుకురాగా, 'జగ్ ప్రకాశ్' నౌక ఒమన్ నుంచి ఆఫ్రికా మార్కెట్లకు గ్యాసోలిన్‌ను చేరవేసింది.

## నెక్స్ట్-జనరేషన్ అమృత్ భారత్ శాంపిల్ కోచ్ అదరహో



న్యూఢిల్లీ: నెక్స్ట్-జనరేషన్ అమృత్ భారత్ కోచ్‌ల అంతర్గత భాగాల అప్‌గ్రేడేషన్ జరుగుతోంది. శాంపిల్ కోచ్ సిద్ధమైంది. రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తాజాగా న్యూఢిల్లీ స్టేషన్‌లో ప్రతిపాదిత అంతర్గత డిజైన్, రంగులతో అభివృద్ధి చేసిన నెక్స్ట్-జనరేషన్ అమృత్ భారత్ కోచ్‌ల శాంపిల్ కోచ్‌ను పరిశీలించారు. ప్రయాణికులకు మంచి సౌకర్యం, ఆకట్టుకునే రూపం, మంచి ఎక్స్‌పీరియన్స్ ఇచ్చేలా ఈ మోడల్ కోచ్‌ను రూపకల్పన చేశారు. పీవీసీ ఫ్లోరింగ్, సీటు, బెర్త్ రెక్సిన్, స్నాక్ టేబుళ్లు, కర్టెన్లు, లావేటరీ ప్రాంతాలు వంటి ముఖ్య భాగాల్లో వాటికి తగ్గ రంగులతో ప్రత్యేక అంతర్గత రంగుల థీమ్‌లు ఏర్పాటు చేశారు. ఈ కోచ్‌లలో వాడిన అన్ని పదార్థాలు హెచ్‌ఎల్ 3 అగ్నిప్రమాదాలు చోటుచేసుకోకుండా భద్రత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయి. హెచ్‌ఎల్3 (హజార్డ్ లెవల్ 3) యూరోపియన్ రైల్వే స్టాండర్డ్ ఈఎన్ 45545-2కి అనుగుణంగా వీటి రూపకల్పన చేస్తున్నారు. హజార్డ్ లెవల్ 3 అంటే అగ్ని ప్రమాదంలో పదార్థాల భద్రత స్థాయి కొలిచే అత్యున్నత ప్రమాణం. ఈఎన్ 45545-2 అంటే యూరోపియన్ రైల్వే అగ్ని భద్రత ప్రమాణాల నియమావళి. ఈ రైళ్లకు వాడుతున్న ఈ కలర్ స్కీమ్ ఆధునిక రూపాన్ని ఇస్తూ దీర్ఘకాలికంగా మన్నికగా ఉండేలా చేస్తుంది. నిర్వహణ కూడా సులభతరంగా ఉంటుంది. రైల్వేలో ఉపయోగించే అన్ని రకాల బోగీలు, లోకోమోటివ్‌లను ఆధునికీకరించారు. ఈ సూపర్‌ఫాస్ట్ ప్రయాణికుల రైలులో పీవీసీ ఫ్లోరింగ్ నుంచి రెక్సిన్ సీటు బెర్త్‌లు, స్నాక్ టేబుళ్లు, కర్టెన్లు, మరుగుదొడ్డి వరకు వాటికి తగ్గ రంగుల ప్యాలెట్‌లు వేయడంతో ఈ రైలు చూడగానే ఆకట్టుకుంటోందది. ప్రయాణికుల భద్రత, మెరుగైన సౌకర్యాల కోసం కొత్త డిజైన్‌లు, మెరుగైన మరుగుదొడ్డి సౌకర్యాలతో కోచ్‌ల శాంపిల్స్ సిద్ధం చేశామని, ఉన్న కోచ్‌ను మెరుగుపరచి నమూనా కోచ్‌గా తయారు చేశామని అశ్విని వైష్ణవ్ ఎక్స్‌లో పేర్కొన్నారు.

# మరణములో నుండి జీవములోనికి



## ఈస్టర్ స్పెషల్

దేవుడు తన బలాతిశయము చేత క్రీస్తును మృతులలో నుండి లేపాడు (ఎఫెసీ 1:20,21). అన్నదే విశ్వసించదగ్గ అపొస్తలుల సువార్త సంబంధిత బోధయై ఉంది. సత్యవాక్యమను రక్షణ సువార్తగా కూడా ఇది ఉంది. లేచాడు అన్నది సువార్త కాదు. సర్వశక్తి సంపన్నుడైన అద్వితీయ సత్య దేవుని చేత యేసు మృతులలో నుండి సజీవంగా లేపబడ్డాడు అనునదే లేఖనానుసార సత్య సువార్త. తండ్రికి విలువిచ్చే క్రీస్తు అపార విధేయతను ఇదే ఘనంగా చాటుతుందనుటలో ఎలాంటి సందేహం అవసరం లేదు. 'వాక్యము నీ వద్దను, నీ నోటను, నీ హృదయములోను ఉన్నది. అది మేము ప్రకటించు విశ్వాస వాక్యమే. అదేమనగా -- యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల నీవు రక్షింపబడుదువు' (రోమా 10: 8--10). యేసు సజీవుడుగు దేవుని కుమారుడైన క్రీస్తు అనేది అపొస్తలుల అమూల్య విశ్వాసం. దేవుని కుమారుడు అంటే ఆయన ఆత్మ సంబంధ ఇశ్రాయేలీయుల రాజు అని అర్థం. యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని నమ్ముతూ ఆయన నామమందు జీవము పొందాలి అన్నదే ప్రతి ఒక్కరి ఆత్మ సంబంధ విజయానికి మూలం. ఈ లోకం మీద విజయం యేసు దేవుని కుమారుడు అనుటలోను , ఆయన్ను దేవ దేవుడు ఈ లోకానికి శరీరధారిగా పంపాడని విశ్వసించుటలోనే విజయం దాగి ఉంది (1యోహాను 5:5 ). మరి క్రీస్తు విజయానికి మూలం ఎక్కడ అన్నది లోతుగా పరిశీలన చేస్తే అది ఒక్క ఆయన విధేయతే అనేది బహు తేటగా వెల్లడవుతూ ఉందన్నది ఆశ్చర్యకర విశేషం. ఆజ్ఞలకు లోబడి పాపం చేయకపోవడం ద్వారా పరిశుద్ధత, దాని విధేయత ఈ రెండూ ఎప్పుడు నిలుపుకొనే వేకువ ప్రార్థనలతో అవిశ్రాంత విన్నపాలతో క్రీస్తు అసాధారణ విజయుడిగా, జగజ్జేతగా చరిత్రకెక్కాడు. దేవుడు తనకు అత్యంత విధేయుడైన తన కుమారుడను మరణంలో నుండి జీవములోనికి దాటించాడు. మరణంలోనుండి జీవములోనికి రావడం, పునరుత్థానం చెందడం ఇలా యేసు మరణాన్ని జయించడం దేవుని గొప్ప సంకల్పం. అయితే తనను మరణం నుండి రక్షింపగల తండ్రియైన దేవునికి ప్రార్థనలు, యాచనలు సమర్పించినందున యేసు అంగీకరించబడ్డాడనేది ఇదే ఆయన సాహసోపేత విజయానికి మూలం అయ్యింది. ఇక్కడ మరణం అంటే సిలువ మరణం కాదు, ఆత్మ సంబంధ మరణం. యేసుకు సిలువ మరణం తప్పదు. ఎందుకంటే ఇది దేవుని సంకల్పం. ఆయన మరి ఎలాంటి మరణం మీద గురిపెట్టి విజయం సాధించాలనుకున్నాడు అన్నది చూస్తే అదే ఆత్మ సంబంధ మరణం. ఆయన పరిశుద్ధుడు గనుక మరణం ఆయన మీద ఏలుబడి చేయుటకు అన్ని కోణాల్లో అన్ని దారులు వెదకి అది బాగా అలసిపోయింది. పారదర్శకంగా పరిశుద్ధ జీవితం ఆచరించి చూపుతూ యేసు మరణానికి సంపూర్తిగా తలవంచాడు. అంతే, మరణం ఆయన ముందు తలవంచి మోకరిల్లి సాగిలపడింది.

### మతంతో సంబంధం లేని మార్గం

మన తోటి ఇరుగు పొరుగు వాని చుట్టూరా ఉన్న సమాజం మేలుకై ప్రతి పని, పరిచర్య, సేవా విధానం శుద్ధ హృదయంతో ఆచరించుట ద్వారానే దేవుని మెప్పు పొందగలం. నిత్య సత్య జీవమనే క్రీస్తు మార్గం మతంతో ఎలాంటి సంబంధం లేనిది. ఇదొక ఆత్మ సంబంధ అసాధారణ ఆధ్యాత్మిక జీవన విధానం. ఇందులో వ్యక్తిగతమైన స్వయం స్వశక్తితో కూడిన పాప నివారణ సంబంధిత పరిశుద్ధ అభ్యాస ప్రయత్నాలు మచ్చుకైన కనపడవు. క్రీస్తును బట్టి దేవుని మీద ఆధారపడిన జీవితాలు ఏంతో పురోగమనం సాధించే స్థితిలో ఉంటుంటాయి. తమ మానవ జ్ఞానంతో ముడిపెట్టక తమ మంచి చెడ్డల విచక్షణ విషయమైన జ్ఞానం దేవునికే అప్పగించి అన్నింటా దేవునికే మహిమ చెందేలా ఆయన్ను ఘన పరచుటే అతి శ్రేష్టమైన సద్భక్తి జీవిత విధానం. నిత్యజీవము పొందుటకు నేనేం చేయాలి? అన్నదానికి సమాంతర ప్రశ్నయే 'మరణంలో నుండి జీవంలోనికి దాటుట ఎట్లు?' అనేది. మరణంలో నుండి జీవములోనికి దాటుటలో గొప్ప అనుభవం సంపాదించినవాడు, అత్యంత ప్రతిభ, ప్రభావ సంపన్నుడు యేసు మాత్రమే అన్న సర్వసత్యాన్ని బహు తేటగా గ్రహించినవారై మొదటగా ఆయన శిష్యులైన అపొస్తలులు ఆ తదుపరి ఆదిమ సంఘము ఆయన అడుగుజాడలలోనే నడిచి అన్నింటా గెలిచింది. ఆ ఆదిమ సంఘాన్ని అనుసరించి ఒక్కటే క్రీస్తు శరీరమను సంఘాలు నేడునూ పాపం నుండి పరిశుద్ధతలోనికి అనగా మరణంలో నుండి జీవములోనికి విజయవంతంగా దాటుతున్నాయి. అనేకులను దాటించుటలో పేరొందిన గొప్ప సువార్త పరిచర్యను అవి నిరంతరాయంగా చేస్తూ వారివలె ముందుకు కొనసాగిస్తూ విధేయంగా ఎంతో శ్రమిస్తున్నాయి. దేవదేవుడు తనదైన బలాతిశయం చేత యేసును మృతులలో నుండి లేపాడు అన్నదే నేటి పునరుత్థాన దినం. ఇదే క్రైస్తవ నిరీక్షణ జీవితానికి గొప్పదైన పునాది. సమభావపు ఏకత్వం కలిగించే ఒక్కటే నిరీక్షణయందుండుటకు పిలువబడిన వారు ధన్యులు అంటుంది గ్రంథము. "నా మాట విని నన్ను పంపిన వానియందు విశ్వాసముంచువాడు నిత్య జీవము గలవాడు. వాడు తీర్పులోనికి రాక 'మరణములో నుండి జీవము లోనికి' దాటి యున్నాడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను"

# ఓటింగ్‌పై గల్ఫ్ దెబ్బ!

కేరళ పార్టీలకు పశ్చిమాసియా సెగ

2.25 లక్షలకు పైగా ప్రవాసీ ఓటర్లు

వారిలో అత్యధికులు గల్ఫ్ దేశాల్లోన

50 అసెంబ్లీ స్థానాల్లో నిర్ణాయక శక్తి

ఈసారి అత్యధికులు ఓటింగ్‌కు దూరం

యుద్ధ పరిస్థితులు, విమాన ధరలే కారణం




కేరళలో ప్రతి ఎన్నికల్లోనూ ప్రవాస ఓటర్లు కీలక పాత్ర పోషిస్తుంటారు. వీరిలో అత్యధికులు గల్ఫ్ దేశాల్లో స్థిరపడ్డవారే. కన్నూర్ మొదలుకుని పాలక్కాడ్ దాకా కనీసం 50 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రవాసుల ఓట్లు నిర్ణాయకంగా మారుతుంటాయి. దాంతో ఎన్నికల వేళ పార్టీలన్నీ గల్ఫ్ ఓటర్లపై ప్రత్యేకంగా దృష్టి పెడతాయి. వారిని ఓటింగ్‌కు రప్పించేందుకు అన్నిరకాలుగా ప్రయత్నిస్తుంటాయి. కానీ ఈసారి మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. పశ్చిమాసియా సంక్షోభం కారణంగా గల్ఫ్ దేశాల్లోని మలయాళీలు ఈసారి ఓటేసేందుకు వచ్చే అవకాశాలు పెద్దగా కన్పించడం లేదు. ఇది పార్టీల విజయావకా శాలను గణనీయంగా ప్రభావితం చేయడం ఖాయమని భావిస్తున్నారు. కేరళలో అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. గురువారం రాష్ట్రవ్యాప్తంగా ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. రాష్ట్రంలో ప్రతి ఎన్నికల్లోనూ గల్ఫ్ ఓటర్లది కీలక పాత్రగా ఉంటూ వస్తోంది. ఆ దేశాల్లో 2.25 లక్షల మంది దాకా ఓటర్లున్నారు. ప్రతి ఎన్నికల్లోనూ వారిలో కనీసం 60 శాతం పైచిలుకు ఓటింగ్ నమోదవడం పరిపాటి. ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా యుద్ధం దెబ్బతో ఈసారి మాత్రం పరిస్థితులన్నీ ప్రతికూలంగా మారిపోయాయి. గల్ఫ్ నుంచి భారత్‌కు విమాన సర్వీసులు బాగా తగ్గిపోయాయి. దీనికి తోడు టికెట్ల ధరలు చుక్కలనంటుతున్నాయి. రూ.8 వేల నుంచి 13 వేలలోపు ఉండే టికెట్లు ఏకంగా రూ.60 వేల దాకా ఎగబాకాయి! పైగా సెలవులు తీసుకుని వస్తే ఉద్యోగం ఊడే పరిస్థితి! దాంతో ఈసారి ఓటింగ్ కోసం వచ్చే మలయాళీల సంఖ్య బాగా తగ్గడం ఖాయంగా కనిపిస్తోంది. 10 శాతం ఓటింగ్ నమోదైనా గొప్పేనని భావిస్తున్నారు!

### మలబార్‌లో కీలకం

ఉత్తర కేరళ ప్రాంతంలో, ముఖ్యంగా మలబార్ ప్రాంతంలో ప్రవాసుల ఓట్లు కీలకంగా మారుతుంటాయి. ఇక్కడ వాటి సంఖ్య చాలా ఎక్కువగా ఉండటమే గాక అతి స్వల్ప మెజారిటీలు నమోదవుతుండటమే ఇందుకు కారణం. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో పెరింతల్‌మన్న అసెంబ్లీ స్థానంలో కేవలం 38 ఓట్ల తేడాతో, కుట్టియాడిలో 333 ఓట్ల మెజారిటీతో ఫలితం తేలింది! తనూర్, త్రితల వంటి చోట్ల మెజారిటీ 5,000 ఓట్ల లోపే నమోదైంది. ఇలాంటి స్థానాల్లో ప్రవాసుల ఓట్లు వేలాదిగా ఉండటం విశేషం. కుట్టియాడి అసెంబ్లీ స్థానం పరిధిలో రాష్ట్రంలోనే అత్యధికంగా 16 వేల పైచిలుకు ప్రవాస ఓటర్లున్నారు!! నాదపురంలో 12,424 మంది, తిరూర్‌లో 8,601, కళ్లియసెరిలో 8,097 మంది ప్రవాస ఓటర్లున్నారు. స్వల్ప మెజారిటీలు నమోదయ్యే ఇలాంటి స్థానాల్లో ప్రవాసుల ఓట్లే నిర్ణాయకంగా ఉంటూ వస్తున్నాయి. కానీ ఈసారి వారు భారీ సంఖ్యలో స్వదేశానికి వచ్చి ఓటేసే పరిస్థితులు కన్పించకపోవడంతో పార్టీలు కూడా వారిపై ఆశలు వదులుకుంటున్నాయి. స్థానిక ఓట్లపైనే మరింతగా దృష్టి పెడుతూ గెలుపు వేటలో పడ్డాయి. గల్ఫ్ ఓటర్లపై గట్టి పట్టున్న విపక్ష యూడీఎఫ్ కూటమికి ఇది ఒకరకంగా ఎదురుదెబ్బేనని ఓవర్‌సీస్ ఇండియన్ కల్చరల్ కాంగ్రెస్ (ఓఐసీసీ) పశ్చిమాసియా కన్వీనర్ కె.టి.ఎ.మునీర్ అభిప్రాయపడ్డారు. "గల్ఫ్ దేశాల్లో స్థిరపడ్డ యూడీఎఫ్ కార్యకర్తల్లో 30 శాతం మంది, మద్దతుదారుల్లో 60 శాతం మంది ఈసారి ఓటింగ్‌కు రాలేకపోవచ్చు. విమాన టికెట్ల ధరలు నాలుగింతలు, అంతకుమించి పెరగడమే ఇందుకు ప్రధాన కారణం" అంటూ ఆయన వాపోయారు. వారు గల్ఫ్ నుంచే ఓటేసేలా ఇ--ఓటింగ్ సదుపాయం అందుబాటులో ఉంటే తమకెంతో కలిసొచ్చేదని అభిప్రాయపడ్డారు.

# యుద్ధంపై రణభేరి!



రాత్రింబగళ్లు నిప్పులు కురుస్తున్నా భూగోళంపైనున్న జనారణ్యాలన్నీ నిశ్చలన చిత్రాలై నిర్లిప్తంగా ఉండిపోతున్నాయన్న నిరాశ సర్వత్రా ఆవరించిన తరుణంలో అమెరికా వ్యాప్తంగా శనివారం ఒక మానవ మహాసముద్రం పోటెత్తింది. దశాబ్దాలనాటి వియత్నాం యుద్ధ వ్యతిరేక ర్యాలీలను తలపిస్తూ, అంతకన్నా మరిన్ని రెట్లు ఎక్కువగా నగరాలు, పట్టణాలు, మారుమూల పల్లెలన్న వ్యత్యాసం లేకుండా-- అమెరికాలోని అన్ని వర్గాలూ ఏకమై 3,300 నిరసన ప్రదర్శనలు నిర్వహించి ముక్తకంఠంతో ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సాగిస్తున్న యుద్ధాన్ని ఖండించిన తీరు చరిత్రలో నిలిచిపోతుంది. అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇంటా, బయటా తన అరాచకంతో ప్రజాస్వామ్యానికీ, మానవతకూ మహాపచారం చేస్తున్నారని ప్రదర్శకులు మండిపడ్డారంటే ఏడాది పాలనలో వారెంత విసిగిపోయారో అర్థమవుతుంది. ఖర్గ్ ద్వీపాన్ని బుగ్గి చేస్తానని, ఇరాన్ ఇంధన క్షేత్రాలకూ, విద్యుదుత్పాదన ప్లాంట్లకూ నిప్పెడతాననీ ట్రంప్ బెదిరిస్తున్న తరుణంలో 'నో కింగ్స్' పేరిట ఇంత పెద్దయెత్తున నిరసనలు ఎగిసిపడటం అసాధారణం. ఉత్తర ధ్రువప్రాంత అలస్కాలో కేవలం 3,000 మంది జనాభా నివసించే కోట్జెబు మొదలుకొని కరేబియన్ ద్వీపంలోని ప్యూర్టోరికో... న్యూయార్క్, వాషింగ్టన్, శాన్‌ఫ్రాన్సిస్కో, షికాగో తదితర మహా నగరాల వరకూ ప్రదర్శకులు భారీయెత్తున పాల్గొనగా, యూరప్, లాటిన్ అమెరికా, ఆస్ట్రేలియాల్లో సైతం 'నో కింగ్స్' ర్యాలీలు జరిగాయి. 'నో కింగ్స్' ఒక్క ట్రంప్ పైన మాత్రమే కాదు... ఆయనకు అపరిమితమైన అధికా రాలు కట్టబెట్టిన, చట్టపరమైన రక్షణలిచ్చిన వ్యవస్థలన్నిటిపైనా మోగించిన రణభేరి. అధికారం అహంకరించినప్పుడూ, న్యాయం సైతం దానితో కుమ్మక్కయినప్పుడూ నడి వీధులే న్యాయస్థానాలవుతాయి. శనివారంనాటి నిరసనల సారాంశం అదే. రాచరిక, భూస్వామ్య వ్యవస్థలపై శతాబ్దాల క్రితం పోరాడి నిర్మించుకున్న ప్రజాస్వామ్యంలో వ్యవస్థలన్నీ కలిసి మరో 'రాజు'ను ప్రతిష్ఠించటానికి పూనుకోవడంపై 'నో కింగ్స్' ఒక తిరుగుబాటు. స్వదేశంలో నియంతగా మారిన పాలకుడు ప్రపంచానికి సైతం శాపంగా పరిణమించే ప్రమాదం ఉన్నదని ట్రంప్ పోకడలు చాటుతున్నాయి. నియంతృత్వం రాజ్యమేలేచోట అరాచకాలు పెరిగినప్పుడు మౌనప్రేక్షకులుగా మిగిలే సాధారణ జనంలో సైతం ఆలోచనలు రేకెత్తించడానికీ, కార్యోన్ముఖుల్ని చేయటానికీ ఈ నిరసనలు పుట్టు కొస్తాయి. రిపబ్లికన్‌ల ఆధిక్యతగల రాష్ట్రాలూ, 'మాగా' ఉద్యమ ప్రాబల్యంగల ప్రాంతాలూ సైతం ఈసారి నిరసనలతో హోరెత్తటం గమనించదగ్గది. జనహననం కోసం పశ్చిమాసియాకు ట్రంప్ తరలించిన మెరైన్ల తల్లులు కూడా ఇందులో పాల్గొన్నారు. నెలక్రితంతో పోలిస్తే... వారం రోజులుగా ఇరాన్ ప్రతిదాడుల సంఖ్య తగ్గిందనీ, రోజుకు 30 మించటం లేదనీ అంటున్నారు.

కానీ అవి నేరుగా లక్ష్యాన్ని గురి చూస్తున్నాయి. వ్యూహాత్మక ప్రాంతాల్లో ఇరాన్ ప్రయోగించిన క్షిపణిని ప్రత్యర్థి పక్షాలు నిలువరిస్తున్నా అది కిందపడుతూ పదుల బాంబులై పేలటం, జననష్టంతోపాటు ఆస్తి నష్టం తీసుకురావటం కనబడుతూనే ఉంది. ఎదురుదాడుల క్రమంలోనే అంచనాలు పదు నెక్కించుకుని, నిఘా కార్యకలాపాలను సమన్వయపరుచుకుని ఇరాన్ దళాలు వ్యవహ రిస్తున్నాయని ఇది తేటతెల్లం చేస్తోంది. గల్ఫ్ దేశాల్లో, ఇజ్రాయెల్‌లో లక్షలాదిమంది పౌరులు ఇప్పటికీ బాంబు షెల్టర్లలో తలదాచుకొనక తప్పని స్థితి ఉంది. ప్రత్యర్థి పక్షాల ప్రాంతాల్లో ఒకసారంటూ అస్థిర పరిస్థితుల్నీ, అభద్రతా భావాన్నీ తీసుకొచ్చాక దాడుల సంఖ్య గణించదగ్గది కాదు. గత జూన్‌లో 12 రోజుల అమెరికా, ఇజ్రాయెల్ దాడుల తర్వాత ఇరాన్ విశ్రమించలేదని తాజా పరిణామాలు చెబుతున్నాయి. ఈ యుద్ధం ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల ప్రజల జీవితాలనూ అస్తవ్యస్తం చేస్తోంది. వారి జీవికను దెబ్బతీస్తోంది. ఇరాన్‌పై యుద్ధం ఆపకుండా, హార్మూజ్ జలసంధి మాత్రం ప్రశాంతంగా ఉండాలనీ, ఇంధన రవాణా నిరాటంకంగా జరగాలనీ ట్రంప్ కోరుకోవటం దురాశ. ఇంధన ధరలు మిన్నంటితే తన కొలువుకు ఎసరొస్తుందన్న ఏకైక భయంతోనే పశ్చిమాసియాలో ప్రస్తుతం ఆయన వేలాదిమంది మెరైన్లను మోహరించారు. అమెరికా ప్రజల అభీష్టమేమిటో తెలిసింది గనుక ఇకనైనా ట్రంప్ తన దుష్ట పోకడలకు స్వస్తి చెప్పాలి.

# మామ్2.. ఖుషీకి అగ్నిపరీక్ష, లెగసీకి కొత్త అధ్యాయం



దాదాపు తొమ్మిదేళ్ల క్రితం రిలీజైన మామ్ మూవీ బాలీవుడ్‌లో భావోద్వేగ ప్రధాన చిత్రంగా ప్రత్యేక గుర్తింపు సంపాదించింది. ముఖ్యంగా శ్రీదేవి తన కెరీర్‌లో అత్యంత ప్రశంసలు అందుకున్న ప్రదర్శనగా ఈ సినిమా నిలిచింది. ఇప్పుడదే సినిమాకి సీక్వెల్ రూపంలో మామ్2 సెట్స్‌పైకి రావడంతో, ఫ్రాంచైజ్‌పై మళ్లీ ఆసక్తి పెరిగింది. అయితే ఈసారి ఫోకస్ పూర్తిగా కొత్త తరం వైపు మళ్లింది. లవ్ యాపా సినిమాలోని యాక్టింగ్ కు విమర్శలు మామ్2లో మెయిన్ లీడ్ గా శ్రీదేవి చిన్న కూతురు ఖుషీ కపూర్ కనిపించనుంది. ఇప్పటికే బాలీవుడ్‌లో అడుగుపెట్టిన ఆమెకు ఇది అత్యంత కీలకమైన ప్రాజెక్ట్ గా భావిస్తున్నారు. ఖుషీ గత సినిమా




లవ్ యాపా రిలీజ్ టైమ్ లో ఆమె యాక్టింగ్ పై సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తాయి. స్క్రీన్ ప్రెజెన్స్, ఎక్స్‌ప్రెషన్స్ విషయంలో ఇంకా ఇంప్రూవ్‌మెంట్ అవసరమని అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో మామ్2 ఆమె కెరీర్‌కు నిజమైన టర్నింగ్ పాయింట్ అవుతుందా అన్న చర్చ మొదలైంది. భావోద్వేగంతో పాటు బలమైన న్యాయపరమైన కథనం ఉండే ఈ ఫ్రాంచైజ్‌లో ఆమె పెర్ఫార్మెన్స్ ఆడియన్స్ అంచనాలను అందుకోగలదా అన్నది ఆసక్తికరంగా మారింది.

### బోనీ కపూర్ ఎమోషనల్ డెసిషన్

ఇదే సమయంలో నిర్మాతగా బోనీ కపూర్ తీసుకున్న నిర్ణయం కూడా ప్రత్యేకంగా నిలుస్తోంది. తన భార్య కెరీర్‌లో మైలురాయిగా నిలిచిన సినిమాకి సీక్వెల్ రూపొందించడం ఒకవైపు భావోద్వేగపూరిత నిర్ణయం అయితే, మరోవైపు వ్యూహాత్మక అడుగుగా కూడా చూడవచ్చు. మామ్ బ్రాండ్‌కు ఉన్న ఎమోషనల్ వాల్యూని కొనసాగిస్తూ, ఈ జెనరేషన్ హీరోయిన్ తో ఫ్రాంచైజ్‌ను విస్తరించాలనే ఆలోచన స్పష్టంగా కనిపిస్తోంది. ఇది కేవలం సీక్వెల్ మాత్రమే కాదు, ఒక లెగసీని కొత్త దిశలో నడిపించే ప్రయత్నం అని ఇండస్ట్రీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

### పోలికలు తప్పవు

అయితే, ఈ ప్రాజెక్ట్ ముందున్న అతిపెద్ద సవాలు పోలికల ఒత్తిడి. శ్రీదేవి లాంటి లెజెండరీ నటి చేసిన సినిమాను ఇప్పుడు వేరే వారు చేస్తున్నప్పుడు కంపేరిజన్ ఆటోమేటిక్ గా వస్తుంది. ఆమె సృష్టించిన ఎమోషనల్ ఎఫెక్ట్ ప్రేక్షకుల మదిలో ఇంకా సజీవంగానే ఉంది. అలాంటి నేపథ్యంలో ఖుషి నటనను అదే ప్రమాణాలతో కొలవడం సహజం. ఫ్రాంచైజ్‌కు ఉన్న వారసత్వం ఒకవైపు బలం అయితే, మరోవైపు అదే అంచనాల భారంగా మారే అవకాశమూ ఉంది. కాబట్టి మామ్2 సక్సెస్ కేవలం గత జ్ఞాపకాలపై ఆధారపడదు. కథనం బలం, దర్శకత్వ దృష్టి, ముఖ్యంగా ఖుషి ప్రదర్శన.. ఈ మూడు అంశాలపై ఫలితం ఆధారపడనుంది. లెగసీని గౌరవిస్తూ, కొత్త అధ్యాయాన్ని విజయవంతంగా ప్రారంభించగలిగితేనే ఈ సీక్వెల్ నిజమైన అర్థంలో సక్సెస్‌గా నిలుస్తుంది. లేదంటే, ఇది కేవలం ఎమోషనల్ ఎక్స్‌పెరిమెంట్‌గానే మిగిలిపోవచ్చు.




# డిజిటల్ యుగంలో కమల్- రజినీ 'ఫిల్మ్' సాహసం!

తమిళ సినీ ప్రపంచంలో అత్యంత చర్చనీయాంశంగా మారిన కమల్‌హాసన్, రజినీకాంత్ రీయూనియన్ ప్రాజెక్ట్ ఇప్పుడు మరో ఆసక్తికరమైన మలుపు తీసుకుంది. ప్రస్తుతానికి ఖు×=ఖుగా పిలుస్తున్న ఈ సినిమాను పూర్తిగా సంప్రదాయ ఫిల్మ్ కెమెరాలతో తెరకెక్కించే యోచనలో డైరెక్టర్ నెల్సన్ ఉన్నారన్న సమాచారం ఇండస్ట్రీలో పెద్ద చర్చకు దారితీసింది. డిజిటల్ ఆధిపత్యం కొనసాగుతున్న ఈ రోజుల్లో మళ్లీ ఫిల్మ్ రీల్స్ వైపు తిరగడం కేవలం టెక్నికల్ డెసిషన్ మాత్రమే కాదు, దాన్నొక వింటేజ్ స్టేట్‌మెంట్‌గా కూడా భావిస్తున్నారు. నాస్టాల్జిక్ మూడ్ ను తీసుకురావాలని ప్రయత్నం 80స్, 90స్ కాలంలో సినిమాలు పూర్తిగా ఫిల్మ్‌పై తెరకెక్కేవి. ఆ కాలపు విజువల్ టెక్స్చర్, నేచురల్ గ్రెయిన్, లైట్ ఫాల్ ఆఫ్, కలర్ డెప్త్.. ఇవన్నీ కలిపి ఒక ప్రత్యేకమైన నాస్టాల్జిక్ అనుభూతిని కలిగించేవి. అదే మూడ్‌ను తిరిగి స్క్రీన్‌పైకి తీసుకురావాలన్న ప్రయత్నంగా ఈ నిర్ణయాన్ని చూడొచ్చు. ముఖ్యంగా కమల్, రజనీ లాంటి లెజెండ్స్‌తో ఈ ప్రయోగం చేయడం ఆ జెనరేషన్‌కు ఒక భావోద్వేగ అనుసంధానాన్ని సృష్టించే అవకాశం ఉంది. అనుకున్నంత ఈజీ కాదు అయితే, ఈ వింటేజ్ ప్రయత్నం అంత సులభం కాదు. ఫిల్మ్‌పై షూటింగ్ అంటే ఖర్చు ఎక్కువ, ప్రతి షాట్‌కు పరిమిత అవకాశాలు, రీటేక్స్ ఖర్చు, అలాగే ప్రాసెసింగ్ టైమ్ నుంచే ఎన్నో సవాళ్లు ఉంటాయి. డిజిటల్‌లో లభించే ఇన్‌స్టంట్ మానిటరింగ్, ఈజీ ఎడిటింగ్ ఫ్లెక్సిబిలిటీ ఇక్కడ ఉండదు. పోస్ట్ ప్రొడక్షన్ దశలో కూడా సమయం, ఖచ్చితత్వం మరింత అవసరం అవుతుంది. ప్రస్తుత ప్రొడక్షన్ సిస్టమ్ బాగా



వేగవంతమైన నేపథ్యంలో ఈ విధానం ఎంతవరకు ప్రాక్టికల్‌గా ఉంటుంది అన్నది ఆసక్తికరంగా మారింది. ఇక సినిమాటోగ్రఫీ పరంగా చూసుకున్నా కూడా ఈ డెసిషన్ మరింత ప్రాధాన్యత సంతరించుకుంటుంది. ఈ మూవీకి సినిమాటోగ్రాఫర్ రాజీవ్ మెనన్ లాంటి వ్యక్తి ఫిల్మ్ ఫార్మాట్‌ను ఎంచుకుంటే, అది కేవలం స్టైల్ కోసం కాదని, ఒక ప్రత్యేక విజువల్ లాంగ్వేజ్ కోసమని అర్థం చేసుకోవచ్చు. ఫిల్మ్ కెమెరాల ద్వారా వచ్చే డైనమిక్ రేంజ్, స్కిన్ టోన్స్ సహజత్వం, లైట్ షాడో డెప్త్ ఈ సినిమాకు క్లాసిక్ విజువల్ టోన్‌ను ఇవ్వవచ్చు. ఇది సాధారణ కమర్షియల్ సినిమాల నుంచి భిన్నమైన అనుభూతిని అందించే అవకాశముంది. ఇక పాన్-ఇండియా కోణంలో చూస్తే, ఈ ప్రయోగం సక్సెస్ అయితే భారతీయ సినీ పరిశ్రమలో ఒక కొత్త చర్చకు నాంది కావచ్చు. డిజిటల్ వర్సెస్ ఫిల్మ్ అనే డిబేట్ మళ్లీ తెరపైకి రావచ్చు. ఇతర పెద్ద దర్శకులు కూడా హైబ్రిడ్ లేదా పూర్తి ఫిల్మ్ మోడల్‌పై ఆలోచించే పరిస్థితి ఏర్పడొచ్చు. అయితే, ఇక్కడే బజ్ వర్సెస్ రియాలిటీ ప్రశ్న ముందుకు వస్తుంది. ప్రారంభ దశలో ఫిల్మ్ కెమెరాలతో షూట్ చేయాలన్న ఆలోచన ఉన్నా, ప్రాక్టికల్ పరిమితుల కారణంగా చివరికి హైబ్రిడ్ మోడల్‌ను ఎంచుకునే అవకాశం కూడా లేకపోలేదు. భారీ అంచనాల నడుమ ఈ నిర్ణయం ఎంతవరకు అమలు అవుతుందన్నది చూడాల్సిందే. మొత్తంగా చూస్తే, కమల్-రజనీ రీయూనియన్ కేవలం స్టార్ పవర్ ఈవెంట్ మాత్రమే కాకుండా, భారతీయ సినీ సాంకేతికతలో ఒక వింటేజ్ ప్రయోగంగా నిలిచే అవకాశమున్న ప్రాజెక్ట్‌గా మారుతోంది. ఈ సాహసం ఎంతవరకు సక్సెస్ అవుతుందో రాబోయే రోజులు నిర్ణయించనున్నాయి.

# హీరోయిన్లు రైటర్లు అవుతోన్న వేళ!

వెండి తెరపై హీరోయిన్లు మాత్రమే కాదు. అవసరం మేర కలం పట్టి రచయితలు అయిన నటీమణులు కొందరున్నారు. భానుమతీ రామకృష్ణ తెలుగు సినిమా చరిత్రలో బహుముఖ ప్రజ్ఞాశాలి. భానుమతి కేవలం హీరోయిన్ మాత్రమే కాదు.. రచయిత్రి గాను సేవలందించారు. తన ఆత్మకథ 'నాలో నేను' తో పాటు అనేక కథలు, పాటలు రాశారు. ఆమె రాసిన 'అత్తగారి కథలు' అప్పట్లో ఎంతో ప్రసిద్ధి. బాలీవుడ్ చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ ప్రారంభించారు హనీ ఇరానీ. అటుపై హీరోయిన్ గా, అనంతరం ఇండియాలోనే టాప్ స్క్రీన్ రైటర్లలో ఒకరిగా ఎదిగారు.'లమ్హే', 'ఐనా', 'డర్', 'కహో నా ప్యార్ హై', 'క్రిష్' వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలకు కథలు అందించారు. ప్రస్తుత కాలంలో అత్యంత ప్రతిభావంతురాలైన నటి కొంకణా సేన్. 'ఏ డెత్ ఇన్ ద గంజ్' సినిమాకు కథ, స్క్రీన్‌ప్లే అందించారు. సౌత్ లో ఒకప్పుడు టాప్ హీరోయిన్ గా కొనసాగిన సుహాసిని మణిరత్నం కూడా రచయిత్రిగా ముద్ర వేసారు. 'తిరుడా తిరుడా', 'ఇద్దరు' సినిమాలకు డైలాగ్స్ రాయడంలో సహకరించారు. బాలీవుడ్ హీరోయిన్ కంగన రనౌత్ కూడా రైటర్ గా, దర్శకురాలిగా రాణిస్తోన్న సంగతి తెలిసిందే. కల్కి కోచ్లిన్ వైవిధ్యమైన పాత్రలకు కేరాఫ్ అడ్రస్ మాత్రమే కాదు రచయిత్రిగా కూడా గుర్తింపు పొందారు. 'ద గర్ల్ ఇన్ ఎల్లో బూట్స్' సినిమాకు కో-రైటర్‌గా పని చేశారు. వీరి బాటలోనే నవతరం నటీమణులు కెరీర్ ని నిర్దేశించుకుని ప్రయాణం ముందుకు సాగిస్తున్నారు. కీర్తి సురేష్ ఇప్పటికే సౌత్ లో ఎన్నో సినిమాల్లో హీరోయిన్ గా నటించింది. బాలీవుడ్ లో కూడా అవకాశాలు అందుకుంటుంది. అంతేనా కెప్టెన్ కుర్చీ ఎక్కడానికి అమ్మడు సిద్దమవుతుంది. ఈ క్రమంలో సొంత కథలు రాయడం మొదలు పెట్టింది. సరైన కథ సిద్దమైన తర్వాత దర్శకురాలిగానూ మారడానికి రెడీ అవుతోంది. అలాగే సమంత సొంతంగా నిర్మాణ సంస్థను స్థాపించిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా డైరెక్షన్ , రైటింగ్ టీమ్తో ఎన్నో స్క్రిప్ట్ డిస్కషన్స్ లో పాల్గొంటుంది. అవసరమైన సూచనలు, సలహాలు క్రియేటివ్ గా అందించే ప్రయత్నం చేస్తుంది. తాను కూడా సొంతంగా కథలు రాసే ఆలోచనలో ఉంది. మల్టీ ట్యాలెంటెడ్ బ్యూటీ శ్రుతి హాసన్ గురించి చెప్పాల్సిన పనిలేదు. నటిగా, గాయనిగా, మ్యూజిషియన్ గా సత్తా చాటుతుంది. అవసరం మేర సాహితి వేత్తగానూ మారిపోతుంది. ఇందులో మరింత ప్రొఫెషనల్ కావాలనుకుంటుంది. డాడ్ కమల్ హాసన్ తరహాలో స్క్రిప్ట్ లు కూడా రాయాలనుకుంటోంది. వరలక్ష్మి శరత్ కుమార్ ఇప్పటికే నటిగా సత్తా చాటింది. 'సరస్వతి' సినిమాతో దర్శకురాలిగానూ ఎంట్రీ ఇస్తుంది. సక్సెస్ అయిందంటే? కెప్టెన్ కుర్చీని కంటున్యూ చేసే అవకాశాలున్నాయి. అలాగే మలయాళం బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ రైటర్ గా మారే ఆలోచనలో ఉంది.







# నయనతార న్యూ స్ట్రాటజీ 'బోత్ ఆర్ నాట్ సేమ్'!





నందమూరి బాలకృష్ణ -అఖండ-లో -మీరు చదివింది చట్టం..మేం నమ్మేది ధర్మం బోత్ ఆర్ నాట్ సేమ్ అన్నట్టు లేడీ సూపర్ స్టార్ నయనతార కొత్త స్ట్రాటజీని ఫాలో అవుతోంది. బాలకృష్ణ చెప్పిన డైలాగ్‌ని అక్షరాలా పాటిస్తూ అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తోంది. యావరేజ్ రేంజ్ ప్రొడక్షన్ హౌస్..భారీ ప్రొడక్షన్ హౌస్.. నా విషయంలో -బోత్ ఆర్ నాట్ సేమ్- అంటోంది నయన్. ఇంతకీ నయన్ ఫాలో అవుతున్న ఆ స్ట్రాటజీ ఏంటీ?..యావరేజ్ రేంజ్ ప్రొడక్షన్ హౌస్..భారీ ప్రొడక్షన్ హౌస్‌ల విషయంలో నయనతరాత ఏ స్ట్రాటజీని ఫాలో అవుతోంది. అసలు దీని వెనకున్న అసలు కథేంటన్నదే ఆసక్తిని రేకెత్తిస్తోంది. లేడీ సూపర్ స్టార్‌గా పేరు తెచ్చుకున్న నయనతార స్టార్ హీరోలకు ఏ మాత్రం స్థాయి క్రేజ్‌ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. స్టార్ హీరోయిన్‌గా పాపులారిటీని దక్కించుకున్న నయన్ ఆ క్రేజ్‌కు తగ్గట్టే సినిమాలని ఎంచుకుంటోంది. లేడీ ఓరియెంటెడ్ సినిమాల్లో నటిస్తూనే అప్పుడప్పుడు స్టార్ హీరోలతో కలిసి భారీ ప్రాజెక్ట్‌లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేస్తోంది. ఈ విషయంలోనే నయనతార తన పంథాను మార్చుకుని వ్యవహరిస్తోందనే కామెంట్‌లు వినిపిస్తున్నాయి. ప్రొడక్షన్ కంపనీ, భారీ స్పాన్ ఉన్న మూవీని బట్టి తన పారితోషికం విషయంలో మార్పులు చేస్తోందట. యావరేజ్ ప్రొడక్షన్ హౌస్ అయితే ఒక రేంజ్‌లో..అదే భారీ నిర్మాణ సంస్థ, సినిమా స్థాయిని బట్టి మరో రేంజ్‌లో పారితోషికం డిమాండ్ చేస్తూ నయనతార సరికొత్త స్ట్రాటజీని ఫాలో అవుతోందని తెలుస్తోంది. అయితే అన్ని సినిమాల విషయంలో ఈ పద్దతిని ఫాలో కావడం లేదని సినిమా స్థాయిని బట్టే పారితోషికంలో మార్పులు చేస్తోందని తెలిసింది. తెలుగులో ఈ ఏడాది సంక్రాంతి బరిలో నిలిచిన మెగాస్టార్ మూవీ -శివ శంకరవరప్రసాద్‌గారు-. ఇందులో చిరకు జోడీగా నయన్ నటించడం తెలిసిందే. అంతేనా.. అందరిని షాక్‌కు గురి చేస్తూ ఈ మూవీ ప్రయోషనల్ వీడియోల్లోనూ నటించింది. ఈ సినిమా విషయంలో నయన్ అంతగా ఇన్వాల్వ్ కావడానికి కారణం పారితోషికం అని తెలిసింది. ఈ సినిమా కోసం నయన్ రూ.6 కోట్లు తీసుకుందట. అందులో భాగంగానే ప్రమోషనల్ కంటెంట్‌లోనూ కనిపించి అందరిని ఆశ్చర్యపరిచిందట. ఇక చిరు సినిమాకు రూ.6 కోట్లు తీసుకున్న నయనతార రాకింగ్ స్టార్ యష్ -టాక్సిక్-కు వచ్చేసరికి ప్లాన్ మార్చేసింది. సినిమా బడ్జెట్, యష్ కున్న మార్కెట్, సినిమా స్థాయిని బట్టి రూ.12 కోట్లు డిమాండ్ చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. నయనతార ఫాలో అవుతున్న ఈ కొత్త స్ట్రాటజీపై ఇప్పుడు కోలీవుడ్, టాలీవుడ్ ఇండస్ట్రీలలో చర్చ జరుగుతోంది. ఇదిలా ఉంటే రాకింగ్ స్టార్ యష్‌తో కలిసి నయనతార నటించిన -టాక్సిక్- మార్చి 19న భారీ స్థాయిలో రిలీజ్ కాబోతోంది. దీనికి సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇదే రోజు రణ్‌వీర్ సింగ్ -ధురంధర్ 2- కూడా రిలీజ్ అవుతుండటంతో రెండు సినిమాల్లో ఏది పై చేయి సాధిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.

# బోయపాటి శ్రీను కొత్త సినిమా.. స్టార్ హీరో గ్రీన్ సిగ్నల్

బాలకృష్ణ - బోయపాటి శ్రీను కాంబినేషన్ సినిమాలకు టాలీవుడ్‌లో మంచి క్రేజ్ ఉంటుంది. కానీ, రీసెంట్‌గా వీరి నుంచి వచ్చిన 'అఖండ-2' ఆశించినంత రేంజ్‌లో మెప్పించలేదు. ఈ మూవీ తర్వాత బోయపాటి శ్రీను తదుపరి చిత్రంపై ఇప్పటి దాకా ఎలాంటి క్లారిటీ రాలేదు. భారీ బడ్జెట్ చిత్రాలను చేసేందుకు ఇష్టపడే బోయపాటికి బలమైన మార్కెట్ ఉన్న హీరో దొరకాలి. ఒక సమయంలో అల్లు అర్జున్‌తో ఒక సినిమా తీస్తున్నట్లు వార్తలు వచ్చాయి. కానీ, అది వర్కౌట్ కాలేదు. దీంతో బోయపాటి తన మనసుమార్చుకుని రానా దగ్గుబాటితో ఒక సినిమా తీయబోతున్నట్లు తెలుస్తోంది. ఇండస్ట్రీ సమాచారం ప్రకారం, బోయపాటి తన రాబోయే చిత్రంలో ప్రధాన పాత్ర కోసం రానా దగ్గుబాటిని సంప్రదించాడని తెలుస్తోంది. చర్చలు ప్రారంభ దశలోనే ఉన్నాయని భావిస్తున్నప్పటికీ, ఇరువైపుల నుండి ఇంకా అధికారికంగా ధృవీకరణ రాలేదు. తన మార్క్ హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్టైనర్‌తో రానాను మెప్పించే ప్రయత్నంలో బోయపాటి ఉన్నట్లు సమాచారం. కమర్షియల్ యాక్షన్ చిత్రాల వైపు ఆసక్తి చూపిస్తున్న రానా కూడా.. ఈ ప్రాజెక్ట్‌లో నటించే అవకాశం ఉందని తెలుస్తోంది. బోయపాటి శ్రీను కొద్దిరోజుల క్రితం ముంబై వెళ్లిన విషయం తెలిసిందే. అట్లీ మూవీ షూటింగ్‌లో ఉన్న అల్లు అర్జున్‌ను కలిసి కథ కూడా చెప్పారట. బోయపాటి చెప్పిన కాన్సెప్ట్ బన్నీకి బాగా నచ్చిందని వార్తలు కూడా వచ్చాయి. అయితే, ప్రస్తుతం అల్లు అర్జున్ అట్లీతో సినిమా చేస్తున్నారు. ఆ తర్వాత దర్శకుడు లోకేశ్ కనకరాజ్‌తో ఓ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఆ తర్వాత త్రివిక్రమ్‌తో ఒక సినిమాను లాక్ చేశాడు. ఆ వెంటనే పుష్ప-3 ఎటూ ఉంది. ఈ సినిమాలన్నీ పూర్తి కావలంటే కనీసం 4ఏళ్లు పడుతుంది. అందుకే బోయపాటి మరో కథను రెడీ చేసి రానాకు వినిపించారని తెలుస్తోంది

